بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8

సంచిక : 05-06

వార్షిక చందా 600/-రూ॥

02-09 ఫిబ్రవరి 2023 క్రీ, శ. 10-17 రజబ్1444 హి,ఖ. 02-09తబ్లీఘ్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَ الَّذِیۡۤ اَرۡسَلَ رَسُوۡلَہٗ بِالۡہُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡہِرَہٗ عَلَی الدِّیۡنِ کُلِّہٖ ۙ وَلَوۡ کَرِہَ الۡمُشۡرِکُوۡنَ (الصّف:10)

**అనువాదం:** విగ్రహారాధులు చెడుగా భావించినను, సకల ధర్మాలన్నింటిని (అన్నిరంగాలలో) పూర్తిగా జయింప జేయుటకు, అతడే(అల్లాహ్) మార్గదర్శకము మరియు సత్య ధర్మమును ఇచ్చి తమ ప్రవకను పంపెను. **(అస్సఫ్: 10).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!(ఆమీన్).

اَللّٰهُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు.**

فرزند دلبند گرامی ارجمند مَظۡهَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ ۔ مَظۡهَرُ الۡحَقِّ وَالۡعُلَاءِ کَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ

### భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 20, 1886 నాడు ఒక కర పత్రమును ప్రచురింపజేసిరి. అందులో "ముస్లిహ్ మౌవూద్" ను గూర్చి ఒక వైభవోపేతమైన భవిష్యవాణిని ఇట్లు ప్రస్తావించిరి.

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُہٗ وَعَزَّ اِسۡمُہٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాక!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాధుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. مَظۡهَرُ الۡاَوَّلِ وَالۡاٰخِرِ ۔ مَظۡهَرُ الۡحَقِّ وَالۡعُلَاءِ کَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అంధ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. (وَکَانَ اَمۡرًا مَّقۡضِیًّا) అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును.

**(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## విషయ సూచిక


| ఆంశం: | పుట |
|---|---|
| భవిష్యవాణి | 01 |
| సంపాదకీయం | 02 |
| జుమా ప్రసంగం | 03 |
| ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి పుర్వా పరాలు, ప్రాధాన్యత మరియు అర్హులు. | 10 |
| శుద్ధి కార్యక్రమము ముస్లేహ్‌మౌవూద్ భవిష్యవాణితో దానికి ఉన్నటు వంటి ఒక ప్రత్యేక అనుబంధము. | 15 |
| అహ్మదియ్య ముబల్లిఘ్‌ల ప్రయాణపు విశ్వాసభరిత దృశ్యాలు మరియు 22 మంది ముబల్లిఘ్‌ల ప్రయాణం. | 22 |
| సయ్యద్నా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారికి అల్లాహ్ అనుగ్రహించిన ఖుర్‌ఆన్ విజ్ఞానం మరియు ఖుర్‌ఆన్ సేవా దృక్పథం. | 24 |


## ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి యొక్క పూర్వపరాలు
## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి పదాలలో

**(సేకరణ: జుమా ప్రసంగం 21 ఫిబ్రవరి 2020)**

అల్లాహ్ తాలాతో సంకేతమును యాచించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసినటువంటి ఏకాంత ప్రార్థనల వలన అల్లాహ్ తఆలా వారిపై దైవవాణిని అవతరింపజేసెను. నేను దానిని మీ ముందు ఇప్పుడే వివరముగా ప్రస్తావించాను. ఏకాంత ప్రార్థనల చిత్రమును వర్ణించుచూ, అందులో వారు అలైహిస్సలాం చేసిన దుఆలను, వాటి ఆమోదిత ఫలితముగా ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చి అవతరించిన దైవవాణిని గూర్చి ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హూ ఇలా తెల్పిరి:

"నేటి నుండి పూర్తిగా 58 సంవత్సరాలకు పూర్వము" వీరు (రజి) ప్రసంగించు నాటికి ఆ భవిష్యవాణికి 58 సంవత్సరములు పూర్తి అయినవి. "దానికి నేటి నుండి 59వ సంవత్సరం ప్రారంభమగుచున్నది. ఫిబ్రవరి 20వ తేది 1886న హుష్యార్ పూర్ అనబడే ఈ నగరంలో" వారు (రజి) ఈ ప్రసంగంను హుష్యార్ పూర్‌లో ఇస్తున్నారు. వారిట్లనిరి. "హొూష్యార్ పూర్ అనబడే ఈ నగరంలోని ఈ భవనంలో" వారు (రజి) నిలబడి ఉన్నటువంటి భవనం వైపు సంజ్ఞ చేస్తూ "నా వ్రేళు చూపుతున్నటు వంటి ఈ భవనంలో, ఈ భవనం కూడ ఆ కాలంలో తవీలా అనబడేది. అనగా అది నివాసముండునట్టి గృహము కాదు. అక్కడ మనుషులు నిరంతరంగా ఉ ండరు. అది ఒక సంపన్నుడి భవనాలలో ఒక భవనం. దానిని కొన్ని సందార్భలలో సేద తీర్చుకోవడం కోసం ఉపయోగించుకోవడం జరుగుతుంది. అప్పుడప్పుడు దానిలో అనుకోకుండ అతిథులకు విడిది చేస్తుంటారు. లేదా సామాగ్రిని దాచుటకు దానిని ఉపయోగిస్తారు. అవసరమొచ్చినప్పుడు అందులో పశువులను కూడ బందిస్తారు. అది ఒక అదనపు భవనం, అదనపు గది." మరల వారు (రజి) ఇట్లనిరి. "ఖాదియాన్‌కు చెందిన ఒక అపరిచిత వ్యక్తి, అతనిని ఖాదియాన్ వాసులే సరిగా గుర్తించరు. ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ఉన్నటు వంటి ప్రజల వ్యతిరేకతను చూసి, తన ఆరాధ్యదైవంతో ఏకాంతంలో ప్రార్థనలు సల్పుటకు, అతని సహాయ సహకారములను యాచించుటకు వచ్చెను. 40 రోజుల వరకు ప్రజల నుండి దూరంగా ఉంటూ వారు తమ దేవునితో దుఆలు చేసుకొనిరి. 40 రోజుల దుఆల తరువాత వారికి ఒక చిహ్నామివ్వడం జరిగింది. ఆ చిహ్నామేమనగా, నేను నీతో చేసిన వాగ్దానాలను నెరవేర్చడమే గాకుండా నీ పేరును ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప జేయుదును. పైగా ఆ వాగ్దానములను ఎంతో వైభవముగా నెరవేర్చుటకు నేను నీకు ఒక కుమారుడిని ప్రసాదించెదను. అతడు కొన్ని ప్రత్యేక విశిష్టతలను కల్గియుండును. అతడు ఇస్లాంను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింపజేయును. దైవ గ్రంథ వాస్తవాలను ప్రజలందరికి తెలియజేయును. కరుణా మరియు దయానుగ్రహముల చిహ్నామగును. ఇస్లాం వ్యాప్తి కోసం అవసరమైనటు వంటి ధార్మిక, ప్రాపంచిక విద్యలు అతనికి అనుగ్రహించబడును. అదే విధముగా అతనికి అల్లాహ్ తఆలా సుధీర్ఘ వయస్సునిచ్చును. అలా అతడు ప్రపంచ నలుమూలలలో ప్రఖ్యాతి గాంచును." నేడు అహ్మదియ్య జమాఅత్ ఉ న్నటు వంటి దేశాలన్నింటిలో ఈ భవిష్యవాణి వైభవము, వారి గొప్ప కుమారుడి వైభవము ప్రఖ్యాతిగాంచినది. ఈ ప్రకటన ప్రచురించిన సమయంలో ఇదీ ఒక భవిష్యవాణియేనా?, నాకు ఒక కుమారుడు జన్మించునని ఎవరైనా ప్రకటన చేయవచ్చును అని వారి వ్యతిరేకులు ఆరోపించడం ప్రారంభించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆరోపణలకు సమాధానం కూడ ఇచ్చారు. ఈ విషయమును ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు. "ఈ ప్రకటన ప్రచురించినప్పుడు శత్రువులు నిందారోపణలు చేయడం ప్రారంభించారు. అందుకు 22 మార్చి 1886న వారు (అ) మరొక ప్రకటనను ప్రచురించారు. శత్రువులు ఈ విధముగా ఆరోపణలు చేశారు. నాకు ఒక కుమారుడు జన్మించును అని తెల్పునట్టి భవిష్యవాణిని ఏ విధముగా విశ్వసించాలి? ఆది నుండి ప్రజలకు కుమారులు జన్మించడం లేదా? కుమారుడు జన్మించని వ్యక్తులు ఎక్కడో ఒకరిద్దరు ఉంటారు. లేదా కొందరికి కేవలం అమ్మాయిలే జన్మిస్తారు. సాధారణముగా ప్రజలకు కుమారులు జన్మిస్తుంటారు. అలా జన్మించిన వారిని ఒక ప్రత్యేక చిహ్నాముగా ఎవరు కూడ ఎన్నడు ప్రకటించ లేదు. కావున ఒక వేళ మీ ఇంట్లో కూడ ఒక కుమారుడు జన్మించినచో అతని ద్వారా ప్రపంచములో దేవుని ఒక ప్రత్యేక చిహ్నాము బహిర్గతమగునని ఏ విధముగా నిరూపితమగును? ప్రజల ఈ ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాతపూర్వకముగా సమాధానమిస్తూ మార్చి 22 నాటి ప్రకటనలో, ఇది కేవలం భవిష్యవాణియే కాదు, ఇదొక గొప్ప ఆకాశ చిహ్నాము. కరుణా ప్రపూర్ణుడు, వైభవోపేతుడైన అల్లాహ్ కరుణా కటాక్ష, దయా స్వభావంలు గల హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యతను, వైభవమును తెలియజేయుటకు ఈ చిహ్నామును అవతరింపజేసెను అని తెల్పిరి.

మరల ఆ ప్రకటనలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

అల్లాహ్ తఆలా అనుగ్రహం, ఉపకారం, శుభముల వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసిన కరుణామయుడైన దైవం ఈ భవదీయుడి దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభ ప్రదమైన ఆత్మను పంపుదునని వాగ్దానం చేసెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరల ఇట్లనిరి. విషయమేమనగా, ఒక వేళ వారు తమకు ఒక కుమారుడు జన్మించునని ప్రకటన చేసినను అది కూడ స్వభావరీత్య ఒక భవిష్యవాణియే అనబడును. ఎందుకనగా ప్రపంచంలో ఒక వంతు జనాభ సంతానరహితముగా ఉంటుంది. సంఖ్యా పరముగా వారు ఎంత తక్కువగా ఉన్నప్పటికి అలాంటి వారు మాత్రం ఉంటారు. మరొక విషయం ఏమిటనగా, వారు ప్రకటన చేసిన సమయానికి వారికి 50 సంవత్సరాల పైబడిన వయస్సు గలదు. 50 సంవత్సరాలు దాటిన తరువాత పిల్లలు జన్మించు పరంపర నిలిచిపోయిన జంటలు ప్రపంచములో వేల సంఖ్యలో ఉన్నాయి. అలా కాకుంగా కొందరు దంపతులకు కేవలం అమ్మాయిలే జన్మిస్తుంటారు. మరి కొందరు దంపతులకు మగ పిల్లలు జన్మించినప్పటికి ఆ పిల్లలు కొన్ని రోజులకే మరణిస్తుంటారు. ఇలాంటి అనుమానాలన్ని ఇక్కడ వ్యక్తమగును. మొదట గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కుమారుడే జన్మించునని ప్రకటన చేయు శక్తి ఏ మానవునికి లేదు. అయినా కూడ వారు ఈ బలహీన ఆరోపణలను స్వీకరిస్తూ ఇలా సమాధానమిచ్చారు. కేవలం ఒక కుమారుడు జన్మించునని తెలుపడం భవిష్యవాణి కాదని అంగీకరించినను ఇక్కడ తలెత్తు ప్రశ్నేమిటనగా, కేవలం ఒక కుమారుడు జన్మించునని నేను ఎప్పుడు ప్రకటన చేశాను? నాకు ఒక కుమారుడు మాత్రమే జన్మించునని నేను ఎక్కడ ప్రస్తావించలేదు. దేవుడు నా దుఆలను ఆమోదించి అంతర్గత, బహిర్గతల శుభములను ప్రపంచమంతట వ్యాపింపజేయునట్టి శుభప్రదమైన ఒక ఆత్మను అవతరింపజేయునని వాగ్దానం చేశాడని తెలిపాను. నేను తెల్పినట్లు ఆ వాగ్దత్త కుమారుడు ప్రపంచ నలుమూలలలో ప్రఖ్యాతి గడించాడని నేడు ప్రపంచం అందుకు సాక్ష్యంగా నిస్తున్నది. ఖాదియాన్ నుండి బయట ఏర్పాటు చేయబడిన జమాఅత్‌లు, భారతదేశం బయట ఏర్పడ్డ జమాతులు వారి సత్యమునకు నిదర్శనాలు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ కాలంలో ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. వాటి పరంపరయే, వారు ఏర్పాటు చేసిన వ్యవస్థీకరణ పరంపరయే నేటికి కొనసాగుచున్నది. ముస్లేహ్ మౌవూద్ తరువాతి కాలంలో అవతరింతురని కొందరు అభిప్రాయపడుచుండిరి, కొందరు ఆరోపణలు చేయుచుండిరి. (9వ పేజిలో)

# జుమా ప్రసంగము

దుఆను గూర్చి చాలా మంది ప్రశ్నిస్తుంటారు. నేటి రోజులలో ప్రత్యేకించి అల్లాహ్ తాలా మరియు దుఆలను గూర్చి ప్రశ్నల పరంపర కొనసాగుచున్నది. ఒక విధముగా చెప్పదలచినచో నాస్తికులు ఒక ప్రణాళిక ప్రకారంగా అల్లాహ్ తాలా ఉనికి మరియు మతాలపైన పూర్తి స్థాయిలో దాడులు చేస్తున్నారు. అనేక రకాలుగా మానవున్ని అల్లాహ్ తాలా నుండి మరియు మతసాంప్రదాయాల నుండి దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నారు.

“ఏదేని కష్టం వచ్చినప్పుడే ఏ విధముగానైతే అల్లాహ్ తాలాకు భయపడుతుంటాడో అదే విధముగా సాధారణ సమయంలో కూడ అల్లాహ్ తాలాకు భయపడునట్టి వ్యక్తిపై అల్లాహ్ కరుణను కురిపిస్తుంటాడు. సాధారణ రోజులలో ఎవరైతే అల్లాహ్‌ను మర్చిపోకుండా ఉంటారో వారిని కష్టాల సమయంలో కూడ అల్లాహ్ తాలా మర్చిపోడు.

దుఆల కొరకు అన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమనగా దుఆలు చేయువారు అలసిపోయి, నిరాశపడకూడదు. అల్లాహ్ తాలాపై చెడు అభిప్రాయంను ఏ మాత్రం కల్గియుండకూడదు. ” అల్లాహ్ తాలా పట్ల అనుమానంను కల్గియుండ కూడదు. “ ఇకపై ఏమి చేయలేదు అని ఆలోచించకూడదు.

మరల దుఆలు చేయువారి సహనపు ప్రామాణికంను గూర్చి తెల్పుచూ వారు (అ) ఇలా తెలిపారు.“ వాస్తవమేమిటనగా దుఆలో చాలా దశలు, స్థాయిలు ఉన్నాయి. వాటి అవగాహన లేకుండా దుఆ చేయువారు తమ స్వహస్తాలతోనే తమ లక్ష్యాన్ని కోల్పోవుదురు. వారు తొందరపడుతారు. వారు సహనంను పాటించరు. నిజానికి దేవుని ప్రతి పని ఒక క్రమం ప్రకారంగా పూర్తి అవుతుంది.

అల్లాహ్ మార్గంలో కష్టాలను అనుభవించుటకు సిద్ధముగా ఉన్నచో అల్లాహ్ తాలా స్వయముగా ఆయా కష్టాల నుండి కాపాడుతాడు. మన చేతిలో శరీరం మాత్రమే ఉన్నది, ఆత్మకాదు. ” మరల ఇలా తెలిపారు. “ మన చేతులలో శరీరం ఉన్నది కాని ఆత్మకాదు. కాని ఆత్మయొక్క అనుబంధం శరీరంతో ఉన్నదనుటలో కూడ ఎలాంటి సంశయం లేదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 డిసంబర్ 2022, (16 ఫతహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

దుఆను గూర్చి చాలా మంది ప్రశ్నిస్తుంటారు. నేటి రోజులలో ప్రత్యేకించి అల్లాహ్ తాలా మరియు దుఆలను గూర్చి ప్రశ్నల పరంపర కొనసాగుచున్నది. ఒక విధముగా చెప్పదలచినచో నాస్తికులు ఒక ప్రణాళిక ప్రకారంగా అల్లాహ్ తాలా ఉనికి మరియు మతాలపైన పూర్తి స్థాయిలో దాడులు చేస్తున్నారు. అనేక రకాలుగా మానవున్ని అల్లాహ్ తాలా నుండి మరియు మతసాంప్రదాయాల నుండి దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. షైతాన్ సానుభూతి ముసుగులో మానవున్ని మతము మరియు అల్లాహ్ తాలా నుండి దూరం తీసుకవెళ్ళుటకు ప్రయత్నిస్తుంది. ఇలాంటి పరిస్థితులలో షైతాన్ తన ఆలోచనలతో కొన్ని సార్లు, కొన్ని ఆంశాలలో మన ప్రజలను కూడ ప్రభావితం చేస్తూంటుంది. కొన్ని సార్లు ప్రాపంచీకులు మరియు ధార్మికవ్యతిరేకుల మాటలు ధర్మం విషయంలో, అల్లాహ్ తాలా విషయంలో, ప్రార్థనల విషయంలో, మన ప్రజలను కూడ కలవర పరుస్తుంటాయి. ఫలితముగా ధార్మిక పరిజ్ఞానం తక్కువ ఉన్న వారి మనస్సులో అనుమానాలు పుట్టుకొస్తుంటాయి. ఒకవేళ ఏదేని సమస్యలు ఎదురైనచో లేదా అపజయాలు కల్గినచో బలహీన విశ్వాసులకు మరియు ధార్మిక పరిజ్ఞానం తక్కువ ఉన్నవారికి వెంటనే మనం అనుసరిస్తున్న ధర్మం సరైనది కాదని, అసలు ధర్మమనేది అవాస్తవమని లేదా కరుణాదృక్పథంతో దుఆలను ఆలకించే తత్వం అల్లాహ్‌కు లేదని, మమ్ములను ఈ సమస్యల నుండి, ఈ పరీక్షల నుండి బయటికి తీయలేదని, నవూజ్ బిల్లాహ్ అల్లాహ్ తమపై దౌర్జన్యం చేస్తున్నాడని అందుకే ఈ పరిస్థితులలో నుండి తాము వెళ్ళుచున్నామని, దుఆలు చేసిన కూడ తమ సమస్యలు దూరం కావడం లేదు అనే ఆలోచనలు కల్గుతుంటాయి. మొత్తానికి ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ప్రజల మేథస్సులో, ప్రత్యేకించి ప్రాపంచిక జీవనంనకే పరిమితమైన వారి మేథస్సులో కదులుతుంటాయి. కొందరు నాకు కూడ లేఖలు వ్రాస్తుంటారు, తమ పరిస్థితులను గూర్చి తెల్పుకుంటారు. ప్రశ్నిస్తుంటారు. వాటి ద్వారా కూడ వారి మనస్సులలో అల్లాహ్ తాలా ఉనికి పట్ల ఉండవలసినంత విశ్వాసం లేదని అర్థమవుతుంటుంది. వారు ఉంటున్నటు వంటి పరిసరాలలో, ఆయా పరిసరాల దృష్ట్యా వారికి ఏ చిన్న సమస్య వచ్చినా కూడ వారిలో భిన్నఆలోచనలు జనిస్తుంటాయి. అనుమానాలు కల్గుతుంటాయి. నిజానికి అలాంటి వారు తమ స్థితిగతలును గూర్చి ఆధ్యాయణం చేసుకోవాలి. మనం ఏ స్థాయి మేరకు అల్లాహ్ తాలా హక్కులను చెల్లించుటకు ప్రయత్నిస్తున్నాము?. ఏ స్థాయి మేరకు మనం భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేయుటకు ప్రయత్నిస్తున్నాము?. ఏ స్థాయి మేరకు మనం మన దుఆల ప్రామాణికాన్ని శిఖర స్థాయికి చేర్చగలము?. అల్లాహ్ తాలాపై మనకు ఎంతటి విశ్వాసం ఉన్నది? అని పరిశీలించుకోవాలి. మొత్తానికి నేను ఈ రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాల ఆధారముగా దుఆల ఆంశంను గూర్చి ప్రస్తావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి రచనలలో మరియు ఉపదేశాలలో, లిటరేచర్స్‌లో ఈ ఆంశం చాలా ఎక్కువగా మనకు కనిపిస్తుంటుంది. మొత్తానికి నేను కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించుతాను. వాటి ద్వారా దుఆల వాస్తవికత, దుఆల విధానం, మన బాధ్యతలు, దుఆల ఆవశ్యకత మరియు అల్లాహ్ తాలాపై గల నమ్మకంను గూర్చి కొంత వివరణ లభిస్తుంది. ఒక విధముగా చెప్పదలచినచో మనకు పూర్తి స్థాయిలో నమ్మకం కల్గుతుంది.

కష్టాలలో ఉన్నప్పుడు మన దుఆలు ఆమోదించబడుటకు మనం సాధారణ పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలాను ఆరాధించాలని, దుఆలుచేయాలని సూచించూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు.

“ఏదేని కష్టం వచ్చినప్పుడే ఏ విధముగానైతే అల్లాహ్ తాలాకు భయపడుతుంటాడో అదే విధముగా సాధారణ సమయంలో కూడ అల్లాహ్ తాలాకు భయపడునట్టి వ్యక్తిపై అల్లాహ్ కరుణను కురిపిస్తుంటాడు. సాధారణ రోజులలో ఎవరైతే అల్లాహ్‌ను మర్చిపోకుండా ఉంటారో వారిని కష్టాల సమయంలో కూడ అల్లాహ్ తాలా మర్చిపోడు. ఎవరైతే సాధారణ రోజులలో విచ్చల విడిగా జీవిస్తారో , అలాంటి వారు కష్టాలలో ఉన్నప్పుడు చేయు దుఆలను అల్లాహ్ తాలా స్వీకరించడు.

పాపపు పరిహార శిక్ష ప్రారంభం కావడంతోనే ప్రాయశ్చిత్తపు ద్వారములు

మూసుక పోతుంటాయి. కావున పాపపు పరిహారపు శిక్ష ప్రారంభం కాక ముందే దుఆలలో నిమగ్నమైపోయిన వ్యక్తి, ధాన ధర్మాలు చేసిన వ్యక్తి, దైవాధేశాలను గౌరవించునట్టి వ్యక్తి, దేవుని ప్రాణులతో దయతో వ్యవహరించునట్టి వ్యక్తి, తమ కార్యములను జాగరుకతతో ఆచరించు వ్యక్తి ఎంతో భాగ్యశీలుడు. ఇవే భాగ్యశీలుర సంకేతాలు. " మరల ఇలా తెలిపారు. "వృక్షము తమ ఫలముల ద్వారా గుర్తించ బడుతుంది. అదే విధముగా భాగ్యశీలురు మరియు కొంటెకారులను కూడ చాలా సులువుగా గుర్తించబడుతారు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 229-230, ఎడిషన్ 1984)

ఒక నిజమైన విశ్వాసి సాధారణ రోజులలో కూడ ఎన్నడు అల్లాహ్ తాలా హక్కులను గాని, అల్లాహ్ దాసుల హక్కులను గాని చెల్లించడం మర్చిపోడు. ఒకవేళ అతడు ఈ హక్కులను చెల్లించుచున్నచో అల్లాహ్ తాలా అతనిని కష్టాల నుండి కూడ కాపాడుతాడు. అతని దుఆలను స్వీకరిస్తాడు. ఇదొక ప్రాథమిక అంశం. కావున మనం ఎన్నడు కూడ మన ప్రార్థనల విషయంలో మరియు దుఆల విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు. మనం అల్లాహ్ హక్కులను చెల్లించు క్రమంలో ప్రాపంచిక వ్యవహారాలు మనకు ఆటంకముగా నిలువకూడదు.

అల్లాహ్ తాలాను యాచిస్తున్నప్పుడు ఎలాంటి స్థితి ఉండాలి? ఎలాంటి విధానాలను పాటించాలి?. ఆ విధానాలను అల్లాహ్ తాలా మనకు ఏ విధముగా నేర్పించాడు? అనే అంశాలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వివరించారు. "అల్లాహ్ తాలాను యాచించునప్పుడు గౌరవాన్ని తప్పకుండా పాటించాలి. ఒక వివేకవంతుడు ఏదేని వస్తువును ఒక రాజు నుండి అడుగదలుచు కున్నచో అతడు ఎల్లప్పుడు ఆ రాజు గౌరవాన్ని దృష్టియందుంచుకుంటాడు. అందుకే ఫాతిహా అధ్యాయంలో కూడ, మనం దైవాన్ని ఏ విధముగా యాచించాలి? అనే విషయాన్ని నేర్పించినాడు. ఆ అధ్యాయంలో అతడు ఇలా నేర్పించినాడు. అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అనగా ఆ సకల లోకాల సంరక్షకుడికే సకల సంకీర్తణలు. అన్నిటి కంటే ముందుగా అల్లాహ్‌ను కొనియాడుము. అర్రహ్మాన్ అనగా అడుగకుండానే ఇచ్చువాడు, ప్రశ్నించకుండానే అనుగ్రహించువాడు. మరల రహీం అనగా మానవుని యొక్క స్వచ్ఛమైన కృషికి తీయన ఫలములను అందించువాడు. స్వచ్ఛమైన కృషికి చెందిన ప్రామాణికాన్ని కూడ అల్లాహ్ తాలాయే స్వయముగా ఈ విధముగా తెల్పుచున్నాడు. అనగా అల్లాహ్ తాలా మార్గంలో జిహాద్ చేయడం. మరల ఇలా తెల్పినాడు. మాలికి యౌమిద్దీన్ అంతిమ దినమునకు న్యాయాధీశుడు. శిక్షించడం, సత్కరించడం రెండు అతని చేతిలోనే ఉన్నాయి. కోరినచో జీవితాన్ని ప్రసాదించును, కోరినచో మరణాన్ని ఇచ్చును. ఈ శిక్షించడం, సత్కరించడంలు ప్రళయ దినముతో పాటు ఈ ఇహలోకపు బాధ్యతలు కూడ అతని చేతిలోనే ఉన్నాయి. కేవలం ప్రయలదినపు శిక్షలు, సత్కరణలే గాకుండా, ఈ ప్రపంచంలో కూడ చేయబడునట్టి పనుల తీర్మాణాలు కూడ అల్లాహ్ తాలా చేతిలోనే ఉన్నాయి. మరల ఇలా తెలిపాడు: మానవుడు ఇంతగా పొగిడినప్పుడు మానవునిలో కూడ అల్లాహ్ ఎంత గొప్పవాడు, అతడే సంరక్షకుడు, అడుగనిదే ఇచ్చువాడు, కరుణించువాడు అనే ఆలోచనలు కల్గుతుంటాయి. అంతేగాకా అల్లాహ్‌ను గోప్యుడిగా మరియు ప్రత్యక్షకుడిగా భావించుకొనును. ఇవన్నియు గోప్యతతో కూడినవి. మరల ఇలా నచ్చజెప్పారు. అల్లాహ్ తాలా ప్రత్యక్షకుడు. అతడు ప్రత్యక్షకుడు అనే ఉద్దేశంతోనే ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ అనగా ఓ అల్లాహ్! మేము నిన్నే ఆరాధిస్తాము లేదా మేము నిన్నే ఆరాధించాలని అనుకుంటున్నాము. అందుకే నీ నుండి మేము సహాయాన్ని అర్థించుచున్నాము. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్ అనగా ఎలాంటి వంకరటింకర లేని సరైన చక్కని మార్గమును మాకు చూపుము. కొన్ని అంధులు మార్గాలు కూడ ఉంటాయి. అందులో మానవులు శ్రమించి శ్రమించి అలసిపోతారు కాని ఫలితం మాత్రమే ఏమియు వెలువడదు. కాని మరొక మర్గంలో వారు చేసే ప్రతి పనికి ఫలితము వెలువడుతుంది. మరల ఇలా నేర్పించడం జరిగింది. సిరాతల్లజీనా అన్ అంత అలైహిం అనగా నీవు ఎవరినైతే అనుగ్రహించావో వారి మార్గంలోనే మమ్ములను నడిపించుము. దేనిని అనుసరించడం వలన అనుగ్రహించ బడుతారో అదే సన్మార్గం. మరల ఘైరుల్ మఘ్‌జూబి అలైహిం అనగా ఎవరినైతే నీవు కోపగించుకున్నావో, వలా జ్జాల్లీన్ అనగా ఎవరైతే నీ నుండి దూరమైనారో మార్గభ్రష్టులైనారో వారిలో మార్గం కాదు. మరల ఇలా తెలిపారు. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్ అనగా ప్రపంచం మరియు ధర్మమునకు చెందిన మార్గములు అని అర్థం. ఉదా॥ ఒక వైద్యుడు ఎవరికైన వైద్యం చేసినచో అతనికి సరైన విధానం తెలియనిచో అతడు వైద్యం చేయలేడు. అదే విధముగా న్యాయవాదులందరికి, ఇతర వృత్తులు చేయువారికి కూడ ఒక సరైన మార్గం ఉంటుంది. ఎప్పుడైతే ఆ మార్గం దొరుకు తుందో అప్పుడే సులువుగా వారి పని అయిపోతుంది. అందుకే ప్రాపంచిక పనుల కోసం కూడ ఒక సరైన మార్గంను ఎంచుకోవాలి. అల్లాహ్ తాలాతో అనుబంధం ఏర్పడినప్పుడే ఈ సన్మార్గం లభిస్తుంది.

హుజూర్ (అ) ఏ సమావేశంలో ఈ విషయాన్ని తెల్పుచున్నారో అక్కడ ఒక వ్యక్తి ఈ విధముగా అనగా ప్రవక్తలకు ఈ దుఆ చేయవలసిన అవసరం ఏముంది?. ఇది సాధారణ మానవుల కొరకు తెల్పబడిన దుఆ కదా!. ప్రవక్తలు ఈ దుఆ ఎందుకు చేయాలి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆను ఎందుకు చేసేవారు?. వారు (స) ముందు నుండే సన్మార్గంలో నడుస్తున్నారు కదా?. అని అడిగాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఈ దుఆను ఉన్నత స్థాయి మరియు వైభవంలో పురోగాభివృద్ధి కోసం చేస్తుంటారు. ఒక విధముగా చెప్పదలచినచో ఈ దుఆ ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమా ను పరలోకంలో విశ్వాసులు కూడ యాచిస్తుంటారు. ఎందుకనగా అల్లాహ్‌కు ఎలాంటి అవదులు లేవు. అదే విధముగా అతని నుండి లభించే స్థాయిలకు, వైభవాలకు కూడ ఎలాంటి అవదులు లేవు.

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 399-400, ఎడిషన్ 1984)

ఇవి నిబంధనలు. వీటిని దృష్టియందుంచుకొని నమాజ్‌లు సల్పవలెను. దుఆలు చేసినచో మానవుడు అల్లాహ్ తాలా సామీప్యంను పొందుచూ తమ అవసరాలను విన్నవించుకొనుటకు తగిన అవగాహన లభిస్తుంది. ఈ స్థితిలో నుండి మానవుడు ముందుకు సాగుతాడు.

మరల దుఆ మరియు దాని విధానాలను గూర్చి ఇంకా విపులీకరిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " దుఆ చాలా విచిత్రమైనది. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా దుఆలు ఆమోదించబడుటకు దుఆలు చేయించువారికి దుఆల విధానాలను గూర్చిన అవగాహన లేదు. నేటి కాలంలో దుఆలు చేయువారికి కూడ ఆయా విధానాలు గూర్చిన అవగాహనలేదు. నిజం చెప్పాలంటే దుఆ యొక్క వాస్తవికతయే పూర్తి విచిత్రమైనది. కొందరు దుఆలను పూర్తిగా నిరాకరిస్తారు. ఎవరైతే దుఆలను నిరాకరించరో వారి పరిస్థితి ఎలా ఉన్నదనగా, వారికి దుఆల విధానాలు తెలియనందున వారి దుఆలు ఆమోదించబడవు. ఎందుకనగా దుఆ అనేది కూడ అర్థపరంగా చూసినచో అది దుఆయే అనబడదు. " నిజమైన భావంలో చూసినచో సరైన విధముగా దుఆలు చేయబడనందు. ఆ దుఆలు స్వీకరించబడవు. " అందుకే వారు దుఆలను నిరాకరించువారి కంటే దిగజారిన స్థితిలో ఉన్నారు. " అలాంటి వారు. " వారి ఆచర వ్యవహారాలు ఇతరులను నాస్తికులు చేస్తాయి.

దుఆల కొరకు అన్నిటి కంటే ముఖ్యమైన విషయమేమనగా దుఆలు చేయువారు అలసిపోయి, నిరాశపడకూడదు. అల్లాహ్ తాలాపై చెడు అభిప్రాయంను ఏ మాత్రం కల్గియుండకూడదు. " అల్లాహ్ తాలా పట్ల అనుమానంను కల్గియుండ కూడదు. " ఇకపై ఏమి చేయలేడు అని ఆలోచించకూడదు.

కొన్ని సార్లు మనకు కనిపించు దృశ్యమేమనగా, ఏ లక్ష్యం కోసం దుఆలు చేయడం జరుగుతుందో ఆ లక్ష్యం చిరుగించు స్థితికి చేరుకుంటున్న సమయంలోనే దుఆ చేయు వ్యక్తి అలసిపోయి కూర్చుంటాడు. దాని ఫలితముగా అపజయము, అసంతృప్తి కల్గుతుంటాయి. ఆ అపజయము ఎంతటి దుష్ప్రాభావంను చూపుతుందనగా, చివరికి అతడు దుఆల ప్రభావంను నిరాకరిస్తాడు. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా దేవున్ని నిరాకరించు స్థితికి చేరుకుంటాడు. " నాస్తికుడిగా మారిపోతాడు. " అందువలన ఒకవేళ దేవుడు ఉన్నచో, దుఆలను స్వీకరించువాడే అయినచో ఇంత కాలం చేసిన దుఆలు ఎందుకు ఆమోదించబడలేదు? అని ప్రశ్నిస్తాడు. కాని ఇలా ఆలోచించువాడు, మోసపోవు మానవులు ఒకవేళ తమ స్థిరత్వంపై నిలబడనివారు ఒక్కసారి క్షుణ్ణముగా పరిశీలించినచో ఈ అపజయాలన్ని అతని తొందరపాటు, మరియు ఆవేశపూరిత నిర్ణయం వలన కలిగాయని తెలుసుకుంటాడు. " నేడు ఇక్కడ, రేపు మరొక చోట, స్థిరత్వ స్వభావం లేకుండా ఉంటారు. తొందరపాటు ఎక్కువగా ఉంటుంది. ఇవి మానవుని స్వీయకృతాలు. ఒకవేళ స్థిరత్వం ఉన్నచో అతడు తొందరపాటును ప్రదర్శించడు. పటిష్టమైన విశ్వాసం ఉన్నచో ఇలాంటి పరిస్థితియే ఏర్పడదు. ఒకవేళ దుఆలు ఆమోదించబడనిచో అది వారి తొందరపాటు వలనే అని అర్థం. మరల ఇలా తెలిపారు. " ఎవరికైతే దేవుని శక్తులు, సామర్థ్యాలను చెడు అభిప్రాయాలుంటాయో వారు నిరాశ నిస్పృహలకు గురి అవుతారు. అందుకే ఎన్నడు అలసిపోకూడదు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 415-417, ఎడిషన్ 1984)

వారు (అ) ప్రాపంచిక ఉదాహరణలతో దుఆలను చేయువారి ఉదాహర

ణలను ఈ విధముగా ఇచ్చారు. " దుఆ పరిస్థితి ఎలా ఉంటుందనగా, ఒక భూస్వామి బయటికి వెళ్ళి తన భూమిలో విత్తనంను విత్తడం వలె ఉంటుంది. చూడడానికి అతడు మంచి ధాన్యాలను భూమిలోని మట్టిలో విత్తనాలుగా విత్తినాడు. ఆ సమయంలో ఈ ఒక్క గింజ పెరిగి పెద్ద వృక్షముగా మారి ఫలములను ఇస్తుందని ఎవరు ఊహించగలరు?. బయటి ప్రపంచం మరియు స్వయముగా రైతు కూడ ఈ గింజ నేలలో ఒక మొక్కల పరివర్తనం చెందుతుందనే విషయాన్ని కూడ చూడలేదు. కాని వాస్తవం ఏమిటనగా, కొన్ని రోజుల తరువాత ఆ గింజ లోలోపలే కుళ్ళిపోయి ఒక మొక్కలగా పరివర్తనం చెందుతుంది. మొక్కలా బయటికి వస్తుంది. ఈ క్రమంలోనే దాని పచ్చని మృధుఆకులు బయటికి వస్తాయి. " గింజలో ఈ ప్రత్యేకత ఉంటుంది. ముందుగా వేర్లు వస్తాయి. వేర్లు భూమిలోకి పాతుకపోతాయి. ఆ తరువాత బయటికి ఆకులు వస్తుంటాయి. " అప్పుడు ప్రజలు దానిని చూడగల్గుతారు. ఇప్పుడు చూడండి! ఆ గింజను నేలలో విత్తిన మరుసటి సమయం నుండే అది మొక్కలా పరివర్తనం చెందు కార్యక్రమములో లీనమై ఉంటుంది. కాని బాహ్యముగా చూసినచో మనం ఆ దృష్యాన్ని చూడలేము. కాని ఎప్పుడైతే దాని పచ్చని ఆకులు బయటికి రావడం మొదలవుతాయో అప్పుడు అందరు చూస్తుంటారు. కాని ఒక అజ్ఞాన బాలుడు ఆ గింజ తన సరైన సమయంలో ఫలములను ఇస్తుందనే విషయాన్ని గ్రహించ లేకపోతాడు. " ఇప్పుడు మొక్క బయటికి వస్తుంది. కావున ఇక ఫలములు అందించు ప్రక్రియ ప్రారంభమవుతుంది. కాని అజ్ఞానపు బాలుడు ఇది చిన్న మొక్క . ఈ మొక్క ఫండ్లను ఇవ్వదని భావించును. " అతడు ఇప్పుడే ఈ మొక్క ఎందుకు ఫండ్లను ఇవ్వడం లేదు అని ఆలోచించును. కాని వివేకవంతుడైన రైతుకు మాత్రం అది ఏ కాలంలో ఫండ్లను ఇస్తుంది అనే విషయం తెలుసు. అతడు సహనంతో దానిని సంరక్షిస్తుంటాడు. మొక్కలకు నీళ్ళు, ఎరువులు వేస్తుంటాడు, బాగు చేస్తుంటాడు. ఆ తరువాత ఫండ్ల కాలం వస్తుంది. అవి పరిపక్వానికి వస్తాయి. దుఆల స్థితి కూడ ఇలాగే ఉంటుంది. దుఆ కూడ అదే విధముగా పరివర్తనం చెందుతుంది. ఫలములను, ఫలితములను ఇస్తుంది. అల్పుడు త్వరగా అలసిపోతుంటాడు. సహనంను పాటించువాడు ఫలములను పొందుటకు నిలకడగా ప్రయత్నిస్తుంటాడు. " దూరదృష్టి గలవారు, సహనంతో ఫలములను పొందాలనుకున్నవారు, నిలకడగా, నిరంతరంగా తమ ప్రయత్నాలను కొనసాగిస్తుంటారు. దుఆలు చేస్తూనే ఉంటారు. " తమ లక్ష్యాన్ని చేరుకుంటారు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 417, ఎడిషన్ 1984)

మరల దుఆలు చేయువారి సహనపు ప్రామాణికంను గూర్చి తెల్పుచూ వారు (అ) ఇలా తెలిపారు." వాస్తవమేమిటనగా దుఆలో చాలా దశలు, స్థాయిలు ఉన్నాయి. వాటి అవగాహన లేకుండా దుఆ చేయువారు తమ స్వహస్తాలతోనే తమ లక్ష్యాన్ని కోల్పోవుదురు. వారు తొందరపడుతారు. వారు సహనంను పాటించరు. నిజానికి దేవుని ప్రతి పని ఒక క్రమం ప్రకారంగా పూర్తి అవుతుంది.

మరొకసారి ఆలోచించి చూడండి. ఇలా ఎప్పుడైనా జరిగిందా?. మానవుడు ఈ రోజు పెళ్ళి చేసుకోగానే మరుసటి రోజు వారి ఇంట్లో పిల్లలు పుట్టారా?. నిజానికి అతడు సర్వశక్తివంతుడు. అతడు కోరుకున్నది చేయగల సమర్థుడు. కాని అతడు ఒక చట్టాని, వ్యవస్థను ఏర్పాటు చేశాడు. అది కూడ తప్పనిసరియే. ముందుగా మెక్కల పెరుగుదల వలే ఏమియు సరిగా తెలియదు. " మొక్కలు, విత్తనాలు పెరిగి పెద్దవి అయ్యే విధానంను ముందుగా ఎవరు గుర్తించరు. అదే విధముగా మానవుని మరియు జంతువుల పుట్టిక విషయంలో కూడ అదే విధముగా ఉంటుంది. ఇక్కడ మానవుని జన్మను గూర్చిన ఉదాహరణ ఇవ్వడం జరిగింది. " నాలుగు నెలల వరకు ఖచ్చితంగా చెప్పలేము. ఆ తరువాత కొద్ది మేరకు కదలికలు ఉంటాయి. ఆ తరువాత నిర్ణయిత సమయం పూర్తి చేసుకున్న క్రమంలో ఎన్నో బాధలను, ఇబ్బందులను ఎదుర్కొన్న తరువాత పిల్లలు పుడతారు. " నేటి కాలంలో డాక్టర్లు కూడ 12 వారాల తరువాతనే స్కానింగ్ చేసిన తరువాత చెప్తున్నారు. పిల్లల గురించి తెలుసుకోవడానికి నేటి అత్యాధునిక పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నప్పటికి కూడ సరైన నిర్ధారణకు రావడానికి ఈ సమయం పడుతుంది. 12 వారాలు గడిచిన తరువాతనే డాక్టర్లు స్కానింగ్ చేసిన తరువాత చెబుతారు. హుజూర్ (అ) ఈ విషయాన్ని తెల్పుచున్న సమయంలో ఇప్పుడున్న టెక్నాలజీ ఉండేది కాదు. అయినా కూడ ఒక సృష్టి ధర్మాన్ని గూర్చిన వాస్తవాన్ని వారు (అ) ఎంతో వివరముగా తెలిపారు. మరల ఇలా తెలిపారు. "పిల్లలకు జన్మనివ్వడం అనగా తల్లికూడ పిల్లవాడితో పునర్జన్మను పొందడం అన్నమాట. " పిల్లలకు జన్మనివ్వడం అనగా పిల్లలతో పాటు. ఆ పిల్లలు సులువుగా జన్మించరు. తల్లి కూడ ఒక క్రొత్త జీవితాన్ని పొందుతున్నట్లు అవుతుంది. మరల ఇలా తెలిపారు. " ప్రసవ సమయంలో మహిళలు అనుభవించు ఆ బాధలను, ఆ కష్టాలను బహుశా పురుషులు అర్థం చేసుకోలేక పోవచ్చును. కాని వాస్తవమేమనగా మహిళలు ఒక పునర్జన్మను పొందుతారు. ఇప్పుడు ఆలోచించి చూడండి. పిల్లల కోసం ముందుగా ఆమే ఒక మరణాన్ని స్వీకరించవలసి ఉంటుంది. అప్పుడే ఆమేకు సంతోషం కల్గుతుంది. అదే విధముగా దుఆలు చేయువారు కూడ తొందరపాటును, ఆత్రుతను వీడి అన్ని రకాల బాధలను అనుభవించుటకు సిద్ధముగా ఉండాలి." తొందర పాటు ఏ మాత్రం పనికిరాదు. బాధలను అనుభవించాలి. దుఆలు చేస్తుండాలి. " దుఆ ఆమోదించబడలేదు అని ఎన్నడు అపోహలకు గురి కాకూడదు. చివరికి ఒక కాలం వస్తుంది. దుఆల ఫలములను ఇచ్చు సమయం ఆసన్నమవుతుంది. ఒక విధముగా చెప్పదలచినచో కోరుకున్న విధముగా కుమారుడు జన్మించును. కావున ఏ స్థాయికి చేరుకున్నచో అనుకున్న ఫలితాలు వెలువడుతాయో ఆ స్థాయి వరకు, ఆ హద్దు వరకు దుఆలను చేరవేయాలి." దుఆల ఆ స్థాయి వరకు తప్పకుండా చేర్చవలెను. మరలఇలా తెలిపారు. " ఏ విధముగానైతే భూతద్దం క్రింద వస్త్రాన్ని పెట్టినప్పుడు సూర్యకిరణాలు ఆ అద్దంపై ఏకీకృతమై ఒకేచోటకు చేరుకొని ఆ వస్త్రాన్ని కాల్చుతుందో అదే విధముగా దుఆలను కూడ ఆ స్థాయి వరకు చేర్చవలెను. ఫలితముగా అవి నిరాశ నిస్పృహలను కాల్చునట్టి శక్తిసామర్థ్యములు ఏకమవుతాయి. అలా చివరికి ఆ శక్తి తమ లక్ష్యాన్ని చేరుటకు బాసటగా నిలుస్తుంది."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 418, ఎడిషన్ 1984)

కావున దుఆ చేయు ప్రతి ఒక్కరు తమను తాము పరీక్షించుకున్నచో వారు ఆ స్థాయిని చేరుకున్నారో లేదో తెలుస్తుంది. అల్లాహ్ తాలాను గూర్చి వారు (అ) ఫార్సీ పద్యాన్ని ఉదాహరణ ఇస్తూ ఇలా తెలిపారు. "పైదా అస్త్ నిదార కే బులంద్ అస్త్ జనాబత్" పిలుపు ద్వారా నీ ఆస్థానం చాలా గొప్పదని బహిర్గతం అవుతుంది.

మరల ఇలా తెలిపారు. "చాలా కాలం వరకు మానవుడు దుఆలు చేస్తూనే ఉండాలి. చివరికి అల్లాహ్ తాలా బహిర్గతం చేస్తాడు. నేను నా అనుభవంతో చెబుతున్నాను. పూర్వపు సత్పురుషుల అనుభవం కూడ ఈ విషయాన్ని బలపరుస్తుంది. ఒకవేళ చాలా కాలం వరకు మౌనంగా ఉన్నచో తప్పకుండా విజయం కల్గుతుందనే నమ్మకం కల్గుతుంది." ఎక్కువ దుఆలు చేయడానికి అవకాశం లభిస్తుందని అర్థం. అల్లాహ్ తాలా విజయాన్ని చేకూర్చుతాడు. " కాని ఏ విషయంలోనైతే త్వరగా సమాధానం లభిస్తుందో " ఒకవేళ సమాధానం లభించినచో మరల "అది కాదని అర్థం. " మరల ఇలా తెలిపారు. "సాధారణముగా మనం ప్రపంచంలో చూసినచో ఒక యాచకుడు ఎవరి ఇంటికైనా వెళ్ళి ఏదైనా యాచించినచో ఎంతో దీనంగా, ఎంతో వినయంగా యాచిస్తాడు. కొంత సమయం వరకు తిట్లు తిన్నా కూడ అతడు ఆ గుమ్మాన్ని వీడకుండా అక్కడే ఉండి" ఇంటి యజమాని అతనిని తిట్టుకుంటాడు, వెళ్ళిపొమ్మంటాడు, అయినా కూడ అతడు అక్కడి నుండి వెళ్ళిపోడు. " అలాగే యాచిస్తూనే ఉన్నచో చివరికి అతడికి" అనగా ఇంటికి యజమానికి కూడ " కొంత సిగ్గు అనిపించి, అతడు ఎంత పిసినారి అయినా కూడ చివరికి ఎంతో కొంత ఆ యాచకుడికి దానం చేస్తాడు. అలాంటప్పుడు దుఆ చేయువారికి ఒక సాధారణ బిచ్చగాడికి ఉన్నంత సహనం ఓర్పు కూడ ఉండకూడదా?. అల్లాహ్ తాలా కరుణా మయుడు. మొహమాటపరుడు. తన దాసుడు చాలా కాలం నుండి తన ఆస్థానంలో మొకరిల్లుతున్నప్పుడు అతడికి ఎన్నడు చేదుకానవ్వడు. ఇదే మనం చూస్తుంటాము.

ఎవరైన గర్భిణి మహిళ నాలుగు ఐదు మాసాలు నిండగానే ఇంకా పిల్లలు ఎందుకు పుట్టడం లేదు అని అడిగినచో ఎలా ఉంటుంది?. పిల్లలు కావాలనే ఉత్సాహంలో ఏదైన ఔషధంను ఉపయోగించినచో అంత తక్కువ సమయంలోనే పిల్లలు పుట్టగలరా?." అలా చేసినచో గర్భము వృధా అయిపోతుంది. "లేక స్వయముగా ఆమే నిస్పృహ స్థితికి చేరుకుంటుందా?. ఆలోచించండి. ఇలా ఎవరైతే సమయానికంటే ముందే తొందరపడుతారో వారు నష్టాన్ని చవి చూస్తారు. కేవలం నష్టాన్ని చవి చూడడమే గాకుండా విశ్వాసాన్ని కూడ కోల్పోతారు. ఇలాంటి పరిస్థితులలో కొందరు నాస్తికులుగా కూడ మారిపోతుంటారు. " మరల ఇలా తెలిపారు. " మా గ్రామంలో ఒక వడ్రంగి ఉండేవాడు. అతని భార్య అనారోగ్యానికి గురి అయ్యింది. చివరికి చనిపోయింది. అందుకు అతడు ఇలా అన్నాడు. ఒకవేళ దేవుడు ఉన్నట్లయితే నేను చేసిన నా దుఆలన్ని ఆలకించేవాడు, నా భార్య మరణించేది కాదు. అలా అతడు నాస్తికుడుగా మారిపోయాడు. " మరల ఇలా తెలిపారు. "కాని సద్భావులు మాత్రం తమ సత్యత మరియు స్వచ్ఛత వలన తమ విశ్వాసాన్ని వృద్ధి చేసుకుంటారు. అన్ని పనులు పూర్తి చేయబడుతాయి. భూమండలపు సిరి సంపదలు దేవుని ముందు ఎంతటి ప్రాధాన్యతను కల్గియుంటాయి?. అతడు ఒక్క నిమిషంలోనే అన్ని చేయగల సమర్థుడు. " మరల ఇలా తెలిపారు. "ఎవరికి తెలియని ఒక జాతిని అతడు ప్రపంచానికి రాజులుగా చేయడంను చూడలేదా?."

అరబ్‌కు చెందిన ప్రజలను, వారు ఎలాంటి వారు. అయినా కూడ వారు ప్రపంచాన్ని పాలించారు. " గొప్ప గొప్ప సామ్రాజ్యాలను పాలించు అధికారులను చేశాడు. బానిసలను రాజులుగా తీర్చిదిద్దినాడు. మానవుడు ఒకవేళ నిష్టాపరతను అవలంభించినచో, దేవుని దాసుడైనచో ప్రపంచంలో ఎంతో ఉన్నతమైన జీవితాన్ని జీవించగలడు. అందుకు నిబంధన ఏమిటనగా సత్యవంతుడు, ధైర్యవంతుడిగా అతడు ఉండాలి. మనస్సు చలించకూడదు. మనస్సులో ఎలాంటి కల్పితాలు, అనుమానాలు, అన్యారాధన భావాలు ఉండకూడదు. ఇబ్రాహీం అలైహిస్సలాంలో ఉన్నటు వంటి ప్రత్యేకత చూడండి. అదే వారిని అబుల్ మిల్లత్ మరియు అబుల్ హునఫాలను చేసింది. అల్లాహ్ తాలా వారికి లెక్కించలేనన్ని శుభములను అనుగ్రహాలను అందించాడు. స్వచ్ఛత, సత్యత అంటే అది.

చూడండి! తన సంతానంలో నుండి ఒకరిని అరబ్‌కు ప్రవక్తను చేయమని ఇబ్రాహీం అలైహిస్సలాము ఒక దుఆ చేశారు. ఆ దుఆ అప్పుడే పూర్తి చేయబడిందా?. ఇబ్రాహీం అలైహిస్సలాం తరువాత చాలా కాలం గడిచింది. ఆ దుఆ ఏలాంటి ప్రభావాన్ని చూపబోతుంది అనే విషయం ఎవరికి తెలియదు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత ఆ దుఆ ఆ విధముగా పూర్తి గావించబడింది. ఎంతటి వైభవోపేతముగా పూర్తి గావించబడిందో చూడండి."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 419-420, ఎడిషన్ 1984)

నేను ముందుగా తెల్పినట్లుగా కేవలం కష్టాలలో ఉన్నప్పుడు మాత్రమే మానవుడు దుఆలు చేయకుండా సుఖముగా, సంతోషముగా ఉన్నప్పుడు కూడ మానవుడు దుఆలు చేస్తూండాలి.

ఈ విషయాన్ని వివరిస్తూ కూడ ఇలా తెలిపారు. దుఆ ఆమోదించబడుటకు శరీరంతో పాటు ఆత్మకు కూడ పరస్పర అను బంధం ఏర్పడాలి. ఎలాంటి అనుబంధం ఏర్పాడాలి? అనే విషయాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "మనం చేయునట్టి నమాజ్‌లలో, పాటించునట్టి ఉపవాసాలలో స్వచ్ఛత, సత్యత లేనిచో అవి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. " వచ్చి నమాజ్ చేయునప్పుడు ఆత్మ కరుగనిచో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. " సన్యాసులు, సాధులు కూడ తమ తమ వంతుగా చాలా పెద్ద పెద్ద సాధనాలు చేస్తుంటారు. వారిలో చాలా మంది తమ చేతులను కూడ కర్ర పుల్ల వలే ఎండబెట్టుకోవడాన్ని కూడ మనం చూస్తుంటాము. " చేతులను పైకి ఎత్తి చాలా రోజుల వరకు అలాగే ఎత్తి ఉంచుతారు. అలా ఆ చేయి ఎండిపోతుంది. "ఇందుకోసం వారు చాలా కష్టాలను అనుభవిస్తుంటారు. తమను తాముగా ఇబ్బందులలోకి సమస్యలోకి నెట్టి వేసుకుంటారు. అయినా కూడ ఈ కష్టాలు వారికి ఎలాంటి తేజస్సును అనుగ్రహింప జేయవు. వారికి ఎలాంటి మనశ్శాంతినికి అందించవు. పైగా వారి అంతర్గత స్థితులను నాశనం చేస్తుంది. వారు చేయునట్టి శారీరక అభ్యాసాలు వారి ఆత్మపై చాలా తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. వారి ఆత్మపై అవి ఎలాంటి ప్రభావాన్ని చూపవు. " విన్యాసాలను చూపుతారు. బహిర్గతముగా కష్టాలను అనుభవిస్తారు. చాలా రోజుల వరకు ఆకలి దప్పికలతో ఉంటారు. కష్టాలను భరిస్తారు, కాని వారు ఆధ్యాత్మిక పరివర్తనాన్ని ప్రదర్శించలేక పోతుంటారు. " అందుకే ఖుర్ఆన్ షరీఫ్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. " లన్ య్యనాలల్లాహ్ లుహుముహ్ వలా దిమాఉహ్ వలాకిన్ యనాలుహుత్తఖ్వా మిన్‌కుం (అల్ హజ్:38) అనగా అల్లాహ్ తాలాకు మీరు చేయునట్టి త్యాగాల మాంసము గాని, రక్తము గాని చేరదు. కేవలం నిష్టాపరతయే చేరుతుంది. నిజానికి అల్లాహ్ తాలా పొట్టును ఇష్టపడదు. అతడు కేవలం గింజను మాత్రమే ఇష్టపడతాడు. ఇక్కడ తలెత్తునట్టి ప్రశ్న ఏమిటనగా, ఒకవేళ మాంసం, రక్తము చేరకుండా కేవలం నిష్టాపరతయే చేరుతున్నచో మనం బలి ఇవ్వవలసిన అవసరం ఏమున్నది?. ఇలా నమాజ్‌లు మరియు ఉపవాసాలు ఆత్మపై ప్రభావాన్ని చూపుతున్నచో మరి బహిర్గతముగా చదవలసిన అవసరం ఏమున్నది?." మనస్సులోనే నమాజ్ మరియు దుఆలు చేయవచ్చును కదా?. ఏడ్వవచ్చును కదా?. ఏ విధముగానైతే పూర్వకాలపు మతాల వారి ప్రార్థనల విధానాలు ఉన్నాయో అదే విధముగా అల్లాహ్ తాలా ముందు ఫిర్యాదు చేసుకోవచ్చును కదా?. నిలబడడం, వంగిపోవడం, మోకరిల్లడం వంటి వాటి అవసరం ఎందుకు వచ్చింది?. " అందుకు సమాధానం ఏమిటనగా, వాస్తవం ఏమిటనగా ఎవరైతే శారీరకంగా శ్రమించరో వారి మనస్సు వారి మాట వినదు. వారిలో భక్తిభావనలు, విధేయతలు కలుగవు. ఇదే అసలు ఉద్దేశం. అదే విధముగా ఎవరైతే కేవలం శారీరక పరంగా శ్రమిస్తూనే ఉంటారో, వారి శ్రమలో ఆత్మను భాగస్వామ్యం చేసుకోరో వారు కూడ చాలా పెద్ద తప్పు చేస్తుంటారు. సాధువులు ఇలాంటి అభ్యాసాలే చేస్తుంటారు. " వారు శారీర పరమైన అభ్యాసాలు ఎన్నో చేస్తుంటారు కాని అందులో ఆత్మను భాగస్వామిని చేయరు. "శరీరానికి , ఆత్మకు అల్లాహ్ తాలా పరస్పరమైన ఒక అనుబంధాన్ని ఏర్పాటు చేశాడు. అందువలన శరీర ప్రభావం ఆత్మపై తప్పకుండా పడుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి కల్పితముగా ఏడ్వాలని అనుకున్నచో చివరికి అతనికి ఏడుపు వస్తుంది. అదే విధముగా ఎవరైన కావాలని నవ్వుటకు ప్రయత్నించినచో చివరికి అతనికి కూడ నవ్వు వస్తుందది. అదే విధముగా నమాజ్ ప్రభావం ఏ స్థాయిలో శరీరంపై పడుతుందో అనగా నిలబడడం, వంగిపోవడం వంటివి అదే విధముగా దాని ప్రభావం వెంటనే ఆత్మపై పడుతుంది. ఏ స్థాయి మేరకు శరీరంలో ఒక ప్రత్యేక స్థితి ఏర్పడుతుందో ఆ స్థాయి మేరకు అతని ఆత్మపై అది ప్రభావంను చూపుతుంది. " ఏ స్థాయి మేరకు విధేయత కల్గునో, భక్తి ఏర్పడునో ఆ స్థాయి మేరకు ఆత్మపై కూడ ప్రభావం చూపుతుంది. " నిజానికి అల్లాహ్ కేవలం మోకరిల్లుటను స్వీకరించదు. " ఒకవేళ సాష్టాంగం చేసినచో, ఆ సాష్టాంగంలో వినయం, విధేయత, భక్తి, శ్రద్ధలు లేనిచో, ఆత్మ అందుకు అనుగుణముగా సహకరించనిచో అల్లాహ్ తాలా అలాంటి సాష్టాంగములను స్వీకరించదు. " కాని సాష్టాంగంనకు ఆత్మతో ఒక అనుబంధం గలదు. అందుకే నమాజ్‌లో చివరి ఘట్టముగా సాష్టాంగమును విధించడం జరిగింది. మానవుడు ఎప్పుడైతే భక్తి శ్రద్ధలతో అంతిమ స్థాయికి చేరుకున్నచో అప్పుడు అతడు సాష్టాంగం చేయాలని భావించును. " ఇది స్వాభావిక స్థితి. అది ఉన్నతమైన భక్తి స్థితిని చూపదలచుకుంటుంది. వంగిపోతుంది, సాష్టాంగం చేస్తుంది. మరల ఇలా తెలిపారు. " జంతువులలో కూడ ఈ స్థితిని మనం చూడవచ్చును. తమ యజమానులను ప్రేమించే కుక్కలు కూడ వారిని చూడగానే వచ్చి వారి పాదాలపై తన తలను పెడుతుంది. తనకు ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను ఇలాంటి సాష్టాంగంతో బహిర్గతం చేస్తుంది. దీని ద్వారా కూడ శరీరానికి ఆత్మతో ఒక ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలుస్తుంది. అదే విధముగా ఆత్మ ప్రభావం కూడ శరీరంపై పడుతుంది. ఎప్పుడైతే ఆత్మ బాధపడుతుందో దాని ప్రభావం శరీరంపై బహిర్గతం కావడం ప్రారంభమవుతాయి. కన్నీరు, మరియు నిస్సహాయత కనిపిస్తుంటుంది. " శరీరం అలసిపోయినట్లుగా ఉంటుంది. ఒకవేళ ఆత్మకు ఏదైన బాధ కల్గినచో , మానవుని మనస్సులో ఏదైన బాధ ఉన్నచో శరీరం కూడ అలసిపోయినట్లుగా కనిపిస్తుంది. అతడు ఏమైపోతున్నాడో చూడుము అని ఇతరులు కూడ అతని స్థితిని గుర్తిస్తారు. అలాంటి వారు ఎలాంటి సమావేశాలలో కూర్చొనుటకు ఇష్టపడరు. ఒకవేళ కూర్చున్నచో ఏమైంది? అని ప్రజలు అడుగుతుంటారు. మరల ఇలా తెలిపారు. " ఒకవేళ శరీరానికి, ఆత్మకు ఎలాంటి అనుబంధమే లేకున్నచోమరి ఇలా ఎందుకు జరుగుతుంది?. రక్త ప్రసరణ చేయడం కూడ గుండె పనులలో ఒక పని. కాని ఇందులో సంశయం లేని విషయం ఏమిటనగా ఈ కర్త ప్రసరణ చేయు గుండె శరీరానికి ఒక ఇంజన్ లాంటింది. " రక్తం గుండె వలన ప్రసరిస్తుంది. అలా గుండె ఒక ఇంజన్ వలే పని చేస్తుంది. " గుండె కొట్టుకోవడం వలనే ఈపనులన్ని జరుగుతాయి. " గుండె పంపింగ్ చేయడం వలనే ఇవన్నియు జరుగుతాయి.

" మొత్తానికి శరీరము మరియు ఆత్మపరమైన రెండు పరంపరలు ఒకదానితో మరొకటి కలిసి పని చేస్తుంటాయి. " కొన్ని సార్లు గుండె ఉబ్బుతుంది, తగ్గుతుంది. ఉబ్బుతుంది, తగ్గుతుంది. ఆ విధముగానే శరీర వ్యవస్థను అది నడుపుతుంది. రక్త ప్రసరణ కూడ దాని వలనే కొనసాగుతుంది. అందుకే శారీరక మరియు ఆత్మపరమైన పరంపరలు ఆ విధముగానే కలిసి నడుస్తాయి అని అంటూ ఉంటారు. " ఆత్మ విధేయతకు గురైనప్పుడు ఆ విధేయత శరీరంలో కూడ జనిస్తుంది. అందుకే ఆత్మలో నిజమైన భక్తి శ్రద్ధలు కల్గినప్పుడు దాని ప్రభావం, సూచనలు శరీరంపై కూడ మనకు వాటికి అవే కనిపిస్తుంటాయి. ఆ విధముగా శరీరంపై ఒక ప్రత్యేకమైన ప్రభావం పడుతుంది. ఆత్మకూడ అందుకు ప్రభావితం చెందుతుంది. అందుకే ఇక్కడ ప్రధానమైన విషయం ఏమిటనగా అల్లాహ్ తాలా ముందు నమాజ్‌లో నిలబడిన మీ ద్వారా మీరు విధేయతను, సంకల్పభావాన్ని వ్యక్తపర్చుటకు ప్రయత్నించవలెను.

నిజానికి ఇది కపటమే అనబడినప్పటికి " అనగా మనస్సుకు ఇష్టం లేకున్నా


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఇష్టం చేసుకొని విధేయతను ప్రదర్శించడం బాహ్యాముగా కపటమును పోలి ఉండును. కాని అలా చేయాలి తప్పదు. " కాని అలా చేయడం వలన అది అలవాటుగా మారిపోతుంది. " అలవాటు అవుతుంది. అప్పుడు ఆత్మ మరియు శరీరం రెండు ఒకేసారిగా కలిసి పని చేయడం ప్రారంభిస్తాయి. మరల ఇలా తెలిపారు. " నిజానికి ఆత్మలో భక్తి శ్రద్ధలు, విధేయతలు జనిస్తుంటాయి. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 420-422, ఎడిషన్ 1984) ఎప్పుడైతే ఈ స్థితి ఏర్పడుతుందో అప్పటి నుండి మానవునికి నమాజ్‌లో ఒక ప్రత్యేకమైన అనుభూతి కల్గుతుంది. అప్పుడు అతడు కేవలం తన అవసరాల కొరకే దేవుని ముందు మోకరిల్లకుండా దేవునితో అనుబంధాన్ని, అభిమానంను ఏర్పర్చుకోవడం కోసం నమాజ్‌లను సల్పుతుంటాడు.

మరల ఈ ఆంశంను వివరిస్తూ ఇలా తెలిపారు: " మాకు నమాజ్‌యొక్క అనుభూతి లభించడం లేదని కొందరు అంటూ ఉంటారు. కాని అనుభూతి తమ ఆధీనంలో లేదనే విషయాన్ని వారు ఎరుగరు. అనుభూతి యొక్క ప్రామాణికం కూడ వేరు వేరుగా ఉంటుంది. ఒక్కొక్కసారి ఒక వ్యక్తి తీవ్ర ఇబ్బందికి గురైనట్లుగా కనిపిస్తుంది. కాని అతడు ఆ ఇబ్బందిని కూడ అనుభూతిగానే ఆస్వాదిస్తాడు. " వారు (అ) ఈ విషయాన్ని వివరిస్తున్న సమయంలో ట్రాన్సావాల్‌లో స్వాతంత్ర్యపు సమరం కొనసాగుతున్నది. మరల ఇలా తెలిపారు. "చూడండి! ట్రాన్సావాల్ లో యుద్ధం కొనసాగుతుంది. " దాని ఉదాహరణను ఇస్తూ ఇలా తెలిపారు. " ఆ యుద్ధం వలన ప్రాణాలు పోతాయి. మహిళలు వితంతువులు మారిపోతుంటారు, పిల్లలు అనాధులు అవుతుంటారు. కాని దేశభక్తి, దేశం పట్ల ఉన్న అభిమానం వారిలో ఒక అనుభూతిని కల్గిస్తుంది. ఆ అనుభూతి వారిని మరణపు అంచులకు తీసుకవెళ్ళుతుంది. " జాతి కొరకు వారు త్యాగాలు చేస్తుంటారు.

దేశభక్తి, దేశంపట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం వారిని సంతోషంగా మరణం వైపు తీసుకవెళ్ళుతుంది. మరోవైపు జాతి ప్రజలు వారి త్యాగాలను, వారి వీరత్వానికి గౌరవం ఇస్తుంది. నిజానికి చూసినచో జాతి లక్ష్యాలు సమానంగా ఉంటాయి." లక్ష్యం ఒకటిగానే ఉంటుంది. ఒక వర్గం త్యాగాలకు సిద్ధపడుతుండగా మరొక వర్గం వారిని ప్రోత్సహాపరుస్తుంది. వారిని గౌరవిస్తుంది. " వారి వీరత్వాన్ని ఎందుకు గౌరవిస్తుంటారు?. వారు పడిన బాధలు మరియు కష్టాల వలన." ఎందుకనగా వారు బాధలను , కష్టాలను అనుభవించారు. అందుకే వారిని గౌరవిస్తుంటారు. " వారి త్యాగాలు మరియు వీరత్వం వలన" వారిని గౌరవిస్తుంటారు. వారు స్వాతంత్ర్యమును సాధించడం కోసం బాధలను భరిస్తుంటారు.

"మొత్తానికి అన్ని రకాల అనుభూతులు, సుఖాలు కష్టాల తరువాతనే వస్తుంటాయి. అందుకే ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఈ సూత్రం ఉన్నది. ఇన్న మఅల్ ఉస్‌రి యుస్‌ర (అలం నష్రా:7) ఒకవేళ ఏదేని సుఖాని కంటే ముందు కష్టం లేనిచో ఆ సుఖం సుఖముగానే ఉండదు. ఈ విధముగానే చూసినచో ఎవరైత మాకు నమాజ్‌లలో అనుభూతి లభించడం లేదని అంటూ ఉంటారో వారు తమ ప్రార్ధనల కోసం ఎలాంటి దు:ఖాన్ని, కష్టాలను అనుభవిస్తున్నారో ఆత్మ విమర్శన చేసుకోవాలి. "

అనుభూతి లభించినప్పుడు అతడు ప్రార్ధనల కోసం ఏదైన కష్టాన్ని అనుభవించాడా? అని ముందుగా చూడండి!. " ఏ స్థాయి మేరకు కష్టాలను, దు:ఖాలను మానవుడు అనుభవిస్తాడో ఆ స్థాయి మేరకు తరువాత అతనికి అనుభూతి లభిస్తుంది. " మరల ఇలా తెలిపారు. "నా అర్థం మానవుడు తన స్వీయకృత అపరాదం వలన అనుభవించు ఆయా దు:ఖాలను గూర్చి, అనవసరంగా కొని తెచ్చుకొను సమస్యలను గూర్చి కాదు. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 422-423, ఎడిషన్ 1984) నా అర్థం ఏమిటనగా సమయం ప్రకారం నమాజ్‌యొక్క నిబంధనలను అన్నింటిని పాటిస్తూ సమయానుకూలంగా నమాజ్‌ను సల్పుటకు ప్రయత్నించడం అని అర్థం. నిద్రను కూడ త్యాగం చేయాలి. తమ వ్యాపారాలను త్యాగం చేయాలి. సమయానికి అనుకూలంగా నమాజ్‌ను చదువుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ భీతిని మనస్సులో కల్పించుకోవాలి.

కొందరు తమకు తాముగా ఏలాంటి కష్టాన్ని అనుభవించుటకు సిద్ధముగా ఉండరు, అనుభవించాలనే ఆలోచన కూడ వారికి ఉండదు. అలాంటి వారు ఇతరులకు దుఆలు చేయమని చెప్పి తమ సమస్యలను దూరం చేసుకోవాలని భావిస్తుంటారు. అలాంటి వారిని ప్రశ్నించినప్పుడు వారు చివరికి 5 పూటల నమాజ్‌లను కూడ క్రమంగా చదవడం లేదని తెలుస్తుంది. ఒకసారి ఒకరి కుమారుడు తన తండ్రి కోసం దుఆ చేయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక లేఖ వ్రాసాడు. ఆ దుఆ కూడ అతని వ్యక్తిగత అవసరాలకు చెందిన కాదు. అతని ధార్మిక స్థితిని గూర్చియే. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు. ముందుగా శ్రద్ధగా నీవు దుఆలు చేయుము. నీవే శ్రద్ధతో ముందుగా దుఆలు చేయుము. తండ్రి దుఆలు ఏ విధముగానైతే కుమారుడి కోసం స్వీకరించబడుతాయో, అదే విధముగా కుమారుడి దుఆలు కూడ తండ్రి కోసం స్వీకరించబడుతాయి. మరల ఇలా తెలిపారు. నీవు కూడ శ్రద్ధతో దుఆలు చేయుము. వారు (అ) ఆ వ్యక్తితో ఇలా అన్నారు. నీవు శ్రద్ధగా దుఆలు చేసినప్పుడు మేము చేయునట్టి దుఆలు కూడ ప్రభావాన్ని చూపుతాయి. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 187-188, ఎడిషన్ 1984) మీరు స్వయముగా దుఆలు చేసినప్పుడే మీ పక్షంలో మా దుఆలు కూడ స్వీకరించబడుతాయి. లేనిచో దుఆలు ప్రభావాన్ని చూపవు. కావున దుఆలు చేయువారు కేవలం ఇతరుల దుఆలపైనే ఆధారపడకుండా స్వయముగా కూడ దుఆలు చేసుకోవాలి.

ప్రార్ధనల విషయంలో అనుభూతిని పొందుటకు తగిన విధానాలను గూర్చి వివరిస్తూ వారు (అ) ఇలా తెలిపారు. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మానవుడు తన ప్రియమైన వస్తువులను నిజానికి అవి దేవుని దృష్టిలో అయిష్టమైనవిగా, దైవ సంకల్పానికి భిన్నముగా ఉన్నటువంటివాటిని త్యజించి, తనను తాను కష్టాలకు గురి చేసుకున్నప్పుడు, అలా కష్టాలను అనుభవించునట్టి శరీర ప్రభావం ఆత్మపై పడుతుంది." ఎలాంటి కష్టాలను అనుభవించాలి. ఇంతకు ముందు కూడ కష్టాలను అనుభవించాలని వచ్చింది కదా!. మరి ఎలాంటి కష్టాలను?. అల్లాహ్‌కు నచ్చని విషయాలను, అల్లాహ్ సంకల్పానికి భిన్నముగా ఉన్నటు వంటి వాటిని పూర్తిగా వదిలి వేయాలి. వాటిని వీడడం వలన కష్టం కల్గుతుందని తెలిసిన కూడ వదిలి వేయాలి. " ఇలాంటి కష్టాలను అనుభవించునట్టి శరీర ప్రభావం మాత్రమే ఆత్మపై పడుతుంది. అది కూడ దానితో ప్రభావితమైపోయి అది కూడ దానితో పాటుగా పరివర్తనం చెందుతుంది. చివరికి సంపూర్ణమైన విధేయతతో అల్లాహ్ తాలా యొక్క ఆస్థానంలో నిర్మొహమాటంగా మోకరిల్లుతుంది. " ఇలాంటి కష్టాలను అనుభవించినప్పుడు, అల్లాహ్ ప్రీతి కొరకు కొన్ని ఆంశాలను వదిలివేసినప్పుడు ఆత్మపై తప్పకుండా దాని ప్రభావం పడుతుంది. ఆత్మపై ప్రభావం చూపిన్పుడు నమాజ్‌లలోగాని, సాష్టాంగంలోగాని, అల్లాహ్ ముందు వంగినప్పుడు గాని ఆ ఆత్మ కూడ అల్లాహ్ ముందు సాష్టాంగం చేస్తుంది. "ప్రార్ధనలలో అనుభూతిని పొందు విధానం ఇది."

మరల ఇలా తెలిపారు. "మీరు చూసి ఉండవచ్చును. చాలా మంది తమ ప్రార్ధనలలో అనుభూతిని పొందడం కోసం కొన్ని పాటలు పాడుతుంటారు, సంగీత కార్యక్రమాలు చేపడుతారు. ఇవే వారి ప్రార్ధనలు. " కన్నులు మూసుకొని ఊహా ప్రపంచంలోకి వెళ్ళినచో దానినే ప్రార్ధనగా భావిస్తుంటారు. లేదా పాటలు విన్నచో దానినే వారు ప్రార్ధనగా భావిస్తుంటారు. మరల ఇలా తెలిపారు. " అలాంటి వాటిని చూసి మోసపోకుము. ఇవి మనస్సును రంజింప జేసినచో చేయవచ్చును. కాని మనస్సును మాత్రం వాటిలో ఏ ఒక్కటి రంజింప జేయలేవు. వాటి వలన మనస్సులో కృతజ్ఞత భావం, విధేయత దృక్పథాలకు నేర్పు కలుగదు. పైగా ప్రార్ధనల యొక్క వాస్తవికత కనుమరుగు అవుతుంది." మరల ఇలా తెలిపారు. " వీధి నాటకలలో కూడ ఒక వ్యక్తి అలాంటి అనుభూతిని పొందగలడు. అంతమాత్రమున అది ప్రార్ధనల అనుభూతి అనబడదు కదా?. ఇది చాలా సూక్ష్మమైన ఆంశం. ఈ ఆంశాన్ని ఇతర జాతుల వారు అర్థం చేసుకోలేరు. ఎందుకనగా వారు ప్రార్ధనల లక్ష్యాన్ని, మఖ్యోద్దేశాలను అర్థం చేసుకోలేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 423-424, ఎడిషన్ 1984)

హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి విధేయత, అల్లాహ్ ప్రీతి కొరకు తమను తాము కష్టాలకు గురి చేసుకోవడంను గూర్చి, అందుకు ప్రతిఫలముగా

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

అల్లాహ్ తాలా వ్యవహరించిన విధానంను గుర్చి తెల్పుచూ వారు (అ) ఇలా పేర్కొన్నారు: “ అల్లాహ్ తాలా యొక్క సామిప్యతను పొందునట్టి మార్గమేమనగా, అతని ముందు తమ సత్యతను నిరూపించుకోవాలి. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాతు వస్సలాం సామిప్యతను పొందడానికి ఇదే కారణం. ఈ విషయంనే ఈ విధముగా తెలిపాడు. వ ఇబ్రాహీమ అల్లజి వ ఫ్ఫా (నజమ్:38) ఇబ్రాహీం (అ) ఎంత గొప్ప ఇబ్రాహీం (అ) అనగా వారు తమ విధేయతను నిరూపించుకున్నారు. అల్లాహ్ తాలా పట్ల విధేయతను, సత్యతను, స్వచ్ఛతతను ప్రదర్శించుటకు ఒక మరణంను స్వీకరించవలసి ఉంటుంది. మానవుడు ఈ ప్రపంచం మరియు ఈ ప్రపంచపు భోగభాగ్యాలను, అష్టాశ్వర్యాలను వీడుటకు సిద్ధముగా ఉండనంత వరకు, అన్ని రకాల అవమానాలను, కష్టాలను, ఇబ్బందులను అల్లాహ్ కొరకు అనుభవించుటకు సిద్ధముగా ఉండనంత వరకు ఈ విశిష్టత జనించదు. ఏదేని చెట్టును గాని, రాయిని గాని పూజించడమే విగ్రహారాధన అనబడదు. నిజానికి అల్లాహ్ తాలా సామిప్యతను అడ్డుకొను ప్రతి ఒక్కటి, అతని కంటే ముందుగా ప్రాధాన్యతను ఇచ్చు ప్రతీది విగ్రహమే అనబడుతుంది. ఇలాంటి ఎన్నో విగ్రహాలను మానవుడు తన మనస్సులో నెలకొల్పుకున్నాడు. పైగా తాను ఈ విగ్రహాలను పూజిస్తున్నాడన్న విషయాన్ని కూడ గ్రహించలేక పోతున్నాడు. అందుకే మానవుడు అల్లాహ్‌కే అంకితమైపోనంత వరకు, అతని మార్గంలో అన్ని రకాల కష్టాలను అనుభవించుటకు సిద్ధముగా ఉండనంత వరకు అతనిలో సత్యత మరియు స్వచ్ఛతల లక్షణాలు రూపొందడం అనేది అసాధ్యం. ఇబ్రాహీం అలైహిస్సలాంకు లభించిన ఈ బిరుధు సాధారణముగానే లభించినదా?. లేదు. ఇబ్రాహీమ్మల్లజి వఫ్ఫా అనే పిలుపు తన కుమారుడిని సైతం అల్లాహ్ కొరకు బలిచ్చుటకు సిద్ధము చేసినప్పుడు మారుమ్రోగింది. అల్లాహ్ తాలా ఆచరణలను చూస్తాడు. ఆచరణలకే ప్రీతిపాత్రుడు అవుతాడు. కష్టపడినప్పుడే ఆచరణ సాధ్యమవుతుంది. కాని మానవుడు అల్లాహ్‌కొరకు కష్టాలను అనుభవించుటకు సిద్ధముగా ఉన్నప్పుడు, అల్లాహ్ తాలా అతనిని కష్టపెట్టాలని కూడ చూడదు. చూడండి! ఇబ్రాహీం అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశాన్ని పూర్తి చేయడం కోసం తన కుమారుడిని కూడ బలి ఇచ్చుటకు సిద్ధమైనాడు. అందుకోసం అన్ని రకాల ఏర్పాట్లను చేసుకున్నాడు. కాని అల్లాహ్ తాలా వారి కుమారుడిని కాపాడినాడు. స్వయముగా వారు కూడ అగ్నికి ఆహుతి చేయబడ్డారు కాని ఆ అగ్ని వారిని ఏమి చేయలేక పోయింది.

అల్లాహ్ మార్గంలో కష్టాలను అనుభవించుటకు సిద్ధముగా ఉన్నచో అల్లాహ్ తాలా స్వయముగా ఆయా కష్టాల నుండి కాపాడుతాడు. మన చేతిలో శరీరం మాత్రమే ఉన్నది, ఆత్మకాదు. ” మరల ఇలా తెలిపారు. “ మన చేతులలో శరీరం ఉన్నది కాని ఆత్మకాదు. కాని ఆత్మయొక్క అనుబంధం శరీరంతో ఉన్నదనుటలో కూడ ఎలాంటి సంశయం లేదు. అదే విధముగా శరీర పరమైన అంశాల ప్రభావం ఆత్మపై తప్పకుండా పడుతుంది. అందుకే శరీరం వలన ఆత్మపై ఎలాంటి ప్రభావం పడదు అని ఎన్నడు భావించకూడదు. మానవుడు చేపట్టునట్టి వ్యవహారాలన్ని ఆ రెండింటి కలయిలక వలనే వెలుగులోకి వస్తాయి. ” అనగా శరీరం మరియు ఆత్మల కలయికల వలనే. “శరీరం ఒక్కటే లేదా ఆత్మ ఒక్కటే ఎలాంటి సత్కార్యములు గాని దుష్కార్యములు గాని చేయదు. అందుకే ప్రళయదినమున ఈ రెండింటి కలయికల అనుబంధాన్ని కూడ పరిగణలోకి తీసుకోబడుతుంది. కొందరు ఈ ఆంతర్యమును అర్థం చేసుకోనందుకే ముసల్మానుల స్వర్గం శారీరకపరమైనదని ఆరోపణలు చేస్తుంటారు. నిజానికి ఆచరణలు చేయునప్పుడు శరీరం కూడ తోడుగా ఉన్నది. కావున ప్రతిఫలమును పొందునప్పుడు మరి శరీరం ఎందుకు వేరుగా ఉండాలి? అనే ఇంత చిన్న విషయాన్ని కూడ వారు అర్థం చేసుకోలేక పోతున్నారు. మొత్తానికి ఇస్లాం రెండు మార్గాలను అనగా ఒకటి ఎక్కువది, రెండవది తక్కువది వీడి కేవలం న్యాయబద్ధమైన మార్గంను ఎంచుకున్నది. మిగిలిన రెండు చాలా భయంకరమైన మార్గాలు, వాటి నుండి దూరంగా ఉండాలి. కేవలం శరీరాన్ని కష్టపెట్టడం వలన ఎలాంటి లాభం చేకూరదు. పూర్తి విశ్రాంతిని కల్పించినా కూడ ఎలాంటి ప్రయోజనం వెలువడదు. ” (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 429-430, ఎడిషన్ 1984) కేవలం కష్టపెట్టడం వలన శరీరానికి ఎలాంటి లాభం చేకూరదు. అదే విధముగా సు:ఖాన్ని పొందడం వలన కూడ ఎలాంటి లాభం చేకూరదు. అందుకే శరీరాన్ని, ఆత్మను రెండింటిని తప్పకుండా కలపాలి.

దుఆలు చేయు సందర్భములో కూడ కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అవి ఏ విధముగా వస్తాయి? ఎంత కాలం ఉంటాయి? అనే విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హజ్రత్ మూసా (అ) గారి జాతిని ఉదాహరణనిస్తూ ఇలా తెలిపారు. “ప్రతి పనికి ఒక నిర్ధిష్ట కాలం ఉంటుంది. సత్పుర్షులు ఆ కాలం కోసం ఎదురుచూస్తుంటారు. ఎవరైతే వేచి ఉండరో, క్షణ కాలంలోనే తాను ఆశించిన ప్రతిఫలం వెలువడాలని భావించువారు తొందరపరులు. అలాంటి వారు లక్ష్యసాధకులు కాలేరు. నా దృష్టిలో దుఆల సమయంలో ఆపదల రూపంలో మరికొన్ని ఆపదలు కూడ వచ్చిపడుతుంటాయి. ఇలా జరుగుతుంది కూడ.

ఫిర్ఔన్ నుండి బనీ ఇస్రాయీలను విడిపించుటకు హజ్రత్ మూసా అలైహిస్సలాం అవతరించిన సమయానికి, ఫిర్ఔన్ బనీ ఇస్రాయీలకు మధ్యాహ్నం వరకు ఇటుకలను పోయమని, ఆ తరువాత చీకటి పడువరకు తమ పనులు చేసుకొమ్మని పనిని అప్పగించాడు. ” మధ్యాహ్నం వారికి సెలువు దొరికేది. సగం రోజు వారు ఫిర్ఔన్‌కు పని చేసి పెట్టేవారు. “ కాని హజ్రత్ మూసా అలైహిస్సలాం వారిని విడిపించుటకు ప్రయత్నించినప్పుడు కొంత మంది దుష్టుల వలన బనీ ఇస్రాయీలీల పనిని పెంచడం జరిగింది. ” శిక్షగా అలా చేయడం జరిగింది. “ మధ్యాహ్నం వరకు ఇటుకలను పోయాలి, రాత్రి వరకు గడ్డిని కోసుకరావాలి అని పనిని అప్పగించారు. ” అది కూడ ఫిర్ఔన్ పనియే. తమ కోసం వారి వద్ద సమయమే ఉండేది కాదు. “ హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఈ ఆదేశం అందినప్పుడు, ఆ ఆదేశాన్ని బనీ ఇస్రాయీలకు వినిపించగా వారు చాలా కోపగించుకున్నారు.” వారి జాతి ప్రజలు “ఆపై ఇలా అన్నారు. ఓ మూసా! మేము కష్టపడుతున్నట్లుగా అల్లాహ్ కూడ నిన్ను కష్టపెట్టును అని అన్నారు. వారు మూసా అలైహిస్సలాంను ఇంకా శపించారు. అందుకు మూసా అలైహిస్సలాం వారితో మీరు సహనాన్ని పాటించండి అని అన్నారు. తౌరాత్‌లో ఈ ఘటనను గూర్చి విపులీకరించి పొందుపర్చబడినది. మూసా అలైహిస్సలాం వారిని ఎప్పుడు శాంతింప జేయుటకు ప్రయత్నించినా కూడ వారు ఇంకా కోపగించుకునేవారు. ” కోపాన్ని చూపించేవారు. “ చివరికి ఈజిప్ట్‌ను విడిచి వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ” అక్కడి నుండి ప్రస్థానం చేయాలని నిశ్చయించుకున్నారు. “ ఈ క్రమంలో వారు ఈజిప్ట్‌ల దుస్తువులు, వంట సామాగ్రిని కూడ వెంట తీసుకొని బయలుదేరినారు. ” వారికి ఇచ్చినటు వంటి సామాగ్రిని కూడ వెంట తీసుకొని బయలు దేరినారు. “హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి ప్రజలను వెంటబెట్టుకొని బయలు దేరగా ఫిర్ఔన్ తన సైన్యాన్ని తీసుకొని వారిని వెంబడించాడు. ఫిర్ఔన్ సైన్యం తమ సమీపంనకు రావడాన్ని గమనించిన బనీ ఇస్రాయీలీలు చాలా ఆందోళనకు గురైనారు. ఈ విషయమునే ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది. ఆ సమయంలో వారు అరుపులు అరిచారు. ఇన్నా లముద్‌రకూన (అష్షురా:62) ఓ మూసా! మనం పట్టుబడ్డాము. కాని మూసా అలైహిస్సలాం ప్రవక్తుత్వ దృష్టితో చూస్తున్నారు కావున వారికి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. కల్లా ఇన్న మ ఇఅ రబ్బి సయహ్‌దీని (అష్షురఅ: 63) అలా ఎన్నడు కాదు. నా దేవుడు నాకు తోడుగా ఉన్నాడు.

తౌరాత్‌లో ఈ విధముగా లిఖించబడి యున్నది. బనీ ఇస్రాయీలీలు ఇంకా ఇలా అన్నారు. ఈజిప్ట్‌లో సమాధులు లేవా?. ఈ ఆందోళన వారిలో కలగడానికి గల కారణం వారి వెనకాల ఫిర్ఔన్ సైన్యం, వారి ముందు నైలు నదీ ఉన్నది. ” వారు ఇలా అన్నారు. మనం ఈజిప్ట్‌లో ఉండేవారము, అక్కడే చనిపోయేవారము. కాని ఇప్పుడు చాలా పెద్ద సమస్య వచ్చి పడింది. ముందు నది ఉన్నది. వెనకాల సైన్యం ఉన్నది. మనందరిని ఆ సైన్యం హత్యచేసి రక్తపాతాన్ని సృష్టిస్తుంది. చాలా ఆందోళనలో ఉన్నారు. మరల ఇలా అన్నారు. “ వెనుకకు వెళ్ళి ప్రాణాలను

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ”** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

కాపాడుకోలేని పరిస్థితిని, ముందుకు వెళ్ళి ప్రాణాలను కాపాడుకోలేని పరిస్థితిని వారు చూస్తున్నారు. కాని అల్లాహ్ తాలా సర్వశక్తివంతుడు, సర్వాధికారి. నైలు నదీ లో నుండి వారికి మార్గం కనిపించింది. బనీ ఇస్రాయీలీలు అందరు చాలా సులువుగా నదీని దాటి ముందుకు వెళ్ళారు. కాని ఫిర్ఔన్ సైన్యం మాత్రం మునిగిపోయింది. ......... ఇది చాలా గొప్ప మహత్యం. అలాంటి పరిస్థితులలో అల్లాహ్ తాలా వారి కొరకు మార్గంను ఏర్పాటు చేశాడు. నిష్టాపరులతో ఇలానే జరుగుతుంది. ప్రతి సంక్లిష్ట సమయంలో " కష్టకాలంలో "వారికి మోక్షము మరియు మార్గము లభిస్తాయి. యజ్అల్ ల్లహు మఖ్రజన్ (అత్తలాఖ్:3) మొత్తానికి దుఆ మరియు దాని ఆమోదిత సమయపు మధ్య కాలంలో కొన్ని సార్లు సమస్యల మీద సమస్యలు వచ్చిపడుతాయి. అప్పుడప్పుడు నడ్డి విరుచునట్టి కష్టాలు కూడ వస్తుంటాయి. కాని నిశ్చల స్వభావం గలవారు, సత్పుర్షులు, ఆయా కష్టాలు, సమస్యలలో కూడ తమ సంరక్షకుడైన అల్లాహ్ అనుగ్రహపు సువాసనలను ఆస్వాదిస్తారు. దూరదృష్టితో చూస్తుంటారు. అనగా ఈ కష్టాల తరువాత సహాయం తప్పకుండా అందుతుంది అని.

ఇలాంటి కష్టాలు రావడంలోని ఆంతర్యమేమనగా దుఆలు చేయడానికి ఉత్సాహం పెరుగుతుంది. ఎందుకనగా ఎప్పుడైతే ఆందోళన, ఆలోచనలు పెరిగిపోతాయో అప్పుడే అంతే భయభక్తులు ఏర్పడుతాయి. ఈ స్థితి కూడ దుఆలు ఆమోదించబడు విధానాలలో ఒక విధానం. " భక్తి శ్రద్ధలు కల్గుతాయి, ఆసక్తి పెరుగుతుంది, దుఆల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుతుంది. ఇవన్నియు అల్లాహ్ తాలా దుఆలను స్వీకరిస్తాడు అనుటకు ఒక నిదర్శనం. " అందుకే ఎప్పుడు కూడ భయపడ కూడదు. అదే విధముగా అసహనంతో, అసంతృప్తితో ఎన్నడు కూడ తన అల్లాహ్‌పై నిరాశ చెందకూడదు. నా దుఆలు స్వీకరించబడవు అని ఎన్నడు భావించకూడదు. " మరల ఇలా తెలిపారు. " ఇలాంటి ఊహాగానాలు అల్లాహ్ తాలా దుఆలను స్వీకరించు వాడు అనే లక్షణాన్ని తిరస్కరించుటకు కారణమవుతుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 433-435, ఎడిషన్ 1984)

ఒకవేళ అల్లాహ్ తాలాకు వ్యతిరేకముగా ఇలా పరిస్థితి ఏర్పడినచో చివరికి వారు నాస్తికత్వం వైపు అడుగులు వేస్తుంటారు. నేటి రోజులలో ధర్మము మరియు అల్లాహ్ తాలా యొక్క వ్యతిరేకులు నేను ముందుగా తెల్పినట్లుగా ప్రజల హృదయాలలో మీ దేవుడు మీకు ఏమి ఇచ్చాడు, ధర్మం వలన ప్రయోజనం ఏమిటి?, ధర్మం ప్రజలను సోమరిపోతులను చేస్తుంది అనే చెడు ఆలోచనలను కల్పించి వారి శ్రద్ధను తప్పిస్తున్నారు. మతాలకు వ్యతిరేకముగా ఆలోచనలను వారి మనస్సులో పుట్టిస్తున్నారు. కావున ఇలాంటి పరిస్థితులలో ప్రతి అహ్మదీయుని బాధ్యత ఏమిటనగా, ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలాతో పటిష్టమైన అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలి. అవసరం ఉన్నప్పుడే లేదా అవకాశానికి అనుగుణముగా అనుబంధాన్ని ఏర్పర్చుకోకూడదు. తాత్కాలిక ప్రార్థనలు కాకూడదు. నిజానికి ప్రశాంత పరిస్థితులలో కూడ, సౌకర్యవంతమైన స్థితులలో కూడ అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవాలి. తమ ప్రార్థనలను కాపాడుకోవాలి. దుఆలపై నమ్మకాన్ని పెంచుకోవాలి. ఇదే ఒక అహ్మదీయుని బాధ్యత. ఇదే బైఅత్ హక్కును నెరవేర్చినట్లు అనబడుతుంది.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " మన జమాఅత్ సభ్యుల కొరకు అత్యవసరమైన అంశం ఏమిటనగా వారు తమ విశ్వాసాన్ని పెంచుకోవాలి. దేవుని పట్ల ఖచ్చితమైన నమ్మకాన్ని, అవగాహనను పెంచుకోవాలి. సత్కార్యములలో అలసత్వం, బద్ధకం ఉండకూడదు. ఎందుకనగా ఒకవేళ అలసత్వం అలవర్చుకున్నచో వజూ చేసుకోవడం కూడ కష్టతరము అవుతుంది. తహజ్జుద్ చదవడం దూర విషయం. " తహజ్జుద్‌కు మేల్కొనడం ప్రక్కన పెట్టినచో, రోజువారి నమాజ్‌ల కోసం వజూ చేసుకోవడం కూడ కష్టతరమే అవుతుంది. మరల ఇలా తెలిపారు. "ఒకవేళ సత్కార్యములు చేయుటకు శక్తి సామర్థ్యములు లేనిచో, సత్కార్యములలో ముందుకు వెళ్ళాలి అనే ఉత్సాహం లేనిచో " సత్కార్యములలో ముందుకు దూసుకవెళ్ళాలి అనే ఉత్సాహం ఒకవేళ మీలో లేనిచో "మాతో అనుబంధాన్ని పెంచుకోవడం అప్రయోజనమే అవుతుంది."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 439, ఎడిషన్ 1984)

కావున చాలా చింతనతో మనము మన అనుబంధాన్ని అల్లాహ్ తాలాతో పెంచుకొనుటకు ప్రయత్నించాలి. ఎప్పుడైతే నిజమైన అనుబంధాన్ని మనం పెంచుకుంటామో అప్పుడు మనం దుఆల ఆమోదిత దృశ్యాలను చూడగలము. అల్లాహ్ తాలా మన అందరికి ఇందుకు అనుగ్రహంను కల్పించుగాకా!

ఈ రోజులలో ప్రత్యేకించి పాకిస్తాన్ అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అక్కడి అహ్మదీయులను గతంలో కంటే ఎక్కువగా బాధించుటకు ప్రయత్నిస్తున్నారు. అదే విధముగా దీవులలో ఉన్న అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. అయా ప్రాంతలలో కూడ వ్యతిరేకత ప్రారంభమవుతుంది. సమస్యలను సృష్టిస్తున్నారు. అదే విధముగా ఇతర ప్రాంతాలలో ఉన్నటు వంటి అహ్మదీయుల కష్టాలు కూడ దూరం కావాలని, అన్ని ప్రాంతాలలో ఉన్న అహ్మదీయులందరు సురక్షితముగా ఉండాలని, అన్ని రకాల సమస్యల నుండి కాపాడబడాలని, శత్రువులు వినాశనం కావాలని దుఆలు చేయండి.

సమాప్తం.

---

(2వ పేజి తరువాత)

వంద సంవత్సరాల తరువాత, రెండు వందల సంవత్సరాల తరువాత, మూడు వందల సంవత్సరాల తరువాత. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిహ్నమును ఎందుకు ఆశించారు? వారి కాలంలోనే ఎందుకు ఆ కుమారుడు జన్మించాలి? ఎందుకు ఆ చిహ్నము పూర్తి కావాలి? అనే విషయాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వారసులలో సుమారు మూడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత ముస్లేహ్ మౌవూద్ జన్మింతురని కొందరు అభిప్రాయ పడుచున్నారు. ఇక్కడ కూడ వారసుల ప్రస్తావన గలదు. వారసులలో ముడూ నాలుగు వందల సంవత్సరాల తరువాత అవతరించును. ప్రస్థుత కాలంలో వారు అవతరించరు. కాని ఇలాంటి వారు దేవునికి ఎందుకు భయపడరో అర్థం కావడం లేదు. వారు భవిష్యవాణి పదములను ఎందుకు చూడడం లేదు, ఎందుకు అర్థం చేసుకోవడం లేదు. చిహ్నములను ప్రదర్శించు శక్తిని ఇస్లాం కోల్పోయిందని ఒక వైపు ఇస్లాంపై ఆరోపణలు చేస్తున్నారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాస్తున్నారు. ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఈ క్రమంలోనే పండిత్ లేఖ్రామ్ ఆరోపణలు చేస్తున్నాడు, ఇస్లాం స్వచ్ఛమైనదే అయినచో చిహ్నములు ప్రదర్శించాలని ఇందర్‌మన్ ఆరోపణలు చేస్తున్నాడు. అందుకు వారు (అ) దైవ సన్నిధిలో మోకరిల్లుచూ, ఓ అల్లాహ్! చిహ్నములు ప్రదర్శించుమని కోరువారికి ఇస్లాం పట్ల సదాభిప్రాయమును ఏర్పడుటకు నీవు చిహ్నములను ప్రదర్శించుము, మురాదబాద్‌కు చెందిన ఇందర్ మన్ వంటి వారికి ఇస్లాం పట్ల గౌరవాన్ని కల్గించుమని దుఆ చేసినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ సన్నిధిలో ఈ విధముగా చేసినప్పుడు అల్లాహ్ తఆలా వారికి నేటి నుండి మూడు వందల సంవత్సరాలు గడిచిన తరువాత మేము నీకు ఒక కుమారున్ని అనుగ్రహిస్తాము, అతడు ఇస్లాం సత్యతకు నిదర్శకుడగును అని శుభవార్తనిచ్చాడని ఆరోపితులు అనగా ఆరోపణలు చేయువారు మనకు తెలిపినచో ప్రపంచములోని ఏ వ్యక్తి అయినా దీనిని సరైనదిగా భావించునా? ఇది చాలా మూర్ఖత్వ మనబడును. ఇది ఎలా ఉన్నదనగా ఒక వ్యక్తి దాహంతో తల్లడిల్లిపోతుండగా, ఒక వ్యక్తి ఇంటికి వెళ్ళి, మిత్రుడా! నాకు చాలా దాహం వేస్తుంది, దేవుని పేరుపై నాకు కొన్ని మంచి నీళ్ళు ఇవ్వమ ని అడుగగా, ఆ ఇంటి యజమాని అతనితో నీవు భయపడకుము, నేను అమెరికాకు ఉత్తరము వ్రాసాను. అక్కడి నుండి ఈ సంవత్సరము చివరలో అతి ప్రీతికరమైన పానీయం వచ్చును. వచ్చే సంవత్సరము నేను దానిని నీకు ఇచ్చెదను అని సమాధాన మిచ్చునా? ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి మాటలు మాట్లాడ లేదు. ఏ పిచ్చి వాడు కూడ ఇలాంటి సమాధానమును అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు అంటగట్టడు. అలా ఇచ్చినచో ఇస్లాం యొక్క దేవుడు ప్రపంచానికి చిహ్నములను చూపించు శక్తిని కల్గి యున్నాడని ఇస్లాంను గూర్చి చేసిన వాగ్దానం అసత్యమైనది, నిరాధారమైనదని ఒక వేళ వారి వాగ్దానం నిజమైనదే అయినచో మాకు చిహ్నములు చూపమని పండిత్ లేఖ్రామ్, మున్షి ఇందర్‌మన్ మురాదాబాద్ మరియు ఖాదియాన్‌కు చెందిన హిందువులు కోరెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా సన్నిదిలో మోకరిల్లుతూ, ఓ అల్లాహ్! నీవు నీ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపుము, నీవు నీ సర్వశక్తివంతమైన, సామీప్యతతో కూడిన చిహ్నమును నాకు చూపుము అని నేను నిన్ను వేడుకుంటున్నానని విన్నవించుకొనిరి. అలాంటప్పుడు ఈ చిహ్నము అతి తక్కువ సమయంలో బహిర్గతము కావలెను. అది కూడ ఈ చిహ్నమును చూపించుమని కోరినవారు ప్రాణాలతో ఉన్నప్పుడు బహిర్గతం కావలెను. కావున అలానే జరిగింది. 1889వ సం॥ లో భవిష్యవాణి ప్రకారం నేను జన్మించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చిహ్నము కోరుకున్నవారు బ్రతికే ఉన్నారు.

సమాప్తం

## ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి పుర్వా పరాలు, ప్రాధాన్యత మరియు అర్థాలు.
### (హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి రచనల ఆధారముగా )

సయ్యద్ బషారత్ అహ్మద్, సదర్ మొహల్లా బాబుల్ అమన్ ఖాదియాన్ .

మహొన్నతుడైన అల్లాహ్ తాలా నేటి కాలంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇస్లాం మరియు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య నిదర్శనం కోసం అనుగ్రహించినటు వంటి సంకేతాలలో ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి ఒక గొప్ప సంకేతముగా చెప్పుకోవచ్చును. కావున ఈ భవిష్యవాణి యొక్క పూర్వ పరాలు ఏమిటి?. దానికి ఎంతటి ప్రాధాన్యత ఉన్నది?. ఎంత వైభవమైనది?. ఈ భవిష్యవాణి ఎవరి కోసం చేయబడింది?. వంటి అన్ని రకాల ప్రశ్నలకు సమాధానాలు మరియు వివరాలు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలలో ఉన్నాయి.

భవిష్యవాణి పూర్వపరాలు:

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దీయే మౌవూద్ అలైహిస్సలాం గారి అద్భుతమైన గ్రంథము " బరాహీనే అహ్మదియ్య" అందరి ముందుకు రాగానే ఒకవైపు ఇస్లాం ప్రపంచంలో ఆనందాలు వెల్లువిరుస్తుండగా, మరోవైపు ఇస్లాం వ్యతిరేకులలో ఒక అలజడి మొదలైంది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ గ్రంథములోనే ప్రపంచీకులను ఉద్దేశించి ఈ శుభవార్తను అందించారు. :

"అల్లాహ్ తాలా ఈ దీన దాసుడిని ఈ కాలంలో జన్మింపజేసి వందలాది ఆకాశ సంకేతాలను మరియు దైవకార్యములను మరియు దైవంపట్ల అవగాహనను, సత్యాలను అనుగ్రహించి, వందలాది విజ్ఞాన మరియు వివేక వంతమైన ఆధారాలకు చెందిన పరిజ్ఞానంను అందించి, ఖుర్ఆన్ యొక్క నిజమైన బోధనలను అన్ని దేశాలలో, అన్ని జాతుల వరకు విస్తరింపజేయించాలని, ఆచరింపజేయించాలని అదే విధముగా తమ సత్య నిదర్శనమును కూడ వారిపై పూర్తి చేయించాలని సంకల్పించాడు. "

(బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్, సంపుటి 1, పుట 596 అనుబంధపు అనుబంధము)

ఈ శుభవార్తను వారు(అ) కేవలం భారతదేశంలోనే విస్తరింపజేయకుండా లేఖల ద్వారా కూడ విదేశాలకు ఈ సందేశాన్ని చేరవేశారు. అంతేగాకా తమ శక్తి మేరకు, సాధ్యమైనంత వరకు ఇస్లాం వ్యతిరేకులపై ఆధిక్యతను చాటారు. అప్పటి నుండి ఇస్లాం యొక్క వాస్తవికత మరియు సత్యతకు చెందిన విషయాలు ప్రపంచపు నలువైపుల మారుమ్రోగసాగాయి. అదే విధముగా ప్రతి వ్యతిరేకున్ని ఆయా సజీవ సంకేతాలను చూడగలరని ఆహ్వానించారు. ఈ క్రమంలోనే అనగా 1885లో ఖాదియాన్‌కు చెందిన పండితులు మరియు ఇతర హైందవ మిత్రులకు చెందిన ఒక లేఖ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) సన్నిధికి చేరుకున్నది. అందులో వారు ఈ విధముగా కోరుకున్నారు. :

"మీరు లండన్ మరియు అమెరికా వరకు ఈ అంశాన్ని రిజిస్టర్‌చేసి లేఖ రూపంలో పంపిస్తున్నారు. అందులో మీరు సత్యాన్వేషకులు ఒక సంవత్సరం పాటు మా వద్దకు వచ్చి ఖాదియాన్‌లో మాతో పాటు ఉండండి. అల్లాహ్ తాలా అతని కోసం తన ఆస్థానం నుండి ఇస్లాం యొక్క సత్యతను నిరూపించుటకు తప్పకుండా ఒక సంకేతాన్ని చూపును. ఆ సంకేతం మానవ శక్తి అతీతమైనదై ఉండును అని వ్రాసారు. కావున మేము మీ పొరుగువారము, ప్రక్క ప్రాంతీయులం, లండన్, అమెరికా వారి కంటే ఎక్కువ అర్హులము. ...... కావున మేము భూమ్యాకాశములను తలక్రిందులు చేయునట్టి సంకేతాలను మేము కోరడం లేదు. సృష్టి ధర్మానికి భిన్నమైన సంకేతాలను కోరడం లేదు. కాని మానవ శక్తికి అతీతమైన సంకేతాన్ని కోరుతున్నాము. తద్వారా సత్యవంతుడైన, పవిత్రుడైన ఆ పరమేశ్వరుడు మీతో ఉన్న అనుబంధం కారణంగా, మీపై ఉన్న ప్రేమా, దయాల మూలంగా మీ దుఆలను స్వీకరించినట్లుగా, ఆ దుఆలను స్వీకరించుటకు ముందు అందుకు తగిన సమాచారాన్ని అందించినట్లుగా, లేదా మీకు తన ప్రత్యేకమైన గోప్యతలను తెల్పినట్లుగా, మరియు భవిష్యవాణి రూపంలో తన గోప్యవిషయాలను సువార్తల రూపంలో మీపై బహిర్గతం చేసినట్లు మరియు అనాధిగా అతడు తన మహొన్నతులకు, భక్తులకు, ప్రత్యేక దాసులకు, ప్రియమైన వారికి సహకరించినట్లుగా అతడు మీకు ఆశ్చర్యంను గొల్పువిధముగా సహకరించినట్లు, మీకు తోడుగా నిలిచినట్లుగా స్పష్టం కావలెను....... ఈ సంకేతాన్ని చూపించడానికి నిర్ణయిత సంవత్సరం 1 సెప్టెంబర్ 1885 నుండి ప్రారంభమై 30 సెప్టెంబర్ 1886తో ముగిసిపోవాలి. "

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 92)

ఈ లేఖ చివరిలో 10 మంది హైందవుల పేర్లు వ్రాయడం జరిగింది. ఈ లేఖ అందడంతోనే హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం వారికి ఈ విధముగా సమాధానం ఇచ్చారు:

" మీ లేఖ నాకు అందినది. అందులో మీరు ఆకాశ సంకేతాన్ని చూడడానికి ఆసక్తితో ఉన్నట్లుగా వ్రాసారు. ఈ లేఖ నిజానికి న్యాయబద్ధత, సత్యాన్వేషణపై ఆధారపడి యున్నది. 10 మందితో కూడిన సత్యాన్వేషకుల ఒక బృందం ఈ లేఖను వ్రాసింది. కావున అందరికి కృతజ్ఞతలు తెల్పుచూ వారి విన్నపాన్ని స్వీకరిస్తున్నాను. మీతో వాగ్దానం చేస్తున్నాను. ఒకవేళ మీరు మీ లేఖలో వ్రాసిన ఆ వాగ్దానానికి కట్టుబడి ఉన్నచో సర్వశక్తివంతుడైన అల్లాహ్ తాలా తప్పకుండా తన సహాయ సహకారాలతో ఒక సంవత్సర కాలంలో మానవ శక్తికి అతీతముగా ఒక గొప్ప సంకేతాన్ని ప్రదర్శించును. ఈ భవదీయుడు మీ న్యాయబద్ధమైనలేఖను చదివి చాలా హర్షంను వ్యక్తపరుస్తున్నాడు. "

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 95)

హజ్రత్ అఖ్దస్ (అ) గారి ఈ ప్రకటన ద్వారా స్పష్టముగా తెలియున దేమనగా, హుజూర్ (అ) ఆయా హైందవుల లేఖను చూసి వారు ఇస్లాం సత్యత కోసం నిదర్శనాన్ని కోరడంతో సంతోషించారు. కావున హుజూర్ అలైహిస్సలాం వారి విన్నపాన్ని తీసుకొని ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు దృష్టి కేంద్రీకరించారు. అతడి సహాయ సహకారాలకు చెందిన ఖచ్చితమైన వాగ్దానాల ద్వారా విషయాన్ని తెలుసుకొని నేటి కాలంలో ఇస్లాం సత్యతను గూర్చి ప్రకటన చేశారు. ఎంతో ఆవేదనతో, భక్తి శ్రద్ధలతో ఒక సంకేతం కోసం దుఆలు చేశారు. ఈ క్రమంలో వారు (అ) అన్ని రకాల ఆటంకాలనుండి దూరంగా ఉండడానికి, దుఆలలో ఏకాగ్రత, శ్రద్ధను కల్పించుకోవడానికి ఏకాంతంను అనుసరించాలని నిర్ణయించారు. ఈ లక్ష్యం కోసం తమ ఇంటిని, బంధువు మిత్రుల నుండి దూరంగా ఉంటూ హోషియార్ పూర్‌లో ఏతికాఫ్ పాటించారు. ఆ సమయంలో పూర్తి భక్తిశ్రద్ధలతో, నిష్ఠాపరతతో అల్లాహ్ తాలా సన్నిధిలో దుఆలు చేశారు. దయామయుడు, కరుణామయుడైన అల్లాహ్ హుజూర్ (అ) గారి ఆ ఆవేదనను మరియు ఇస్లాం సత్య నిదర్శన కోసం వారి ఆందోళనను చూసి వారికి ధైర్యాన్ని ఇచ్చారు. వారి దుఆలను ఆమోదించుతూ ముస్లేహ్ మౌవూద్ ను గూర్చి వైభోవోపేతమైన భవిష్యవాణిని అనుగ్రహించాడు.

ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిపై హైందవులలో మరియు ముసల్మానులలోని కొన్ని వర్గీయులు అభ్యంతరాన్ని వ్యక్తపరిచారు. కాని హుజూర్ అలైహిస్సలాం ప్రకటన ద్వారా లేఖల ద్వారా వారికి సమాధానాలు ఇచ్చారు. హజ్రత్ అఖ్దస్ (అ) గారి ఈ భవిష్యవాణి తరువాత ఒక బాలిక జన్మించింది. కావున వ్యతిరేకులు భవిష్యవాణిలో కుమారుడు జన్మిస్తాడని పేర్కొనడం జరిగింది. కాని ఇక్కడ కుమార్తే జన్మించింది అని హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం పై ఆరోపణలు చేయసాగారు. అన్నింటికి మించి ఇంట్లో కుమారుడు జన్మించడం ఒక సంకేతమేనా? అని అల్లరులు చేయడం ప్రారంభించారు. వివాహం జరిగిన తరువాత పిల్లల పుట్టడం సృష్టి ధర్మం వంటివి మాట్లాడేవారు. కాని భవిష్యవాణిని పరిశీలించి చూసినచో అందులో 9 సంవత్సరాల కాలంలో అల్లాహ్ తాలా ఒక వైభవోపేతమైన కుమారుడిని అనుగ్రహిస్తున్నట్లుగా తెల్పినట్లుగా తెలుస్తుంది. అంతేగాని ఆ కుమారుడు కాకుండా ఇతర కుమారుల జన్మించరు అని ఎక్కడ పేర్కొనలేదు. అనగా వాగ్దాత కుమారుడు కాకుండా మరెవ్వరు జన్మించరు అని ఎక్కడ పేర్కొనలేదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా వివాహం జరిగిన తరువాత పిల్లలు పుట్టడం సృష్టి ధర్మమే అయినప్పటికి, ఏ వ్యక్తి కూడ తనకు పుట్టబోయే సంతానంను గురించి సమయానికి ముందుగానే ఖచ్చితముగా వాగ్దానం చేయలేదు. ఇక్కడ కేవలం కుమారుడు జన్మిస్తాడు అనియే గాకుండా దైవ వాగ్దానపు ఖచ్చితమైన ప్రకటన కూడ చేయబడింది. ఒక విధముగా చెప్పదలచినచో వీరుడు, వైభవంతుడు, అనేక సుగుణాలను గలబాలుడు అని ప్రకటన కూడ చేయడం జరిగింది. హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి జీవనం తరువాత ఇస్లాం ధర్మమునకు ఎంతో గొప్ప సేవచేయు మరియు ఇస్లాంను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటకు వారే మూలమగుదురు.

ప్రథమ బషీర్ గారి జననం

హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి వివరణ:-

మొదటి కుమార్తే జన్మించిన తరువాత 7 ఆగష్టు 1887వ సం॥లో హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి ఇంట్లో ఒక కుమారుడు జన్మించాడు. ఆ కుమారుడికి బషీర్ అని నామకరణం చేయడం జరిగింది. రాజకుమారులు ప్రథమ బషీర్ గారు జన్మించుటకు ముందే వారు గర్భములో ఉండగానే హుజూర్ అలైహిస్సలాం 8 ఏప్రిల్ 1886 వ తేదిన తమ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని మరల ప్రకటించారు.

"జన్మించబోయే కుమారుడు ఆ వాగ్దాత కుమారుడా? కాదా? లేక ఈ 9 సంవత్సరాల మధ్యకాలంలోనే తరువాత జన్మిస్తాడా? అనే విషయం ఇంకా స్పష్టము కాలేదు."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 1, పుట 117)

మరల రాజకుమారులు ప్రథమ బషీర్ జన్మించిన సమయంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ భవిష్యవాణిలో వాగ్దానం చేయబడినది ఈ బాలుడేనా? అని అడిగిన ప్రశ్నకు హుజూర్ అలైహిస్సలాం ఇలా సమాధానం ఇచ్చారు:

" జన్మించిన బాలుడు 20 ఫిబ్రవరి 1886 నాటి ప్రకటనలో పేర్కొన్న ఆ వాగ్దాత బాలుడని నేను ఏ పత్రికలలో కూడ ప్రచురింప జేయలేదు."

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 1, పుట 306, క్రొత్త ముద్రణ, 2008, ఖాదియాన్)

## హజ్రత్ అఖ్దస్ (అ) గారి దృష్టిలో భవిష్యవాణి యొక్క ప్రాధాన్యత మరియు వైభవం.

ఆ మధ్య కాలంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా వాగ్దానాలు మరియు భవిష్యవాణులను ఆధారం చేసుకొని " సిరాజే మునీర్ " అనే ఒక సంచికను రచించాలని సంకల్పించుకున్నారు. అందులో భవిష్యవాణులే గాకుండా ఈ మధ్య కాలంలో జన్మించిన బాలుడి భవిష్యవాణిని గూర్చి ప్రస్తావించాలని భావించారు. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హుజూర్ అలైహిస్సలాం గారికి ఒక లేఖ వ్రాస్తూ వాగ్దాన కుమారుడిని గూర్చిన భవిష్యవాణిని ఈ గ్రంథములో పేర్కొనకూడదని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం సమాధానంను ఇస్తూ ఇలా వ్రాసారు:

" సలహాదారుడు మొదటి లేఖలోనే కుమారుడి భవిష్యవాణిని ఈ సంచికలో పేర్కొనడం సబబు కాదు అని వ్రాసాడు. కాని నేను ఇంతవరకు నీకు సమాధానం ఇవ్వకపోవడానికి కారణం అల్లాహ్ తాలా ఈ విషయంలో నా అభిప్రాయంతో నీ అభిప్రాయాన్ని ఏకీభవించలేదు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా నన్ను మాత్రం ఈ విషయంను ప్రకటించుమని, ప్రచురించుమని ఆదేశింశాడు. కావున అల్లాహ్ తాలా ఏ విధముగా నన్ను ఆదేశించాడో ఆ విధముగానే నేను తప్పకుండా చేయవలసి ఉంటుంది. అంతేగాని ప్రాపంచిక ప్రజలు ఏ విధముగా భావిస్తారు అనే విషయంతో నాకు పని లేదు. ప్రాపంచిక గౌరవమర్యాదలతో, అవమానాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు. వాటిని గూర్చి నేను పట్టించుకోను. వాటిని గూర్చి నేను ఆలోచించను కూడ. ఏ విషయాలను నేను ప్రచురించడం కోసం అవతరించానో వాటి పట్ల ప్రతి ఒక్కరు చెడు అభిప్రాయాన్ని కల్గియున్నారు. వారు ఈ కాలంలో వీటిని ఎంత అవమానంగా భావించిన కూడ రాబోయే కాలంలో వీటి నుండి తప్పకుండా ప్రయోజనాన్ని పొందుతారు అని నేను భావిస్తున్నాను."

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 1, పుట 304-305, నూతన ముద్రణ)

హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి ఈ దృఢ సంకల్పాన్ని, ఖచ్చితత్వంను చూసి, హుజూర్ (అ) ఈ భవిష్యవాణిని ప్రచురించకుండా ఉండలేరు అని గ్రహించి మౌల్వీ సాహెబ్ గారు మరొక లేఖను ఈ విధముగా వ్రాసారు: అందులో ఇలాంటి భవిష్యవాణి వలన ఇస్లాంకు ప్రయోజనం లభించడానికి బదులుగా ముసల్మానులకు అవమానం కల్గుతుంది అని వ్రాసాడు. అంతేగాకా మౌల్వీ సాహెబ్ ఆ అవమానం నుండి తనను తాను రక్షించుకోవడం కోసం ఈ సారి " సిరాజే మునీర్ ను ప్రచురించే ఆలోచనను ప్రస్తుతం వదిలి వేయండి" అని సలహా ఇచ్చాడు. అందుకు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం ఇలా సమాధానం ఇచ్చారు:

" సిరాజే మునీర్‌లో ఇలాంటి భవిష్యవాణులు ఉన్నందున ప్రస్తుతానికి సిరాజే మునీర్‌ను ప్రచురించడం వాయిదా వేయండి. ఎందుకనగా ఇలాంటి పుస్తకం ద్వారా ముసల్మానులకు చాలా అవమానం కల్గుతుంది అని మీరు వ్రాసారు. అందుకు నా సమాధానం ఏమిటనగా నిస్సందేహముగా సిరాజే మునీర్‌లో ఇలాంటి భవిష్యవాణులు ఉన్నాయి. ఒక విధముగా చెప్పదలచినచో అన్నింటికన్న గొప్ప భవిష్యవాణి కూడ ఇదే. కాని మీరు వ్రాసిన రెండవ వాక్యం అనగా ఇలాంటి భవిష్యవాణుల ద్వారా ముసల్మానులకు చాలా అవమానం కల్గుతుంది అని పేర్కొనడం సత్యవ్యతిరేకం అనబడుతుంది. మీ వాక్యము " ముసల్మానులు ఎక్కువగా అవమానించ బడడం, ముసల్మానుల ధనంను వృధాగా ఖర్చు చేయకూడదు అనే ఆలోచనతోనే " అని వ్రాసారు. మీ ఈ వాక్యము ద్వారా అనగా "కుమారుడు జన్మించినచో ముసల్మానులకు అవమానం కల్గుతుందని, సిరాజే మునీర్ గ్రంథ ప్రచురణతో ఆ అవమానం ఇంకా ఎక్కువ అవుతుందని వ్రాసావు. " కావున నేను ఈ సందర్భముగా తెల్పున దేమనగా ఒకవేళ భవిష్యవాణి యొక్క సత్యత బహిర్గతం కావడం వలన ముసల్మానులకు అవమానం జరుగుచున్నట్లైయితే ఇప్పటి వరకు జరిగిన అవమానం ముందు అది కొద్ది అవమానమే అనబడుతుంది."

(మక్తూబాతే అహ్మద్ సంపుటి 1, పుట 308-309, నూతన ప్రచురణ 2008 ఖాదియాన్)

మరల హుజూర్ అలైహిస్సలాం 22 మార్చి 1886 నాటి తమ ప్రకటనలో కొంత మంది ఆరోపణలు చేయువారికి సమాధానంను ఇస్తూ ఇలా వ్రాసారు.


" భవిష్యవాణి యొక్క భావాన్ని ఒకవేళ శ్రద్ధతో చూసినచో ఈ భవిష్యవాణి మానవ శక్తులకు అతీతమైనదని, ఇది దైవ సంకేతమనుటలో ఎలాంటి సంశయం లేదని ఒక అజ్ఞానుడు కూడ అర్థం చేసుకోగలడు. ఒకవేళ ఏదైన సంశయం ఉన్నచో ఈ భవిష్యవాణికి భిన్నముగా ఇలాంటి మరొక సంకేతాన్ని ప్రవేశపెట్టండి. ఇక్కడ కన్నులు తెరిచి చూడాలి. ఇది కేవలం ఒక భవిష్యవాణియే కాదు, ఇదొక వైభవోపేతమైన ఆకాశ సంకేతం. దీనిని కరుణామయుడైన అల్లాహ్ మన ప్రియమైన ప్రవక్త దయా మరియు కరుణా స్వభావులు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను మరియు వైభవాన్ని బహిర్గతం చేయడం కోసం ప్రకటించాడు. నిజానికి ఈ సంకేతం ఒక మృతున్ని సజీవునిగా మార్చడం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ గొప్పది, వైభవం గలది. ....... ఇక్కడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన, అతని ఉపకారాల వలన, దైవాంశ సంబోధితులైన హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభముల వలన ఈ భవదీయుని దుఆలను ఆమోదించి పరిశుద్ధమైన ఆత్మను పంపుతానని వాగ్దానం చేశాడు. తద్వారా ఆ ఆత్మ యొక్క అంతర్గత, బహిర్గతల శుభములను భూమండలం మొత్తం వ్యాపింపజేయును."


(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 114-115)

## ప్రథమ బషీర్ మరణం మరియు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి ప్రభావంతమైన ఉపన్యాసం.

దివి: 4 నవంబర్ 1888 వ తేదినా రాజకుమారులు ప్రథమ బషీర్ గారు అల్లాహ్ ఆకాంక్ష మేరకు అల్లాహ్ సన్నిధికే చేరుకున్నారు. అందుకు వ్యతిరేకుల వైపు నుండి ఒక తూఫాన్ చెలరిగింది. ఆ సమయంలో హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం అన్ని రకాల ఆరోపణలకు సమాధానం ఇస్తూ ఒక సంచికను "హఖ్ఖాని తఖ్రీర్ బర్ మోఖ వఫాతే బషీర్" (బషీర్ మరణంను ఉద్దేశించి సత్య ప్రసంగం)ను ప్రచురించారు. ఆ ఉపన్యాసాన్ని ఆకుపచ్చని రంగు కాగితంపై ప్రచురించడం వలన ఆ తరువాత కాలంలో "ఆకుపచ్చని ప్రకటన" అనే పేరుతో ప్రాచుర్యం పొందినది. ఆ ప్రకటనలో హజ్రత్ అఖ్దస్ (అ) ఇలా తెలిపారు.

" ఈ భవదీయుడు ఇప్పటి వరకు ప్రచురించిన ప్రకటనలన్నింటిలో ...... ఏ ఒక్కరు కూడ మరణించిన ఈ బాలుడే ముస్లేహ్ మౌవూద్ మరియు ఎక్కువ వయస్సును పొందు బాలుడు అని నేను పేర్కొన్నట్లుగా ఎక్కడకూడ ఒక్క పదాన్ని





చూపలేరు. "

(సబ్జ ఇష్తిహారాత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 2, పుట 448)

మరల వారు (అ) ఇలా తెలిపారు.

" ఇక్కడ కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒకవేళ మనం ఈ ఆలోచనలతో అనగా భవిష్యవాణి ప్రకారంగా కొన్ని ప్రత్యేక మహత్యములు ఈ మృతి చెందిన బాలుడి బహిర్గతం అయినప్పటికి, మరియు ఆ బాలుడి పేరు ముబష్షిర్ మరియు బషీర్, నూరుల్లాహ్, సయిబ్, చిరాఘ్‌దీన్ వంటి పేర్లు అతనికి సంపూర్ణముగా వర్తించినను, తేజస్సు స్వభావంను కల్గియున్నను ఈ విషయంను గూర్చి ఏదైన వివరణాత్మక ప్రకటనను ప్రచురించినచో మరియు ఆయా పేర్ల దృష్ట్యా ఈ బాలుడే బహుశా ముస్లేహ్ మౌవూద్ మరియు ఎక్కువ వయస్సును పొందుబాలుడు అని నేను వ్రాసినా కూడ దూరదృష్టి ఉన్న మేధావులకు నా ఈ ఊహజనక వాక్యములు అభ్యంతర కరముగా ఉండవు."

(సబ్జ్ ఇష్తిహారాత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 2, పుట 450-451)

ఈ సబ్జ్ ఇష్తిహార్‌లో హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా యొక్క దయానుగ్రహములకు చెందిన రెండు గొప్ప విధానాలను తెల్పినారు. హజ్రత్ అఖ్దస్ (అ) గారి ఈ రచన చాలా నిర్ణయాత్మకముగా ఉన్నది. హుజూర్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు.

"అల్లాహ్ తాలా యొక్క దయ అనుగ్రహించబడుటకు మరియు ఆధ్యాత్మిక శుభములు కురిపించుటకు రెండు గొప్ప మార్గాలున్నాయి.

(1) మొదటి మార్గమేమనగా, ఏదేని కష్టాన్ని, బాధను సమస్యను కల్పించి వాటిపై సహనంను పాటించువారిపై మన్ననల మరియు దయానుగ్రహాల ద్వారములను తెరుచును. ఈ విషయాన్నే తెల్పుచూ అల్లాహ్ తాలా స్వయముగా ఇలా అన్నాడు. వ బష్షిరి స్వాబిరీన్ అల్లజీన ఇజా అసాబతుహుం ముసీబతున్ ఖాలూ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఉలాయిక అలైహిం సలవాతున్ మ్మిన్ రబ్బిహిం వ రహ్మతున్ వ ఉలాయిక హుముల్ ముహ్‌తదూన్ (బఖ్రహ్: 155) అనగా మన సృష్టి ధర్మమేమనగా, మేము విశ్వాసులను రకరకాల సమస్యలకు గురి చేస్తుంటాము. అందుకు సహనంను పాటించువారిపై మా దయానుగ్రహాలను వర్షింపజేస్తాము. విజయపథమునకు చేర్చు మార్గములు వారి కొరకు తెరుచుకుంటాయి. ఇవి సహనం పాటించు వారికే.

(2)రెండవ మార్గమేమనగా, అవతారపురుషులను, ప్రవక్తలను, ఇమాంలను, దైవజనులను, ఖులఫాలను అవతరింపజేసి వారిని అనుసరించు, వారినుండి మార్గదర్శనంను పొందుతూ సన్మార్గంను అవలంబించుతూ, వారి ఆదర్శములకు అనుగుణముగా నడుచుకునే వారికి మోక్షమును ప్రసాదించును. కావున అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు ఈ భవదీయుని సంతానం ద్వారా ఈ రెండు మార్గములు బహిర్గతమవును. కావున మొదట మొదటి మార్గం దయానుగ్రహాలను పూర్తి చేయుటకు ప్రథమ బషీర్ ను పంపినాడు. తద్వారా బష్షిరి స్వాబిరీన్‌కు చెందిన సమాగ్రిని విశ్వాసుల కొరకు సిద్ధముచేసి తన మానవజీవితము యొక్క పరమార్థమును పూర్తి చేయును.

రెండవ రకమైన దయానుగ్రహములు వాటిని గూర్చి నేను ఇప్పుడే తెలిపాను. దానిని పూర్తి చేయడం కోసం అల్లాహ్ తాలా రెండవ బషీర్‌ను పంపును. ప్రథమ బషీర్ మరణానికి ముందు 10 జులై 1888నాటి ప్రకటనలో అతని కోసం భవిష్యవాణి కూడ చేయడమైనది. అంతేగాకా అల్లాహ్ తాలా ఈ భవదీయుడిపై మరొక బషీర్ నీకు అనుగ్రహించబడును అని, అతని పేరు మహ్మూద్ అని, అతడు తన కర్తవ్యముల దృష్ట్యా వీరుడు అవుతాడని యఖ్లుఖు అల్లాహు మా యషాఅ అని బహిర్గతం చేశాడు."

(సబ్జ్ ఇష్తిహార్ రూహానీ ఖజాయిన్ సంపుటి 2, పుట 461-463, అనుబంధం)

ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిని అర్థంచేసుకోవడానికి ఈ సబ్జ్ ఇష్తిహార్ ఒక తాళం చెవి లాంటిది. ఈ సబ్జ్ ఇష్తిహార్‌లో అల్లాహ్ తాలా యొక్క రెండు దయానుగ్రహాలను ప్రస్తావించి హుజూర్ (అ) ఈ భవదీయుడి సంతానం ద్వారా ఈ రెండు మార్గాలు పూర్తి చేయాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు అని తెలపడంను చూసినచో ముస్లేహ్ మౌవూద్ ఉనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రక్తం పంచుకపుట్టిన సంతానం నుండే వెలుగులోకి వచ్చును గాని రాబోవు కాలంలో వచ్చు ఆధ్యాత్మిక సంతానం ద్వారా కాదని తెలుస్తుంది. అంతేగాకా రాబోవు బషీర్‌ను గూర్చి కూడ హుజూర్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు. అతడు అవతారుల, ప్రవక్తల, ఇమాం, దైవజనుల, ఖులఫాల స్థాయిని కల్గియుండును. ఇప్పుడు అవతారులు మరియు ప్రవక్తల స్థాయిలో స్వయముగా హజ్రత్ అఖ్దస్ (అ) ఉన్నారు. కావున ఆ వాగ్దాత కుమారుడు ఇమాంల లేదా దైవజనుల, ఖులఫాల స్థాయిలో ఉండవలసినది. వారి అనుసరణనే హుజూర్ అలైహిస్సలాం మోక్షమార్గముగా, సన్మార్గములో నడవడంగా పేర్కొన్నారు.

భవిష్యవాణికి అర్హులు:-

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో అనేక చోట్ల తమ శుభప్రదమైన కుమారుడిని గూర్చి ప్రస్తావించారు. ప్రతి కుమారుడు, ప్రతి కుమార్తే జన్మించడానికి ముందు వారి జననంను గూర్చి రచన లేదా ప్రకటనను ఆధారముగా పేర్కొన్నారు. కాని ఆకుపచ్చని ప్రకటనలో ఏ కుమారుడిని గూర్చి ప్రస్తావించారో అందుకు అర్హులు మాత్రం ఎల్లప్పుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారే అని నిర్ధారించారు. అందుకు నిదర్శనముగా ఈ క్రింది ఆధారాలను పేర్కొన్నారు.

హుజూర్ అలైహిస్సలాం తమ రచన " సిరాజే మునీర్" లో తమ స్వచ్ఛమైన భవిష్యవాణులను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు.

నా కుమారుడు మహ్మూద్ జననం గూర్చినేను 5వ భవిష్యవాణి చేశాను. ఆ కుమారుడి పేరు మహ్మూద్ అని నామకరణం చేయబడును. ఈ భవిష్యవాణిని ప్రచురించడం కోసం ఆకుపచ్చని పత్రాలను ఎంచుకొని ప్రచురించడం జరిగింది. నేటి అవి అందుబాటులో ఉన్నాయి. వేలాది మందిలో వాటిని పంచిపెట్టడం జరిగింది. కావున ఆ కుమారుడు నిర్ణయిత సమయంలోనే జన్మించాడు. ఇప్పుడు ఆ కుమారుడిని 9 సంవత్సరాలు. "

(సిరాజే మునీర్ , రూహానీ ఖజాయిన్ సంపుటి 12, పుట 36)

సిరాజేమునీర్ రచనలోని అనుబంధంలో హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. " ఆకుపచ్చని ప్రకటనలో స్పష్టమైన అక్షరాలలో ఎలాంటి ఆలస్యం లేకుండా కుమారుడు జన్మించును అని వాగ్దానం గలదు. కావున మహ్మూద్ జన్మించాడు. ఇది ఎంతో గొప్పది, వైభవంతమైన భవిష్యవాణి. ఒకవేళ దైవభీతి యున్నచో పవిత్ర మనస్సుతో ఆలోచించి చూడుము."

తమ మరొక రచన " అంజామే ఆథమ్" లో హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" మరొక సంకేతమేమనగా, నేడు మన ముందు ఉన్నటువంటి ఈ ముగ్గురు కుమారులలో ప్రతి ఒక్కరి జననం కంటే ముందే వారు జన్మిస్తారని సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడైన మహ్మూద్ జననం ను గూర్చి ఆకుపచ్చని ప్రకటనలో ఎంతో స్పష్టముగా మహ్మూద్ పేరుతో భవిష్యవాణి గలదు. ఈ అంశంను ప్రథమ కుమారుడి మరణంను గూర్చి ప్రచురించడం జరిగింది. ఇది ఒక సంచిక రూపంలో ఎన్నో పుటలతో కూడిన ప్రకటనను ఆకుపచ్చని పుటలలో ప్రచురించడం జరిగింది. బషీర్ అనే మధ్య కుమారుడిని గూర్చిన సువార్త తెలుపు రంగు ప్రకటనలో గలదు. ఆ ప్రకటనను ఆకుపచ్చ ప్రకటనను ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత ప్రకటించడం జరిగింది. అందరి కంటే చిన్న కుమారుడు షరీఫ్‌ను గూర్చి వారి జననం ను గూర్చి గల భవిష్యవాణిని జియాఉల్ హఖ్ మరియు అన్వారుల్ ఉలూమ్‌లో కూడ పొందుపర్చడం జరిగింది. "

(జమీమా అంజామే ఆథమ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 11, పుట 299)

అదే విధముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన " సిర్రుల్ ఖిలాఫా" లో ఇలా తెలిపారు.

అనువాదం: నేను మీ ముందు ఒక ఆశ్చర్యకరమైన మరియు విచిత్రమైన ఘటనను నిజాన్ని ప్రస్తావించుతున్నాను. నాకు ఒక పసి కుమారుడు ఉన్నాడు. అతని పేరు బషీర్. అల్లాహ్ తాలా అతడికి పాలు త్రాగు వయస్సులోనే మరణాన్ని ప్రసాదించాడు. .... అప్పుడు అల్లాహ్ తాలా నాకు దైవవాణి ద్వారా ఇలా తెలిపాడు. మేము అతనిని ఒక ఉపకారిగా మీ వద్దకు పంపిస్తున్నాను. అదే విధముగా ఆ బాలుడి తల్లి కూడ దైవస్వప్నంలో బషీర్ వచ్చినట్లుగా చూసింది. ఆ బాలుదు ఇలా అన్నాడు. నేను మీతో చాలా అభిమానంతో కలుస్తాను. మిమ్ములను వీడి నేను త్వరగా వెళ్ళను. ఈ దైవవాణి మరియు దైవ స్వప్నం తరువాత అల్లాహ్ తాలా నాకు రెండవ కుమారుడిని అనుగ్రహించాడు. అప్పుడు నేను ఇతడు ఆ బషీర్‌యే అని అర్థం చేసుకున్నాను. దేవుడు సత్య సమాచారాన్నే తెల్పుతాడు. ఈ క్రమంలోనే నేను ఆ బాలుడికి బషీర్ అని నామకరణం చేశాను. నాకు అతని శరీరంలో ప్రథమ బషీర్ యొక్క రూపు రేఖలు కూడ కనిపించాయి. మొత్తానికి అల్లాహ్ తాలా యొక్క సాంప్రదాయం దైవస్వప్నం ద్వారా నిరూపించబడింది. అనగా అతడు ఇద్దరు దాసులకు ఒకే పేరుతో మమేకం చేయగలడు. "

(సిర్రుల్ ఖిలాఫా, రూహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 381)

ఆకుపచ్చని ప్రకటనను ఆధారం చేసుకొని తమ కుమారుడైన హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారి జననంను గూర్చి ప్రస్తావించుతూ హుజూర్ అఖ్దస్ అలైహిస్సలాం తమ గ్రంథం " తర్యాఖుల్ ఖులూబ్" లో ఈ విధముగా తెలిపారు.

" ప్రాణాలతో ఉన్నవారిలో నా మొదటి కుమారుడు మరియు మహ్మూద్ అనే పేరు గల కుమారుడు ఇంకా జన్మించక ముందే నాకు దైవస్వప్నం ద్వార అతడు జన్మించును అని తెల్పడం జరిగింది. నేను మస్జిద్ గోడలపై అతని పేరు మహ్మూద్ అని లిఖించబడడాన్ని కూడ చూశాను. అప్పుడు నేను ఆ భవిష్యవాణిని ప్రచురించడం కోసం ఆకుపచ్చని పత్రాలలో ఆ ప్రకటనను ప్రచురింప జేశాను. దాని ప్రచురణ తేది 01 డిసంబర్ 1888."

(తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 214)

తర్యాఖుల్ ఖులూబ్‌లోనే మరల హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" నా కుమారుడైన మహ్మూద్ జననంను గూర్చి నేను 10 జులై 1888న ఒక ప్రకటనను మరియు 01 డిసంబర్ 1888న రెండవ ప్రకటనను ఆకుపచ్చని రంగు పత్రాలలో చేయబడిన భవిష్యవాణిని ప్రచురించడం జరిగింది. ఆ ఆకుపచ్చని ప్రకటనలో జన్మించబోయే కుమారుడికి మహ్మూద్ అని నామకరణం చేయబడును అని కూడ లిఖించబడింది. ఈ ప్రకటనను మహ్మూద్ జన్మించుటకు ముందే లక్షలాది ప్రజల వరకు పంచిపెట్టడం జరిగింది. కావున నేటిని మన వ్యతిరేకుల ఇళ్ళలో కూడ వందలాది సంఖ్యలో ఆ ఆకుప్పని ప్రకటన మనకు కనిపిస్తుంది. అదే విధముగా 10 జులై 1888నాటి ప్రకటన కూడ ప్రతి ఒక్కరి ఇంటిలో మనకు దొరుకుతుంది. ఈ భవిష్యవాణి యొక్క ప్రాముఖ్యత ప్రకటన రూపంలో సంపూర్ణ స్థాయి వరకు చేరుకున్నది. ముసల్మానులు, క్రైస్తవులు మరియు హైందవులలో ఏ వర్గం వారు కూడ ఈ ప్రకటన గూర్చి తెలియని వారే లేరు. అప్పుడు అల్లాహ్ తాలా దయానుగ్రహాలతో 12 జనవరి 1889న అనగా 9 జమాదుల్ అవ్వల్ 1306న సోమవారం మహ్మూద్ జన్మించాడు."

(తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 219)

తమ అతిమధురమైన గ్రంథము హఖీఖతుల్ వహీలో కూడ హుజూర్ అలైహిస్సలాం ఆకుపచ్చ ప్రకటనకు అర్థాలను తెల్పుచూ హుజూర్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు.

" నా ప్రథమ కుమారుడు మృతి చెందినప్పుడు అజ్ఞాన మౌల్వీలు, వారి మిత్రులు, మరియు క్రైస్తవులు మరియు హైందవులు ఆ కుమారుడి మరణం పట్ల చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిజానికి వారికి 20 ఫిబ్రవరి 1886లో చేసిన భవిష్యవాణిలో కొంత మంది కుమారులు మృతి చెందుతారు అని పేర్కొనబడింది అని కూడ పదే పదే వారికి నచ్చజెప్పాను. కావున ఎవరో ఒక కుమారుడు పాలు త్రాగు వయస్సులోనే తప్ప మృతి చెందవలసి యుండెను. అయినా కూడ వారు ఆరోపణలు చేయడం మాత్రం మానుకోలేదు. అప్పుడు అల్లాహ్ తాలా నాకు మరొక కుమారుడు జన్మించును అని శుభవార్తను అందించాడు. కావున నేను ప్రచురింపజేసిన ఆకుపచ్చని ప్రకటనలోని 7వ పుటలో ఆ రెండవ కుమారుడు జన్మించు విషయంను గూర్చి ఈ శుభవార్త ఉన్నది. రెండవ బషీర్ అనుగ్రహించబడును. అతని రెండవ పేరు మహ్మూద్ అవును. అతడు ఇప్పటి వరకు అనగా 1 సెప్టెంబర్ 1888 వరకు జన్మించలేదు. కాని అల్లాహ్ తాలా వాగ్దానాల ప్రకారంగాతమ నిర్ణయిత సమయంలో తప్పకుండా జన్మించును. భూమ్యాకాశములు తప్పిపోవును కాని అతని వాగ్దానాలు తప్పిపోవడం అసాధ్యం. ఇది ఆకుపచ్చని ప్రకటనలోని 7వ పుటలోని అంశం. దాని ప్రకారమే జనవరి 1889లో ఆ కుమారుడు జన్మించాడు. ఆ కుమారుడికి మహ్మూద్ అని నామకరణం చేయడమైనది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేటి జీవించే ఉన్నాడు. ప్రస్తుతం అతనికి 17 సంవత్సరాలు. "

(హఖీఖతుల్ వహి, రుహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 373-374)

హఖీఖతుల్ వహి గ్రంథములోనే హుజూర్ అలైహిస్సలాం 34 వ సంకేతముగా ఆకుపచ్చ ప్రకటనను ఆధారం చేసుకొని హజ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారి జననంను గూర్చి ఈ విధముగా ప్రస్తావించారు.

"నేను ఒక ఆకుపచ్చ ప్రకటనలో వేలాది మంది అనుయాయులు మరియు వ్యతిరేకుల కోసం ఒక భవిష్యవాణిని ప్రచురించాను. ప్రథమ కుమారుడు మృతి చెంది 70 రోజులు పూర్తి కాకముందే ఈ రెండవ కుమారుడు జన్మించాడు. అతనికి మహ్మూద్ అని నామకరణం చేయడమైనది. "

(హఖీఖతుల్ వహి, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 227)

ప్రారంభములోనే ఒక విషయాన్ని ప్రస్తావించాము. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆకుపచ్చ ప్రకటన పత్రంలో అల్లాహ్ తాలా యొక్క రెండు రకాల దయానుగ్రహాలను ప్రస్తావించారు. మొదటి రకానికి క్రీ॥శే॥ ప్రథమ బషీర్‌ను ఆధారముగా నిలుపారు. మరల దేవుని రెండవ రకపు దయానుగ్రహానికి (అనగా అవతారులు, ప్రవక్తలు, ఇమాంలు, దైవజనులు, ఖలిఫాలు) రెండవ కుమారుడు బషీర్ అనుగ్రహించబడుతాడు అని తెల్పడం జరిగింది. ఆ రెండవ కుమారుడికి మహ్మూద్ అని నామకరణం చేశారు. మరల ఇక్కడ స్పష్టమైన విషయం ఏమిటనగా, హుజూర్ అలైహిస్సలాం తమ ఒకే కుమారుడికి బషీర్ మరియు మహ్మూద్ అని నామకరణం చేశారు. మరే కుమారుడికి కూడ మహ్మూద్ అని నామకరణం చేయలేదు. కావున ఆకుపచ్చప్రకటనలోని ఆ బషీర్ మరిము మహ్మూద్‌నే హుజూర్ అలైహిస్సలాం దృఢసంకల్పంగల వారుగా పేర్కొన్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వాగ్ధాత కుమారుడిని గూర్చియే మరికొన్ని చోట్ల ప్రస్తావించుతూ ఉదా॥ హుజూర్ అలైహిస్సలాం తమ గ్రంథము " ఆయినా కమాలాతే ఇస్లాం" లో ఈ ముస్లేహ్ మౌవూద్ కు చెందిన భవిష్యవాణిని ప్రస్తావించుతూ దాని అనుబంధములో ఈ విధముగా వ్రాసారు:

" మసీహ్ మౌవూద్ అవతరించినప్పుడు వారు వివాహం చేసుకుంటారు, వారికి సంతానం కల్గుతుంది అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందే తెల్పినారు. ఇందులో ఈ విషయాన్ని గూర్చి కూడ అనగా ఆ మసీహ్ మౌవూద్ కు ఒక సంస్కారవంతుడైన కుమారుడు జన్మించును. అతడు తన తండ్రిని పోలి ఉండును. తన తండ్రికి భిన్నముగా ఏదియును చేయడు, పైగా అతడు అల్లాహ్ తాలా యొక్క గౌరవనీయ దాసులలో పరిగణించబడును అనే సంకేతం గలదు. ఇందులోని ఆంతర్యమేమనగా, అల్లాహ్ తాలా ప్రవక్తలకు మరియు దైవజనులకు ఎప్పుడు సంతానంను గూర్చి వారసులను గూర్చి, ఎప్పుడైతే కేవలం సంస్కార వంతులైన కుమారులను వారసులుగా అనుగ్రహించాలని సంకల్పించు కున్నప్పుడే అందుకు తగిన శుభవార్తను అందజేస్తాడు. మరల ఈ (వాగ్ధాత కుమారుడి) శుభవార్తను నాకు ఎన్నో సంవత్సరాల క్రితమే అనగా నా వాగ్దానం (మసీహ్ మరియు మహ్దీ) కంటే చాలా ముందుగా. అందించాడు. "

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 578, అనుబంధం)

మరల హుజూర్ అలైహిస్సలాం తమ గ్రంథం " ఏజాజుల్ మసీహ్" లో ఈ విధముగా తెలిపారు:

అనువాదం: మేము (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయినా తరువాత కూడ ప్రళయ దినము వరకు మరి ఎలాంటి మసీహ్ అవతరించడు. మరెవ్వరు కూడ ఆకాశం నుండి క్రిందికి దిగి రారు. మరెవ్వరు కూడ గుహలో నుండి బయటికి రారు. ఆం నా సంరక్షకుడి వాక్యములో ముందు నుండే ప్రస్తావించబడినట్లుగా ఆ వాగ్ధాత కుమారుడు మాత్రమే వచ్చును.

(ఏజాజుల్ మసీహ్ , రూహానీ ఖజాయిన్ సంపుటి 18, పుట 73)

పై పుటకు చెందిన అనుబంధములోనే హుజూర్ అలైహిస్సలాం మరల ఫయతజవ్వజు వ యూలదులహు కు చెందిన హదీస్‌ను ఆధారముగా పేర్కొన్నారు.

హుజూర్ అలైహిస్సలాం గారి వాగ్ధాత కుమారుడికి చెందిన భవిష్యవాణికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్ ఫయతజవ్వజు వ యూలదులహును జోడించడాన్ని చూసినచో ఆ కుమారుడు తమ రక్తం పంచుకొని జన్మిస్తాడని నిరూపిత మవుతుంది. అంతేగాని ఏదేని కాలంలో ఆధ్యాత్మిక పరంగా ఏ కుమారుడైన జన్మించునని ప్రస్తావించినచో ఈ భవిష్యవాణికి ఆ హదీస్‌ను జోడించ వలసిన అవసరమే ఉండేది కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" అల్లాహ్ తాలా నాకు అందించిన శుభవార్త ఏమిటనగా, నేను నీ జమాఅత్ కొరకు నీ సంతానంలో నుండి ఒక వ్యక్తిని ఎన్నుకుంటాను. అతనికి నా సామిప్యంను, దైవవాణిని సత్కరిస్తాను. అతని ద్వారా సత్యం వ్యాపిస్తుంది. అనేకులు సత్యాన్ని స్వీకరిస్తారు. కావున ఆ రోజుల కోసం ఎదురు చూడండి. అతని సమయంలో ప్రతీది గుర్తించబడుతుంది అనే విషయాన్ని తెలుసుకోండి. సమయాని కంటే ముందుగా అతడు ఒక సాధారణ మానవునిగా కనిపించవచ్చును. లేదా కొంత మందికి ఉన్నటు వంటి మోసపూరిత ఆలోచనల వలన అభ్యంతర కరముగా కూడ అనిపించవచ్చును. ఒక సంపూర్ణ మానవుడిగా పరివర్తనం చెందు వారుకూడ గర్భంలో ముందుగా ఒక మాంసం ముద్దలాగానే ఉంటారు. "

(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 306 అనుబంధం)

ఆకుపచ్చ ప్రకటనలో హుజూర్ అలైహిస్సలాం ఈ రెండవ బషీర్ మరియు మహ్మూద్‌ను " అవతారుల, ప్రవక్తల, ఇమాంల, దైవజనుల, ఖులఫాల" దయానుగ్రహాలకు వారసుడిగా నిర్ధారించినట్లుగానే అల్ వసియ్యత్ సంచికలో కూడ ఈ విషయాన్ని ప్రస్తావించుతూ " నేను దేవుని ఒక సంపూర్ణ శక్తిని. నా తరువాత మరికొందరు వ్యక్తులు వెలుగులోకి వస్తారు, వారు రెండవ శక్తిగా నిలుస్తారు." అని తెలిపారు. ఆ రెండవ శక్తికి చెందిన ప్రతిరూపాలలో తమ ఆ వాగ్దాత కుమారుడిని కూడ పరిగణించారు. కావున ఆ భవిష్యవాణుల ప్రకారమే ఆ ద్వితీయ శక్తికి ప్రతిరూపాలుగా మొదట హజ్రత్ హకీం మౌలానా నూరొద్దీన్ సాహెబ్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు గారు మృతి చెందిన తరువాత అల్లాహ్ తాలా హజ్రత్ అఖ్దస్ (అ) గారి సంతానం నుండి అట్టి వాగ్దాత కుమారుడిని అనగా ద్వితీయ బషీర్‌ను ద్వితీయ శక్తికి ద్వితీయ ప్రతిరూపంగా ఎన్నుకున్నాడు. అదే విధముగా హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం తెల్పినట్లుగా " ప్రతీది అతని కాలంలో గుర్తించబడుతుంది" కూడ తరువాత కాలంలో మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారే ముస్లేహ్ మౌవూద్ అని, అల్లాహ్ తాలా ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో పేర్కొనబడిన చిహ్నాలన్నియు ఒక్కొక్కటిగా అన్ని కూడ హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఉనికిలో పూర్తిగావించ బడ్డాయి నిరూపితమైనాయి.

1906లో హజ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ అల్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఒక వ్యవహారంలో లాహోర్‌కు వెళ్ళారు. ఆ సందర్భములో మున్షి మహ్‌బూబ్ ఆలం " పేసా " పత్రిక సంపాదకులు సాహెబ్జాదహ్ గారి లాహోర్ రాకను గూర్చి వ్యంగంగా వ్రాస్తూ ఇలా ప్రచురించాడు. " పెద్ద కుమారుడు ఒక గౌరవ కుటుంబానికి చెందినవారు. కాని అతడు మిడిల్ స్కూల్‌యే ఫేల్ అయినట్లుగా తెలిసింది. ఒకవేళ మిర్జా గారి తరువాత ఈ కుమారుడే వారి ఆస్థానానికి వారసులైనచో మతప్రాతిపదికతను చాలా బాగుగా నడిపిస్తాడు. " (అధారం అల్ హకమ్, 17 జులై 1906, పుట 2, కాలం 4)

పేసా పత్రికలోని ఈ వార్తకు సమాధానంను ఆ సమయంలోనే అల్ హకమ్ పత్రిక సంపాదకులు షేక్ యాకూబ్ అలీ ఇర్ఫాన్ రజియల్లాహ్ అన్‌హు గారు తమ పత్రికలో ఈ విధముగా ఇచ్చారు. కాని మరొక సమాధానం అల్లాహ్ తాలా వైపు నుండి కూడ ఇవ్వలసి యుండెను. ఎవరిని గూర్చి అయితే " ఒకవేళ మిర్జా గారి తరువాత ఈ కుమారుడు అట్టి ఆస్థానానికి వారసుడైనచో మతప్రాతిపదికలను బాగుగా నడిపించును" అని అన్నాడో ఆ బాలుడినే అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్ యొక్క రెండవ ఖలీఫాగా నిలబెట్టి వారి వలనే ఇతర జాతులన్ని శుభములు పొందాయని, వారి ద్వారనే ఇస్లాం యొక్క వైభవం మరియు అల్లాహ్ తాలా యొక్క వాక్యముల ఘనత ప్రజలలో బహిర్గతం అయినాయి అని, వారి లోని మసీహ్ ఆత్మ మరియు పరిశుద్ధాత్మ యొక్క శుభముల వలనే అనేకులు జబ్బుల నుండి స్వస్థత పొందారని, వారి మేధస్సు, విజ్ఞానం వలన ఒక ప్రపంచమే ప్రయోజనం పొందినదని, అనేక మంది ఖైదీ జీవితాలకు స్వాతంత్ర్యము చేకూరిందని ప్రపంచానికి చాటి చెప్పాడు. అంతేగాకా ఆ బాలుడే వ్యతిరేకుల, ఈర్ష్యపరుల, శాపనార్థుల, దుష్టుల, అల్లరి మూకాల ఆటంకాల ఎదురైనా కూడ వారు త్వరత్వరగా ఎదిగిపోయారు. భూమండలపు అంచుల వరకు వారు ప్రాచుర్యంను పొందారు. హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం గారి ఈ వాక్యము ఎంతో స్పష్టముగా పూర్తిగావించ బడింది.

"ఏ విషయాలను ప్రచురింపజేయుటకు నేను అవతరించానో వాటిని ప్రతి ఒక్కరు చెడు దృష్టితో చూస్తారు. వారికి ఈ కాలంలో అవి చాలా చులకనగా కనిపిస్తాయి. కాని రాబోవు కాలంలో అనేకులు వీటి ద్వారా చాలా ప్రయోజనాలను పొందుతారు అని నాకు తెలుసు."

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 1, పుట305, నూతన ఎడిషన్)

ఓ అల్లాహ్ యొక్క మహోన్నతడవైన మసీహ్ మరియు మహ్దీ! నీపై వేలాది కరుణలు, వెలాది సలాంలు వర్షించుగాకా!. మేము మీరు తెల్పిన చిహ్నాలకు అనుగుణముగా ఆ ముస్లేహ్ మౌవూద్‌ను గుర్తించాము, వారి ఉనికితో ముడిపడిన శుభములను లాభాలను పొందాము, మోక్షము మరియు విజయానికి చెందిన మార్గములను గూర్చిన విషయాలను తెలుసుకున్నాము.

సమాప్తం

(24వ పేజి తరువాత చదవండి)

ఆ తరువాత ఆ చిత్రం ఒక ప్రాణం ఉన్న మనిషిగా మారిపోయింది. నేను అతడిని ఒక దేవదూతగా భావించాను. ఆ దేవదూత నన్ను ఉద్దేశించి ఇలా అన్నాడు. అతడు నాతో నేను నీకు ఫాతిహా అధ్యాయపు విశ్లేషణలను నేర్పించనా? అని అడిగాడు. అందుకు నేను అవును నాకు తప్పకుండా నేర్పించండి అని అన్నాను. ఆ తరువాత ఆ దేవదూత నాకు ఫాతిహా అధ్యాయపు విశ్లేషణలను నేర్పించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలోనే అతడు నాకు ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ వరకు నేర్పించాడు. అక్కడి వరకు నేర్పించిన తరువాత అతడు నాతో మరల ఇలా అన్నాడు. ఇప్పటి వరకు వ్రాయబడిన తఫ్సీరులన్నియు ఈ సూక్తి వరకే వ్రాయబడ్డాయి. వీటి తదుపరి సూక్తులను ఇప్పటి వరకు ఎవరు కూడ వ్రాయలేదు. ఆ తరువాత మరల అతడు నేను నీకు వీటి తదుపరి సూక్తుల విశ్లేషణలను కూడ నేర్పించనా? అని అడిగాడు. అందుకు నేను అవును నేర్పించండి అని అన్నాను. అప్పుడు ఆ దేవదూత నాకు ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమా మరియు దాని తదుపరి సూక్తుల విశ్లేషణలను నేర్పించడం ప్రారంభించాడు. అతడు ముగించిన తరువాత నాకు మేలుకువ వచ్చింది. ఆ తరువాత గుర్తు చేసుకోగా నాకు ఆ విశ్లేషణలకు చెందిన ఒకటి రెండు విషయాలు మాత్రమే గుర్తున్నాయి. ఆ తరువాత మరల నేను నిద్రపోయాను. మరల మేల్కొని చూడగా నాకు ఆ ఒకటి రెండు విషయాలు కూడ గుర్తుకులేవు. అలా కొంత కాలం గడిచిన తరువాత ఒక సమావేశంలో నాకు ఆ అధ్యాయంపై మాట్లాడవలసి వచ్చింది. ఆ సమయంలో ఆ అధ్యాయమునకు చెందిన క్రొత్త క్రొత్త విషయాలు నా మదిలోకి రావడం మొదలు పెట్టాయి. దేవదూత తఫ్సీరు నేర్పించడంలోని అర్థం ఇదే అని నేను తెలుసుకున్నాను. కావున ఆ నాటి నుండి నేటి వరకు ఎప్పుడు ఈ అధ్యాయమును గూర్చిన క్రొత్త క్రొత్త విషయాలు నాకు నేర్పించబడేవి. వాటిలో వందలాది విషయాలను నేను అనేక రచనలలో, ఉపన్యాసాలలో ప్రస్తావించాను. అయినా కూడ ఆ ఖజానా ఖాళీ కాలేదు. "

(తఫ్సీరే కబీర్ ఫాతిహా అధ్యాయం పుట 6)

మరొక సందర్భములో వారు రజి ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా తన అనుగ్రహం వలన దేవదూతలను నాకు విద్యను నేర్పించడం కోసం పంపించాడు. ఇప్పటి వరకు ఏ మానవునికి నేర్పించని, ఆలోచనలకు అందని ఖుర్ఆన్ కరీం బోధనలను నాకు నేర్పించాడు. అల్లాహ్ తాలా నాకు నేర్పించిన ఆ బోధనలు ఆధ్యాత్మిక చెలిమను పోలి ఉండగా అవి నా యదలో నుండి వెలువడినట్లుగా ఉన్నాయి. ఇవి ఊహాగానాలు మరియు కల్పితాలు కావు. వాస్తవాలు. ఖచ్చితమైన నిజాలు. నేను ప్రపంచం మొత్తానికి చాలెంజ్ చేస్తున్నాను. ఈ ప్రపంచంలో ఎవరైన నాకు అల్లాహ్ తాలా ఖుర్ఆన్ విద్యను నేర్పిస్తున్నాడని ప్రకటన చేసినచో నేను అతనితో అనుక్షణం పోటి పడుటకు సిద్ధముగా ఉన్నాను. కాని నేడు ఈ ప్రపంచంలో నాకు తప్ప మరెవ్వరికి కూడ అల్లాహ్ తాలా వైపు నుండి ఖుర్ఆన్ విద్యను నేర్పించ బడడం లేదు అని కూడ నాకు తెలుసు. "

(ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 3, పుట 138)

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీం యొక్క ఆధ్యాత్మిక విద్యను హుజూర్ రజికు నేర్పించాడు. కావున వారు రజి అహ్మదియ్య వ్యతిరేకులకు ఖుర్ఆన్ తఫ్సీర్‌ను గూర్చిన చాలెంజ్‌ను చేస్తూ ఇలా అన్నారు.

" రండి! ఎదురెదురుగా కూర్చొని ఖుర్ఆన్ కరీం యొక్క ఏదేని సూక్తిని లేదా విభాగాన్ని విశ్లేషించి వ్రాద్దాము. ఈ క్రమంలో అల్లాహ్ తాలా ఎవరిపై విజ్ఞానపు, వివేకంలతో కూడిన నదిని ప్రవహింపజేస్తాడో చూద్దాం. ఎవరికి అల్లాహ్ తాలా విజ్ఞానపు సముద్రాన్ని అనుగ్రహిస్తాడో చూద్దాం. నేను వారి దృష్టిలో అజ్ఞానుడను, తక్కువ విద్య గలవాడిని, బాలుడిని, అత్యుత్సాహంతో ఉన్నవాడిని, అనుభవరహితుడిని. మరి నాలాంటి వాడితో పోటి పడుట వారికి సులువే కదా!. అలాంటప్పుడు వారు శూరుల వలే మైదానంలోకి వచ్చి అల్లాహ్ తాలా గ్రంథం ద్వారా ఈ విషయంలో ఎందుకు తీర్మాణం చేయడం లేదు?. ఎందుకు నక్కలు, తోడెళ్ళ వలే నక్కి నక్కి దాడులు చేస్తున్నారు."

(జల్సా సాలాన ఉపన్యాసం, 1919, సేకరణ షేక్ రహ్మతుల్లాహ్ గారు ప్రచురణ 1934)

మొత్తానికి హుజూర్ రజి గారి సేవలు ప్రపంచపు చివరి రోజుల వరకు వారి విశిష్ట సేవల దృష్ట్యా ముసల్మానుల గుండెల్లో గౌరవనీయులుగా, ప్రతిష్టావంతులుగా నిలిచి ఉంటారు. ఎల్లప్పుడు హుజూర్ గారి కోసం ప్రతి అహ్మదీయుని మనస్సులో నుండి దుఆ వెలువడుతుంది.

సమాప్తం.

## శుద్ధి కార్యక్రమము ముస్లేహ్‌మౌవూద్ భవిష్యవాణితో దానికి ఉన్నటు వంటి ఒక ప్రత్యేక అనుబంధము.

**హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ రాబేహ్ రహ్మహుల్లాహ్ తఆలా**
**(ఫజులే ఉమర్ జీవిత చరిత్ర సంపుటి 2 నుండి సేకరణ)**

20వ శతాబ్దపు మధ్యకాలంలో కొంత మంది స్వచ్ఛమైన ముస్లిం మార్గదర్శకులకు మనస్సు చలించు సమాచారం అందినది. అదేమనగా నద్వతుల్ ఉలమా మరియు అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి కొంత మంది మల్కానా రాజపుత్‌లను హైందవ పండితులు "శుద్ధి" పేరుతో ఇస్లాం నుండి మార్పిడి చేస్తున్నారని తెలిసింది. మౌలాన షబ్లీ నూఉమానికి ఈ వార్త ఎంతటి ప్రకంకపాన్ని పుట్టించదనగా వారి బాధ మరియు కోపాన్ని నిస్సందేహముగా ఈ పదాలలో వెల్లబుచ్చారు.

" నేను ఇక్కడి నుండి బయలుదేరుతున్నప్పుడు నా పరిస్థితి ఎలా ఉన్నదనగా , అందుకు అక్కడ కూర్చున్న నద్వా విద్యార్థులే సాక్ష్యంగా ఉన్నారు. నేను ఆ సమయంలో ఆ నద్వా విద్యార్థులను తట్టని తిట్లే లేవు. ఓ సిగ్గులేని జనులారా! ఓ దురదృష్ట వంతులారా! మునిగి చనిపోండి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నద్వాకు నిప్పు అంటించండి. ఆలీఘడ్‌ను కూడ విసిరి వేయండి. ఈ పదాలనే నేను ఆ రోజు కూడ పలికాను. నేడు కూడ పలుకుచున్నాను".

(హయాతే షబ్లీ, పుట 557-558)

ఈ పరిస్థితుల నుండి పూర్తిగా బయటపడుటకు వారు ఏప్రిల్ 1912లో లక్నో ప్రాంతంలో భారతదేశానికి చెందిన ముస్లిం ప్రముఖుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశాడు. అల్లామా షబ్లీ జీవిత చరిత్రను రచించిన మౌలాన సయ్యద్ సులైమాన్ నద్వీ ఆ ఘట్టాన్ని ప్రస్తావించుతూ ఇలా పేర్కొన్నారు.

"ఇస్లాంను వ్యాప్తి చేయు కార్యక్రమమును అన్ని ముస్లిం వర్గాల వారు కలిసి కట్టుగా చేయాలని మౌలానా గారు భావించారు. అందుకే మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ (సాహెబ్) ప్రస్తుతం ఖాదియాన్‌లో ఖలీఫాగా ఉన్నారు. వారి మరియు ఖ్వాజా కమాలొద్దీన్ గార్లు పాల్గొనడాన్ని కూడ వ్యతిరేకించలేదు. కాని ఆ సమావేశాల మధ్యలోనే ఖాదియానీయులను ఎందుకు ఆహ్వానించారు? వారికి ప్రసంగించుటకు అనుమతిని ఎందుకు ఇచ్చారు? అని మౌలానపై ఆరోపణలు చేశారు. " (హయాతే షబ్లీ పుట 569)

దాని ప్రభావం మౌలానా షబ్లీపై ఈ విధముగా చూపింది.

"మౌలానా అనారోగ్యమునకు గురై, చెడు ఆలోచనలను వీడి మౌలానా అబ్దుస్సలాము గారిని మరియు సీరత్ ను తీసుకొని ముంబై బయలుదేరినారు. రెండు మూడు నెలలు దీర్ఘముగా ఆలోచించి జులై 1913లో నద్వాకు వీడ్కోలు పలికారు, బాధ్యతల నుండి తప్పుకున్నారు. ఫలితముగా పనులన్ని, ప్రణాళికలన్ని తలక్రిందులైనాయి. విఫలమైనాయి."

(హయాతే షబ్లీ పుట 573)

ఈ ఘటన తరువాత మల్కానా ప్రాంతంపు హైందవ పండితులు నిరంతరంగా ముసల్మానులను " శుద్ధి" పేరుతో హిందువులుగా మార్చుతున్నారు. కాని ముసల్మాను ఉలమాలు మాత్రం " ఖాదియానీయులను" ఇస్లామీయ జిహాద్‌లో పాల్గొనకుండా అడ్డుకొని ఒక గొప్ప విజయాన్ని సాధించామనే ఆనందంతో సంతృప్తితో తమ ఇళ్ళలో నిద్రపోతున్నారు. సమయం గడుస్తూ పోతుంది. చివరికి 1923లో భారతీయ ముసల్మానులపై ఆర్యాసమాజపు పండితులు తమ విజయపు ఢంఖను మ్రోగిస్తు విజయగీతం పాడుతున్న పరిస్థితులలో ఉదయించింది. అంతేగాకా ఇస్లాంకు బద్ధ శత్రువైన శ్రద్ధానంద్ ఎంతో గర్వముగా ఈ ప్రకటన చేయసాగాడు:

" ఆగ్రా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి రాజ్‌పూత్‌లను చాలా వేగంగా శుద్ధి చేస్తున్నాము. ఇప్పటి వరకు 40,300 ల మంది మల్కానా రాజ్‌పూత్‌లు, గుజ్జరులు, జాట్‌లు హిందుత్వంను స్వీకరించారు. .....ఇలాంటి వారు భారతదేశంలో అన్ని చోట్ల కనిపిస్తుంటారు. వీరు 50 నుండి 60 లక్షలకు తక్కువగాకుండా ఉంటారు. కావున ఒకవేళ హిందువులు వీరిని తమ వారిగా స్వీకరించు కార్యక్రమమును కొనసాగించినచో వీరి సంఖ్య కోటి వరకు కూడ చేరుతుందనడంలో ఏ మాత్రం ఆశ్చర్యం లేదు. "

((ప్రతాప్ పత్రికా, లాహోర్, 16 మార్చి 1923, పుట 4)

ఈ ప్రకటన తూర్పు నుండి పడమరల వరకు ఉన్నటు వంటి భారతదేశపు ముసల్మానులపై ఒక బాంబు పేలిన విధముగా భయాందోళనలకు గురి చేసింది. మనస్సు భయంతో, యదలు కపిస్తున్న విచిత్ర తరుణంలో ఉదయమైనది. హిందువులు కేవలం ఈ ప్రకటన వరకే పరిమితం కాలేదు. ఈ శుద్ధి కార్యక్రమమును పూర్తి భారత దేశంలో విస్తరింపజేయాలని శంఖాన్ని పూరించారు. దాని ఫలితముగా ముసల్మానులందరిలో ఒక అలజడి ప్రారంభమైనది. ముస్లిం పత్రికలు ఎంతో బాధతో, ఆందోళనతో తమ ఉలమాలు మరియు మార్గదర్శకులను మీరు మీ పరస్పర విభేదాలను వీడి ఇస్లాంకు సేవచేయడం కోసం ముందుకు రమ్మని, ఏ వర్గానికి ఎంత అవకాశం లభిస్తుందో అంతగా మల్కానా వారిని ఇస్లాం నుండి దూరం కాకుండా కాపాడుటకు ప్రయత్నించండి అని అభ్యర్థించసాగాయి. ఈ క్రమంలోనే అనేక ముస్లిం వర్గాలకు చెందిన వారు అనేక కార్యక్రమాలను చేపట్టినారు. లక్షలాది రూపాయాలను చందాలుగా సేకరించుటకు అన్నిచోట్ల అప్పీలు చేశారు. అంతేగాకుండా ప్రాణాలు త్యాగం చేయడానికి కూడ వీరులను పిలిపించారు. ఈ భయంకర మతమార్పిడిని అడ్డుకోవడానికి షియ్యా వర్గీయులు వేరొక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సమయంలో ఒక ప్రముఖ పత్రికా సంపాదకుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారిని పేరు పెట్టి ఓ ఇస్లాం పట్ల సానుభూతిని కల్గినట్లుగా వాగ్దానం చేయు ప్రజలారా! ఈ రోజు మీరెక్కడ ఉన్నారు?. నేడు ఇస్లాం కోసం త్యాగాలు చేయు మైదానం మిమ్ములను తనవైపు ఆహ్వానిస్తున్నది. ఈ రోజు మీరు మీ జమాఅత్ సభ్యులు మీ వాగ్దానాన్ని నిరూపించుకొనుటకు చక్కటి అవకాశం ఇది ఆహ్వానించారు. నిజానికి ఈ ఆహ్వానానికి ఒక రోజు ముందు అనగా 7 మార్చి 1923న హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు ఈ ఆంశంను గూర్చి జమాఅత్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే జమాఅత్ సభ్యులు అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉండాలని కూడ సూచించారు. ఈ మత మార్పిడిని అడ్డుకోవడానికి ముందు నుండే సిద్ధము చేసిన ఒక స్కీంను కూడ ఆ రోజున హుజూర్ అన్వర్ గారు పరిచయం చేశారు. కాని అమృతసర్‌కు చెందిన వకీల్ పత్రికా సంపాదకుడు ఇచ్చిన పిలుపుకు విశ్వాస పౌరుషాన్ని ప్రదర్శించుతూ హుజూర్ అన్వర్ గారు వెంటనే ఒక ప్రకటన రూపంలో 9 మార్చి 1923న అందుకు సమాధానంను ఇచ్చారు. ఆయా ప్రయత్నాల వలన కొంత మంది ముస్లింలకు ఈ కార్యంను ముందే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అంతేగాకా ఈ కార్యక్రమం కోసం భారతదేశపు ముసల్మానులను 20 లక్షల రూపాయల చందాను వసూలు చేయమని కూడ సూచించారు. మరల ఇలా తెలిపారు. ప్రతి వర్గం వారు తమ తమ భాగపు చందాను తామే వసూలు చేయాలని, తమ అవసరాలకు తామే ఖర్చు చేసుకోవాలని, అదే విధముగా ప్రతి వర్గం వారు తమ ఆధ్వర్యంలో వేరు వేరుగా సేవకుల బృందాలను ఏర్పాటు చేసి ఈ ఏకీకృత కార్యక్రమపు బాధ్యతలను నెరవేర్చుటకు సాగనంపాలని కూడ తెలిపారు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. సంఖ్యా పరంగా చూసినచో 20 లక్షల రూపాయలలో ఇతర ముసల్మానులకు భిన్నముగా చూసినచో అహ్మదియ్య జమాఅత్‌కు 160వ వంతు అనగా కేవలం 13000ల రూపాయలు జమా చేయవలసి ఉంటుంది. కాని పైగా పేర్కొనబడిన రెండు కార్యక్రమాలను దృష్టియందుంచుకొని చూసినచో త్యాగపరంగా జమాఅత్ భాగం ఇంకా తక్కువగా నిర్ణయించవలసి ఉంటుంది.

మొదటిది: జమాఅత్‌లో కోటీశ్వరులను ప్రక్కన పెట్టినచో లక్షాధికారులు కూడ ఎవరు లేరు. అందుకు భిన్నముగా చూసినచో ఇతర ముసల్మాను వర్గీయులలో అనేక మంది కోటీశ్వరులు మరియు లక్షాధికారులు ఉన్నారు.

రెండవది: గతంలోనే అహ్మదియ్య జమాఅత్ మహిళలు ఇస్లాంకు సేవలు అందించు క్రమంలోనే ఒక గొప్ప ప్రధాన బాధ్యతను స్వీకరించారు. అనగా మస్జిద్ బెర్లిన్ నిర్మాణం కోసం 50వేల రూపాయలను చెల్లించు వాగ్దానం చేశారు. ఆ సమయంలో వారు తమ వాగ్దానాన్ని పూర్తి చేయుటలో నిమగ్నమై ఉన్నారు.

పైన పేర్కొనబడిన రెండు కారణాల తరువాత కూడ హజ్రత్ ఇమాం జమాఅత్ అహ్మదియ్య గారు 13వేల రూపాయాలలో కొద్ది మేరకు తగ్గించుటకు బదులుగా, తమ జమాఅత్ యొక్క స్వచ్ఛత, త్యాగస్ఫూర్తి ప్రామాణికాన్ని ప్రదర్శించడం కోసం శుద్ధి కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం 50వేల రూపాయలను జమా చేయమని ప్రకటించారు. ఈ నగదును ఇస్లాం పక్షంలో శుద్ధి కార్యక్రమాన్ని

అడ్డుకోవడానికి ఖర్చుచేయబడును అని తెలిపారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారు మతమార్పిడిని అడ్డుకోవడానికి అహ్మదియ్యా జమాఅత్ వైపు నుండి 50వేల నగదును ఏ కాలంలో ప్రకటించారో ఆ కాలంను గూర్చిన కొన్ని సాధారణ పరిస్థితులను గూర్చి కూడ తెలుసుకోవడం వలన అట్టి వాగ్దానానికి ఉన్నటువంటి ప్రాధాన్యత కూడ మనకు తెలుస్తుంది. నేటి కాలపు దృష్ట్యా చూసినచో ఆ 50వేల రూపాయల నగదు ఒక సాధారణమైన నగదుగా చెప్పుకోవచ్చును. అహ్మదియ్యా జమాఅత్‌లో అనేకులు తామొక్కరే అంతకన్న ఎక్కువ నగదును ధార్మిక సేవ కొరకు చెల్లించగలరు. అలా చెల్లిస్తున్నారు కూడ. కాని నాటి పరిస్థితులను చూసినచో నాటికి నేటికి రూపాయి విలువ కూడ భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం ఉన్నది. పైగా నాడు జమాఅత్ యొక్క ఆర్థిక పరిస్థితులు కూడ సరిగా లేకుండెను. ఆదాయం చాలా తక్కువగా పరిమిత స్థాయిలో ఉండేది.

శుద్ధి కార్యక్రమము కంటే ఒక సంవత్సరం ముందు అనగా మార్చి 1922 నాటి సలహా మండలికి చెందిన నివేదికను చూసినచో ఈ సమస్య ఒక ఏజండాగా కూడ పరిశీలించబడిందని తెలుస్తుంది. అనగా అహ్మదియ్యా జమాఅత్ ఆర్థికపరంగా లోటు పాటుతో కొనసాగుతున్న తరుణంలో ఈ విపత్తును ఎలా ఎదుర్కొనాలి? అని చర్చించడం జరిగింది. అంజుమన్ యొక్క దీన స్థితి ఎలా ఉండేదనగా, సేవకులకు జీతాలు ఇవ్వడానికి కూడ నగదు ఉండేది కాదు. సేవకుల కొన్ని నెలల జీతాలు అంజుమన్‌పై అప్పుగా ఉండేది. అంజుమన్ యొక్క అప్పులు తగ్గిపోవడానికి బదులుగా రోజు రోజుకు అప్పు పెరిగిపోతూనే ఉన్నది. జమాఅత్ తన పేదరికం, నిస్సహాయతతో పోరాడుతూనే అంతర్జాతీయ్య స్థాయిలో ఇస్లాం విజయానికి పోరాడుతూనే ఉన్నది. జమాఅతు ఆర్థిక పరిస్థితులు అవసరాలను పూర్తిచేయడానికి బదులుగా అత్యవసరాలను కూడ పూర్తి చేయలేక పోతున్నాయి. అహ్మదియ్యా ముబల్లిఘ్‌లు ఎంతో దీనముగా జీవితాలను కొనసాగిస్తున్నారు. విదేశాలలో ఉన్న ముబల్లిఘ్‌లు అనారోగ్యమునకు గురైతే వారికి మందులు కొనడానికి కూడ డబ్బులు ఉండేవి కావు. అలాంటి ఆర్థిక సంక్లిష్ట పరిస్థితులలో జమాఅత్ అహ్మదియ్యా వార్షిక బడ్జెట్‌ను చాలా కష్టముగా తయారు చేయడం జరిగింది. అయినా కూడ జమాఅత్‌కు ఎన్ని క్లిష్ట సమస్యలను ఎదుర్కొవలసి వచ్చిందో దానిని తెల్పుచూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారు మజ్లిస్ షూరాఅలో ఈ విధముగా ప్రసంగించారు.

" మరొక కమిటీని సమావేశపర్చడం జరిగింది. ఆ కమిటి 3 నుండి 4 వేల లోటుకు చెందిన బడ్జెట్‌ను మరల నా ముందు ప్రవేశ పెట్టింది. అందులో నేను 30 వేల రూపాయలను తగ్గించాను. ఇంతగా తగ్గించినా కూడ, యువకుల పించన్‌లను కూడ చాలా వరకు తగ్గించాను. అంతకు మించి తగ్గించలేము. ఫలితముగా గతంలో బయట లభించే జీతం కన్న చాలా తక్కువ జీతం పనిచేయు వారికి చెల్లించడం జరుగుతుంది. ఇప్పుడు వారి జీతాలలో ఇంకా తగ్గింపు చేయడం జరిగింది. పేదవారిని కాపాడడం కోసం పెదవారికి చెల్లించే కరువు భత్యంను పూర్తిగా రద్దు చేయడానికి బదులుగా ఎవరికైతే 60 రూపాయల భత్యం చెల్లించేవారమో వారికి 15 శాతం తగ్గించడం జరిగింది. ఎవరికైతే 100 రూపాయాలు చెల్లించేవారమో వారికి 20 శాతం తగ్గించడం జరిగింది. వారు కూడ త్యాగాలు చేయాలని నేను వారికి సూచించగా అందుకు వారు కూడ చాలా సంతోషంతో అంగీకరించారు. ఇక్కడి వారికి తక్కువ జీతం లభిస్తుంది. కాని ప్రభుత్వం మాత్రం రెండింతలు, మూడింతల జీతాన్ని పెంచింది. అయినా కూడ మేము వారి జీతాన్ని ఇంకా తగ్గించాము. అలా తగ్గించడం వలన భారం తగ్గిందనుకున్నా కూడ ఇంకా చాలా నెలల జీతాలు చెల్లించడం మిగిలి పోయాయి. గతంలో మూడు నెలల జీతాలను చెల్లించవలసి యుండగా, నేడు అది 5 నెలల జీతాలకు చేరింది. ఇప్పుడు పరిస్థితి ఎంతగా దిగజారిందనగా వారందరు అప్పులు తీసుకున్నారు కావున దుకాణాలు కూడ నష్టాన్ని చవిచూశాయి. ఇకవైపు 5 నెలల జీతాలు చెల్లించాలి. మరోవైపు వ్యాపారం ద్వారా ఆదాయం రావడం లేదు. ... ఇక్కడి ప్రజలలో చాలా మంది చాలా రోజుల వరకు ఆకలిదప్పికలతో అల్లాడి పోతున్నారు. ఇప్పుడే ఒక వ్యక్తి నాతో ఇలా అన్నాడు. నా ముందు నుండి ఒక వ్యక్తి వెళుచున్నాడు. అతడు ఆకలితో ఉన్నాడు. నేను అతని రూపంతో అతని స్థితిని గుర్తించాను. నిజానికి కూడ అతడు చాలా రోజులుగా ఆకలితోనే ఉంటున్నాడు. అతనికి తినడానికి ఒకటి ఇవ్వగా అందులో నుండి సగాన్ని అతడు బాటసారికి ఇచ్చాడు. అదే విధముగా నేను మరొకరిని గూర్చి విన్నాను. అతని ఆకలి వలన అతడు స్పృహ తప్పిపడిపోయాడు. నేను అతనికి ఇంటి నుండి అన్నం పంపి అతనికి తినిపించి రమ్మని ఆ వ్యక్తికి తెలిపాను. నాకు తెలిసి ఇక్కడ ఆకలితో మరణించుటకు సిద్ధముగా ఉన్నారు కాని సేవను వదలుకోవడానికి సిద్ధముగా లేరు. కాని సేవచేయువారు ఆకలితో మరణించడం మన జమాఅత్‌కు ఇది మచ్చ కాదా?. మొత్తానికి చూసినచో ఆర్థిక పరంగా చాలా క్లిష్ట సమస్యలు వచ్చిపడ్డాయి. "

(మజ్లిష్ ముషావరత్ యొక్క నివేదికా, 1922, పుట 18-19)

ఇలాంటి పరిస్థితులలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారు అహ్మదియ్యా జమాఅత్ మహిళల ముందు బెర్లిన్ మస్జిద్ నిర్మాణంకు చెందిన స్కీంను ప్రవేశపెట్టారు. అంతేగాకా మనం మన ఆర్థిక కష్టాలను జమాఅత్ అవసరాల మధ్యలో అడ్డుగా రాకుండా చూసుకోవాలని వారు జమాఅత్ సభ్యులకు స్పష్టముగా తెలిపారు. అదే విధముగా ఇస్లాం సేవ చేయడం కోసం నేడు జర్మనీలో ఒక నూతన మరియు విశాలమైన మైదానం ఉన్నదని, అందుకు తగిన అవసరాలను తీర్చుటలో ఏ విధముగాను వెనుకడుగు వేయకూడదని కూడ తెలిపారు. ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ ప్రజలలో మానసిక పరంగా ఏర్పడిన పరిస్థితులను చూసినచో యూరప్‌కు చెందిన ఇతర దేశాల కంటే జర్మనీ ప్రజలే ఇస్లాంను స్వీకరించుటకు ఎక్కువ అవకాశాలు స్పష్టముగా కనబడసాగాయి. కావున జమాఅత్ ముందు నుండే ఆర్థికపరమైన ఇబ్బందులలో ఉన్న విషయాన్ని లెక్క చేయకుండా మస్జిద్ బెర్లిన్ నిర్మాణం కొరకు చందాల ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. అంతేగాకుండా అహ్మదియ్యా మహిళలను తమ భర్తలను అడుగకుండా కేవలం తమ ఆదాయ మార్గాల ద్వారా మస్జిద్ బెర్లిన్ నిర్మాణం కోసం 50వేల రూపాయాలను చెల్లించుటకు ఒప్పించారు. ఈ నిబంధన ఎందుకనగా నిజానికి కూడ ఆ సమయంలో జమాఅత్ పురుషులలో ఇంకా ఆర్థిక సహాయం చేయుటకు ఏ మాత్రం శక్తి లేకుండెను. కాని మహిళల విషయంలో వారు తమ పొదుపు చేసుకున్న నగదును గాని లేదా తమ ఆభరణాలను విక్రయించి గాని ఇస్లాం యొక్క ఈ ముఖ్యమైన సేవకు తప్పకుండా సహకరిస్తారు అనే నమ్మకం ఉండెను. చివరికి అలాగే జరిగింది. కాని ఇది వేరొక గాథ. దీని సమయంలో తప్పకుండా అందుకు తగిన వివరణను ప్రస్తావించెదము. ప్రస్తుతం ఆ ప్రస్తావన చేయుటకు గల కారణం నేడు శుద్ధి సందర్భములో నెలకొన్న పరిస్థితులను పాఠకులు అర్థం చేసుకుంటారని భావించడం జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారు మల్కాన ప్రాంత జిహాద్ కొరకు 50వేల రూపాయాలను ప్రోగు చేయమని ప్రకటించినప్పుడు జమాఅత్ సభ్యుల పరిస్థితి ఎలా ఉన్నదో, ఈ ప్రకటన ఎంతటి ప్రాధాన్యతను, ఎంతటి ప్రాముఖ్యతను కల్గియున్నదో తెలుస్తుంది. ఈ రెండు ప్రోత్సాహక ప్రకటనలు ఒకవైపు వారి రజి గారి దృఢ సంకల్పముతో పాటు వారికి వారి అల్లాహ్ యొక్క అనుగ్రహాల పట్ల సహాయ సహకారాల పట్ల అసాధారణమైన విశ్వాసం మరియు నమ్మకం ఉన్నదని తెలుస్తుంది. అనగా ఇది దేవుని కార్యము కావున అతడే ఈ కార్యమును పూర్తిచేయు సామాగ్రిని ఏర్పాటు చేస్తాడు. ప్రపంచం కూడ ఈ విచిత్రమైన మహోద్భుతాన్ని చూసింది. ఆకలితో అలమటించే ఈ జమాఅత్ సభ్యులు ఇస్లాం అవసరాలకు తమ అవసరాలపై ప్రాధాన్యతనిచ్చారు. త్యాగానికి చెందిన ప్రతి సందర్భములో గతంలో కంటే ఎక్కువ ఉత్సాహంతో, స్వచ్ఛతతో మేము తోడుగా ఉన్నామని సమాధానం ఇచ్చేవారు. నిశ్చయముగా ఇది దేవుని అనుగ్రహమే. కాని ఆ అనుగ్రహం మహ్మూద్ వలన బహిర్గతం అయినది. జమాఅత్‌కు అల్లాహ్ చాలా ఒక గొప్ప మార్గదర్శకుడిని అనుగ్రహించాడు. వారు ఇస్లాం సేవకొరకు ఈ అంకిత భావాలు గలవారి రక్తపు ఒక్కొక్క చుక్కను కూడ అర్పించుటకు సిద్ధముగా ఉన్నారు. త్యాగానికి చెందిన ప్రతి మైదానంలో ముందుగా వారే అడుగులు వేసి ఆ తరువాత తన వెనకాల అడుగులు వేయండి అని ఆహ్వానించిన గొప్ప మార్గదర్శకులు. వారి వ్యక్తిత్వంలో ఒక అద్భుత శిఖర స్థాయి ఉన్నది. వారి మాటలలో ఎంతో ఆకట్టుతనం ఉన్నది. ఇస్లాం సేవ కోసం వారు త్యాగాలవైపు జమాఅత్ సభ్యులను పిలువగా మనస్సులలో చిత్రవిచిత్రమైన పరిస్థితి నెలకొంటుంది. సేవా ఉత్సాహంతో యదలు పగిలిపోతుంటాయి. హృదయాలు ఎగిరెగిరి పడుతూ ముహమ్మద్ (స) పై అర్పించుటకు పోటీపడుతాయి. వారి వెనకగా జమాఅత్ అభిమానంతో పరుగెడుతుంది. ప్రతి అహ్మదియుడు ఇతర అహ్మదీయుడి కంటే ముందు ఉండుటకు ప్రయత్నించేవారు. బలహీనులు క్రిందపడుతూ, నిలబడుతూ, పాకుకుంటూ ఆయా త్యాగాల వైపు పరుగెత్తేవారు. నిస్సహాయులు, వికలాంగులు తమ మాటలతో తమ భయంకర స్థితిని గూర్చి ఈ విధముగా వినిపించేవారు.

وہ خوش قسمت ہیں اُس مجلس میں جو گر پڑ کے جا پہنچے
کبھی پاؤں پہ سر رکھا کبھی دامن سے جا لپٹے
مرے ہمراز پر وہ پر شکستہ کیا کریں جن کے
ہوا میں اڑ گئے نالے گئیں بیکار یا فریادیں

మొత్తానికి వారు ఈ కార్యక్రమాన్ని అహ్మదియ్య జమాఅత్‌లో ప్రారంభించారు. ఆర్యసమాజంకు పోటీగా కొంత మంది అంకితభావం గలవారిని ఎంతో గొప్ప విశ్వాసంతో విచిత్రముగా వరుసక్రమంలో నిలబెట్టారు. ఈ ప్రయత్నం అహ్మదియ్య చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది.

ముందుగా వారు రజి పనిని ఒక క్రమ బద్ధముగా రూపొందించారు. వెంటనే పరిస్థితులను తెలుసుకోవడానికి కొందరు మేధావులైన, విద్యావంతులైన యువకులను మల్కానా ప్రాంతానికి పంపించారు. ఆ తరువాత జుమా ప్రసంగాలు, ఉపన్యాసాల ద్వారా జమాఅత్‌కు ఆ సమస్యను గూర్చి పూర్తిగా వివరించారు. ఎదురయ్యే కష్టాలను గూర్చి హెచ్చరించారు. చాలా భయంకరమైన శత్రువుతో పోరాడవలసి యున్నదని ఎంతో స్పష్టముగా తెలిపారు. సంఖ్యా పరంగా, ఆర్థిక పరంగా, ప్రాపంచిక పరంగా చూసినచో అహ్మదియ్య జమాఅత్‌కు దానికి ఎలాంటి సమానత్వమే లేదు. ఆ తరువాత ఇస్లాం మొదటి కాలపు ముసల్మాను వీరుల త్యాగపు గాథలను గుర్తు చేస్తూ వారి మనస్సులో ఒక కదలికను సృష్టించారు. ఫలితముగా చిన్నలు, పెద్దలు, పురుషులు, స్త్రీలు, బాలబాలికలు అందరు తమ సర్వస్వాన్ని ఇస్లాం కొరకు అర్పించుటకు సిద్ధమైనారు. కాని వారు రజి వారి ఈ మనోభావాలను కళ్ళెం లేని గుర్రం వలే నడివీదిలో వదలివేయలేదు. సాధారణ ప్రజల వలే ర్యాలీల రూపంలో వారి దృఢసంకల్పాన్ని నీరుగార్చుటకు అనుమతించలేదు. ఖాదియాన్ వీధులలో ఎక్కడ కూడ గట్టి నినాదాలు కూడ చేయలేదు. ఆర్యులకు వ్యతిరేకముగా ఎలాంటి కించపర్చు ర్యాలీలు తీయలేదు. కాని దృఢ సంకల్పంతో సహనంను ఒడిసిపట్టి ఆచరణాత్మకముగా పోరాడుటకు సిద్ధమైనారు. అన్నిటికంటే ముందు వారు రజి జమాఅత్ సభ్యుల ఆసక్తిని దుఆల వైపు మళ్ళించారు. దుఆలు లేకుండా సత్ఫలితాలు ఊహించడం దూరం చివరికి ఆచరించు భాగ్యం కూడ లభించదనే విషయాన్ని స్పష్టముగా తెలియజేశారు. ఫలితముగా ప్రతి ఒక్కరు పురుషులు, స్త్రీలు, వృద్ధులు, పిల్లలు అందరు తమ తమ శక్తి సామర్థ్యముల మేరకు దుఆలు చేయడం ప్రారంభించారు. అహ్మదీయుల ప్రాంతాలన్ని రాత్రులు దుఆలతో వెలిగిపోయేవి. రాత్రులలో వారు అల్లాహ్ ఆస్థానంలో చేయు దుఆల అలికిడి ప్రతి ఇంట్లో నుండి వినబడేది. తహజ్జుద్‌లలో తలలు సాష్టాంగం చేయుచూ ఇస్లాం విజయం కోసం దుఆలు చేసేవి. అల్లాహ్ తాలా ధర్మం కొరకు సహాయం, సహకారం అందడం కోసం అల్లాహ్ నే సహాయ సహకారాలను అందించమని యాచించడం జరిగింది.

దుఆలవైపు ప్రేరేపించిన తరువాత వారు రజి జమాఅత్ సభ్యులను ఆర్థిక మరియు ప్రాణ త్యాగాలకు కూడ సిద్ధముగా ఉండమని ప్రేరేపించారు. ఎదుర్కొబోయే కష్టాలను గూర్చి ముందుగానే స్పష్టముగా తెలియజేశారు. అన్ని రకాల ఆపదలను గూర్చి ముందుగానే హెచ్చరించారు. ఈ మార్గంలో చాలా గడ్డుకాలం వస్తుందని కూడ తెలిపారు. కొన్ని సందర్భాలలో ఆకలి, దప్పికలతో, మరి కొన్ని సందర్భాలలో ఎండ, చలితో, అప్పుడప్పుడు చెప్పులు లేకుండా కాలి నడకతో, అప్పుడప్పుడు చిరిగిన దుస్తువులతో, కొన్ని సార్లు తమ సామాగ్రిని తామే నెత్తిన పెట్టుకొని, కొన్ని సార్లు ఇతరుల సామాగ్రిని నెత్తిన పెట్టుకొని మీరు వారాలు, నెలలు గడుపవలసి వస్తుందని కూడ తెలిపారు. బిచ్చగాళ్ళ వలే ఊరు ఊరు తిరుగుతూ తమ తప్పులు చేసిన సోదరులకు నచ్చజెప్పి వారిని తిరిగి ఇస్లాం వైపు ఆహ్వానించవలసి ఉంటుంది. తిట్లు తిని కూడ సహనంను పాటించాలి. తన్నులు తిని కూడ దుఆలు చేయాలి. మందులు లేకుండానే అన్ని రకాల జబ్బులను భరించవలసి ఉంటుంది. నడుములు వంగిపోయేలా కష్టించి పని చేయవలసి ఉంటుంది. భార్య పిల్లలు, ఇంట్లో గడిపిన విశ్రాంత సమయపు ఆలోచనలను కూడ మనస్సులో నుండి తొలిగించాలి. వీటి అన్నింటిని గూర్చి తెల్పిన తరువాత వారు రజి వారికి ఒకవేళ మీరు ఇస్లాంకు సేవ చేయుటకు ఈ త్యాగాల వైపు అడుగులు వేసినచో అల్లాహ్ తాలా మీకు తోడుగా ఉంటాడని, ప్రపంచపు ఏ శక్తి కూడ తన ప్రాపంచిక పరంగా, ఆర్థిక పరంగా, సంఖ్యా పరంగా ఎన్నడు మిమ్ములను ఓడించదని, మీరు అల్లాహ్‌కు ప్రియమైన వారగుదురని, ధార్మిక ప్రాపంచిక భాగ్యములు, శుభములు మీకు లభిస్తాయని నేను మీకు శుభవార్తను అందిస్తాను అని వారిలో నమ్మకాన్ని కల్గించారు.

వారు రజి కష్టాలను , ఆపదలను చూసి భయపడకుండా ధైర్యంగా పోరాడుటకు సిద్ధముగా ఉండునట్టి దృఢ సంకల్పం, నిలకడగల జమాఅత్ సభ్యులను వారు కోరినారు. అంతేగాకా వారు రజి ముందుగానే వారిని ఈ విధముగా హెచ్చరించారు. మీరు పోరాడవలసింది మీ ఇతర శత్రువులతోకాదు, ముసల్మానులు అనబడే మీ సోదరులు మరియు ఉలమాలతోని అని, వారు మీకు వ్యతిరేకంగా ఫత్వాల ద్వారా ఒక పోరాటాన్ని ప్రారంభిస్తారని, అలా మీ ముందు ఒక శత్రువు ఉంటాడు. మీ వెనకాల ఒక శత్రువు ఉంటాడు. నలువైపుల నుండి మీపై దాడులు జరుగును, మిమ్ములను కాఫిరులు, అధర్మికులు, మోసగాళ్ళు అని నిర్ధారించెదరు అని కూడ తెలిపారు. అంతేగాకా మీ ప్రచారం వలన ప్రభావితులై ఎవరైన ఇస్లాంను స్వీకరించిన దానికంటే మతం మారిన మల్కాన ప్రజలు ఆర్య సమాజం, బ్రహ్మ సమాజంలో లేదా క్రైస్తవంలో చేరిపోవడం ఉత్తమం కాని ఏ అహ్మదీయుని ద్వారా కలిమాను చదవకూడదని అని కూడ వారిస్తుంటారు. ఈ క్రమంలో వారు రజి వారికి ప్రాపంచిక ఆపదలను గూర్చి హెచ్చరిస్తూనే అల్లాహ్ తాలా వైభవంను గూర్చి, ప్రకోపాన్ని గూర్చి వారి హృదయాలలో దైవభీతిని నింపేవారు. ఫలితముగా వారి మనస్సులలో ప్రాపంచిక జీవితం, ప్రాపంచిక భోగభాగ్యాల ఆలోచనలే కలిగేవి కావు. వారి రజి ప్రసంగాలను విన్న ప్రతి ఒక్కరు, వారి రజి గారి ప్రోత్సహకాలను చదివిన ప్రతి ఒక్కరు పూర్తి ఇష్టంతో, అభిమానంతో, ఉత్సాహంతో తమ జీవితాలను మరియు తమ జీవన సామాగ్రిని ధార్మిక సేవకు అర్పించడం కోసం ముందుకు వచ్చేవారు.

ఈ సందర్భమున వారు రజి జమాఅత్ నుండి ఎంతటి ఆర్థిక సహాయంను ఆశించారో, ఎలాంటి తీవ్రపరిణామాలను ఎదురించుటకు వారు రజి సిద్ధమైనారో వాటిని గూర్చి హజ్రత్ షేక్ ముహమ్మద్ అహ్మద్ మజ్హర్ బి.ఏ ఎల్ఎల్ బి గారి కథనమును ఈ క్రింద పేర్కొనడం జరుగుతున్నది. హజ్రత్ షేక్ సాహెబ్ గారు ఇలా తెలిపారు:

1923 నాటి మజ్లిస్ ముషావరత్‌లో ఈ భవదీయుడు కూడ పాల్గొన్నాడు. హుజూర్ రజి శుద్ధిని గూర్చి ప్రసంగించారు. మరొక సందర్భములో ఇలా కూడ అన్నారు. ఒకవేళ ఆర్య సమాజం వారు తమ సంపదలను, ధనంను ఖర్చు చేసి శుద్ధి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని చూసినచో నా అంచనా ప్రకారం ప్రస్తుతం నా మొత్తం ఆస్థుల వేల సుమారు రెండు కోట్లు. నా జమాఅత్ ఈ ఆస్థులన్నింటిని శుద్ధి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి త్యాగం చేయడానికి కూడ వెనుకడుగు వేయదు. ఈ మాటలోనే హుజూర్ అన్వర్ గారి దృఢ సంకల్పం మనకు కనిపిస్తుంది. జమాఅత్‌కు అందుకు తగిన ఇచ్చినట్లు తెలుస్తుంది. జమాఅత్ సభ్యులు సంతోషంగా అన్నింటిని త్యాగం చేయుటకు సిద్ధముగా ఉన్నారనే నమ్మకాన్ని కల్గియున్నారని నిరూపించ బడతుంది. కావున తరువాత ఘటనలు కూడ ఈ విధేయతనే ఆచరణ్యాత్రకముగా చూపాయి. సమిఇనా వ అతఅనా కు అనుగుణంగా. హుజూర్ గారి ఈ పదాలు ఎక్కడైన ప్రచురించబడ్డాయో లేదో, లేక పొందుపర్చబడ్డాయో లేదో నాకు గుర్తుకు లేదు. కాని నాకు మాత్రం చాలా బాగు గుర్తున్నది. అనేక సందర్భాలలో నేను నా మిత్రులతో, ఇతర సభ్యులతో కూడ ఈ విషయాన్ని ప్రస్తావించాను. 1923నాటి ముషావరత్ తరువాత ఈ భవదీయుడికి శుద్ధి ప్రాంతంలో సేవ చేయు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించాడు.''

కావున వివేకంను మరియు మనోభావాలను సమతూకంగా మల్చుకున్న వారే గొప్ప మరియు సఫలీకృత మార్గదర్శకులు అనబడుతారు. వారు ఈ మధ్య కాలంలో ఈ సమానత్వంను చాలా గొప్పగా పాటించారు. ఈ దృశ్యాలను తిలకించు వారు స్వాగతం, అల్లాహ్ అక్బర్ అనే నినాదాలను ఎలిగెత్తేవారు. ఒకవైపు ఎంతో గొప్పదైన, అర్థమంతమైన ప్రణాళికను జమాఅత్ ముందు ప్రవేశ పెట్టారు. ఆ ప్రణాళిక ఒక క్రమబద్ధమైన వ్యవస్థ రూపంలో జమాఅత్‌కు ఒక కార్యక్రమముగా కనిపించేది. ఉద్రేకాలు, రూపకల్పన లోటు పాట్ల నుండి పవిత్రమైనదిగా, ప్రత్యేకమైన విజ్ఞానంతో మరియు అనుభవంతో రూపుదిద్దుకున్నట్లుగా ఉండేది. ఇది ఒక ప్రవాహ వ్యవస్థను పోలినట్లుగా, దానిని ఎంతో ఆలోచనతో, చాలా శ్రమించి, సమాచారాన్ని సేకరించి తయారు చేసినట్లుగా ఉన్నది. తద్వారా నలువైపుల నీటిని పంపిణి చేస్తూ , ఒక్కొక్క నీటి చుక్క ద్వారా పంటలను పండించడానికి ఉపయోగించినట్లుగా ఉండేది. రెండవ వైపు వారు రజి మనోభావాలలో ఎంతటి అగ్ని శకాలలను రగిలించారనగా వాటి వలన ప్రతి ఒక్కరు త్యాగం చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు పరుగెత్తేవారు. ఆ తరువాత వారు రజి వారిని ఒక వ్యవస్థలో ఇమడ్చి వారిని వరదల వలన వృధా అయ్యే విధముగా కాకుండా నది పరివాహకం వలే పారుతూ భూములను తడుపుతూ వాటికి ప్రాణాలు పోయుటకు అనుకూలంగా

నిలిచినట్లుగా కాపాడినారు. నిజానికి త్యాగ స్ఫూర్తి ఎంతగా విస్తరించిదనగా వారు రజి కోరినచో వేలాది స్వచ్ఛ స్వభావులు శుద్ధికి వ్యతిరేకముగా తమను తాము అర్పించుకునేవారు. కాని వారు మాత్రం అలా చేసినచో లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని, అలా చేసినచో కొన్ని రోజులలోనే ముసల్మానులందరు పూర్తి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి ఉత్సాహాన్ని కోల్పోయి కూర్చుంటారని కూడ గ్రహించారు. కావున వారు ప్రారంభములో కేవలం 150 మందినే కోరినారు. ఆ తరువాత కొంత కాలానికే 1500ల మంది వరకు యువకులు, వృద్ధులు తమను తాముగా ఈ కార్యక్రమం కోసం అంకితం చేసుకున్నారు. కాని చాలా గట్టి సంకల్పం గల వారిని, చాలా జాగ్రతగా, పరస్థితులకు అనుకూలంగా వారిని ఎంపిక చేయడం జరిగింది. వారిని అనేక బృందాలుగా విభజించారు. ప్రతి బృందానికి ఒక అమీర్‌ను నియమించారు. వారు తమ ప్రాంతంలో ఉంటూ తమ నిర్ణయిత బాధ్యతలను చెల్లించేవారు. వారందరిపై గౌ॥ చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సియాల్ రజియల్లాహ్ అన్‌హు గారిని అమీర్‌గా నియమించారు. వారికి ఇచ్చినటు వంటి మార్గదర్శకాల సారాంశమేమనగా, ఎట్టి పరిస్థితులలోనైన తప్పకుండా అమీర్ ఆదేశాలను పాటించాలి. మనోభావాలను అణిచి వేసుకోవాలి. తీవ్ర సంకటాలు ఎదురైనా కూడ అల్లరులు, అలజడుల నుండి దూరంగా ఉండాలి. ఒకవేళ ఎవరైనా కొట్టినా కూడ వారిని కొట్టడానికి చేతులు ఎత్తుటకు అనుమతి ఉండదు. తక్కువలో తక్కువగా 3 నెలల కోసం అంకితం చేసుకోవాలి. ఈ మధ్య కాలంలో అన్ని రకాల ఖర్చులను స్వయముగా వారే భరించుకోవాలి. ప్రాంతీయ ప్రజలపై ఎలాంటి ఆర్థిక మరియు ఇతర భారాలను వేయడానికి అనుమతి లేదు. ఒకవేళ అన్నం లేనిచో చనిగలను తింటూ ఒకవేళ అవి కూడ లేనిచో చెట్ల ఆకులను తింటూ తమ జీవనాన్ని కొనసాగించుకోవాలి. ప్రాంతీయ ప్రజలను అడుక్కొని తినాలనే ఆలోచనలు మనస్సులో కలుగకూడదు. కేవలం నోటి మాటలతో నచ్చజెప్పకుండా సాధ్యమైనంత వరకు ఆయా ప్రాంతాలలో నిరుపేదలు మరియు నిస్సహాయులకు సహాయంను అందించాలి. ఈ మార్గదర్శకాలను తీసుకొని ఎన్ని బృందాలైతే ఈ కార్యము కొరకు బయలు దేరినాయో అవన్నియు క్రమశిక్షణలో చాలా అబ్బురపర్చునట్టి నడవడికను ప్రదర్శించాయి. ప్రారంభ కాలపు ముసల్మానుల త్యాగాలను గుర్తు చేయునట్లుగా వారు ఎంతో గొప్పగా త్యాగాలు చేశారు.

నిజానికి ఈ యువకులు ఖర్చులను 100కు 100 శాతం స్వయముగా వారే భరించుకున్నారు. కాని ఆయా ఖర్చులే గాకుండా ఆ యువకులకు మైదానంలో అవసరం పడిన అవసరాల కొరకు లిటరేచర్‌ల ప్రచురణ, ప్రపంచానికి ఇక్కడి పరిస్థితులను గూర్చి తెలియజేయడం, అవసరాన్ని బట్టి వ్యాజ్యములను అనుసరించడం, ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరుపడం వంటి కూడ ఖర్చుతో కూడుకున్నవే. ఇందుకోసమే వారు రజి జమాఅత్ సభ్యుల నుండి 50వేల రూపాయలను చందాగా చెల్లించమని కోరినారు. అందుకు జమాఅత్ సభ్యులు ఆశ్చర్య పర్చు విధముగా ఆర్థిక త్యాగాలు చేశారు. కొంది రోజులలోనే వారు ఈ మొత్తాన్ని పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఆ కాలంలో ఆ చందాను ఎంత పెద్ద మొత్తంగా చెప్పుకునేవారనగా భారతదేశపు ముసల్మానుల మరియు హిందువులకు చెందిన పత్రికల వారు కూడ ఈ విషయాన్ని ప్రచురించారు. అంతేగాకా ఈ చిన్న జమాఅత్ అంత పెద్ద మొత్తాన్ని ప్రోగు చేయగలదా? లేదా? అని వీక్షించసాగారు. జమాఅత్ యొక్క నాటి పరిస్థితులను చూసినచో నిస్సందేహముగా ఇది చాలా పెద్ద ఆర్థిక ప్రకటనగానే చెప్పుకోవచ్చును. ఒకసాదారణ పట్టుదల, ధైర్యం గల మానవుడు ఇంత చిన్న, పేద జమాఅత్ అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుతుందని ఊహించలేరు. కాని ప్రపంచం ఆశ్చర్యపోయి చూసింది. జమాఅత్ అన్ని విధాలుగా తమ సహకారాన్ని అందించింది. ప్రతి పిలుపుకు సమాధానంను ఇచ్చింది. కేవలం త్యాగాలనే చేయకుండా స్వచ్ఛతతో, విశ్వాస సంకల్పంతో సమర్పించారు. వారిని గూర్తు చేసుకున్నచో నేడు కూడ కన్నులు కన్నీరు కారుస్తాయి. మనస్సులో నుండి ఆ నవయువకుల కోసం దుఆలు వెలువడుతాయి. అల్ ఫజల్ 15 మార్చి 1923లో ఒక వృద్ధ తండ్రి మనోభావాలను ఈ పదాలలో వినవచ్చును.

“10 మార్చి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి అసర్ నమాజ్ తరువాత మస్జిద్‌లో కూర్చున్నారు. ఖారి నయిముద్దీన్ బెంగాలి గారు ఒక మేస్త్రి మరియు వయస్సు మళ్ళిన వారు విన్నవించుకోవడం కోసం అనుమతిని కోరారు. అనుమతి లభించడంతో తన బెంగాలి మరియు ఉర్దూలో ఒక ఉత్సాహ భరితమైన ఉపన్యాసం చేశారు.

“ ఖారి సాహెబ్ ఇలా అన్నారు........ నా కుమారులు మౌల్వీ జిల్లుర్రహ్మాన్ మరియు ముతీఉర్రహ్మాన్ (బి.ఏ విద్యార్థి) లు నాతో అనలేదు. కాని నేను అంచనా వేశాను. హుజూర్ నిన్న రాజ్‌పూత్‌ల ప్రాంతానికి వెళ్ళి ప్రచారం చేయడం కోసం తమను తాము అంకితం చేసుకొమ్మని ఆదేశించారు. అంతేగాకా ఏయే ఏయే పరిస్థితులలో అక్కడ ఉండాలని నిబంధనలను విధించారో వాటి వలన బహుశా వారి మనస్సులో “ ఒకవేళ హుజూర్ సేవలో తమను తాము అంకితం చేసుకున్నచో తమ వృద్ధ తండ్రికి బాధ కల్గుతుందని ఆలోచించి ఉండవచ్చును. కాని నేను హుజూర్ ముందు అల్లాహ్ తాలా సాక్షిగా తెల్పుచున్నాను. వారు వెళ్ళడం వలన నాకు ఎలాంటి బాధ గాని, ఇబ్బంది గాని ఏమియు లేదు. నేను స్పష్టముగా తెల్పుచున్నాను. ఒకవేళ వీరు ఇరువురు అల్లాహ్ మార్గంలో సేవ చేయుచూ మృతి చెందినా కూడ అందుకు నేను ఒక్క కన్నీటి చుక్కను కూడ కార్చను. పైగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకుంటాను. మరల ఈ ఇద్దరు కుమారులే కాకుండా నా మూడవ కుమారుడు మహ్‌బూబు ర్రహ్మాన్ కూడ ఇస్లాంకు సేవ చేస్తూ మృతి చెందినా కూడ లేక నాకు 10 మంది కుమారులు ఉన్నా వారందరు మృతి చెందినా కూడ నాకు ఎలాంటి బాధ, ఇబ్బంది కలుగదు. కొడుకులు బాధ పడుతుండగా చూసి సంతోషిస్తున్నాను అని ఆలోచించకండి. కొంత మందికి ఒక జబ్బు ఉంటుంది దాని వలన వారు తమ బంధువు మిత్రుల మరణంపై నవ్వుకుంటారు. కాని నేను తెల్పునదేమనగా నేను కూడ అల్లాహ్ మార్గంలో మృతి చెందినా కూడ నాకు కూడ నిండు సంతోషమే కల్గుతుంది.

నాకు తెలిసిన విషయమేమనగా ప్రదర్శనకారి మరియు కంటి తుడుపు మాటలు మాట్లడడం వినాశనకారికి చిహ్నం. అందుకే హుజూర్ తో చేయు విన్నపమేమనగా, అల్లాహ్ తాలా నా మనస్సులో విశ్వాసానికి విషంలా పని చేసే ఇలాంటి ప్రదర్శనకారిని, కంటితుడుపు కల్గకుండా చూసి నాకు స్వచ్ఛతను ప్రసాదించమని నా కోసం దుఆలు చేయండి. బెంగాళి ప్రజలు గట్టి మనస్థత్వాన్ని కల్గియుండరు. కాని మసీహ్ మౌవూద్ ను విశ్వసించడం వలన మా జాతి ప్రజల గుండెలు కూడ గట్టిపడ్డాయి. ఆ విశ్వాసం మా బలహీనతలను దూరం చేసంది. ”

(అల్ ఫజల్, 15 మార్చి 1923, పుట 11)

ఇలాంటి ఎన్నో ఉదాహరణలను మనం ఇక్కడ పేర్కొనవచ్చును. వారి వద్ద చందా చెల్లించుటకు ఏమియు లేనందున వారు ఉంటున్న ఇంటిని, భూమిని, సామాగ్రిని విక్రయించి ఈ జిహాద్‌లో భాగస్వాములైనారు. డాక్టర్ మంజూర్ అహ్మద్ గారి వద్ద కేవలం ఒక గేద మాత్రమే ఉండేది. దానిని కూడ వారు పైసా, అనాపైసాకు విక్రయించారు. నిజానికి వ్యాపారం నష్టాన్ని చేకూర్చిన వారు మాత్రం ఎంతో సంతోషంగా సమయానికి కొనుగోలు దారుడు దొరికాడు అని ఆ విషయాన్ని ప్రస్తావించేవారు. మరి కొందరు పేదవారు తమ వద్ద ఉన్న ఆస్తులను విక్రయించి, వచ్చిన మూల్యంను ఇట్టి జిహాద్‌లో చెల్లించుటకు అనుమతిని కోరినారు. జేరా ఫిరోజ్ పూర్‌కు చెందిన ఒక పేద మిత్రుడు అలీ షేర్ గారు హుజూర్ సన్నిధికి ఇలా వ్రాసారు:

“ మీ ఆదేశాన్ని విన్నాను. నేను ఒక పేదవాన్ని. హుజూర్ నిబంధనలను పాటించు అర్హత లేనివాడను. ఇందుకు నాకు చాలా బాధగా ఉన్నది. 40 రూపాయల అప్పు ఉన్నది. కాని ఒక ఇల్లు కూడ ఉన్నది. ఒకవేళ మీరు అనుమతించినచో దానిని విక్రయించి లేదా తాకట్టు పెట్టి ధర్మభ్రష్టమును ఎదుర్కొను మైదానంలో త్వరగా వెళ్ళిపోతాను.

ఈ భవదీయుడు. అలీ షేర్. జేరా ఫిరోజ్‌పూర్’’

(కారుజార్ శుద్ధి, మునన్నిఫా మాస్టర్ ముహమ్మద్ షఫీఇ అస్లం గారు. పుట 45)

మహిళలు కూడ మస్జిద్ బెర్లిన్ యొక్క చందా బాధ్యతలను తీసుకున్నా కూడ ఎంతో ఉత్సాహంతో తమదుస్తువులను, దుపట్టాలను మల్కాన ప్రాంతం సోదరిమణుల కోసం బహుమతిగా పంపారు. చిన్న చిన్న పిల్లలు కూడ ఈ సత్కార్యంలో భాగస్వాములైనారు. మా సోదరి అమతుల్ ఖయ్యూమ్ భేగం వీరు మా చిన్నమ్మ కూతురు మరియు ఏం. ఏం అహ్మద్ గారు మాజి ఆర్థికశాఖ అధికారులు , పాకిస్తాన్ గారి శ్రీమతి. ఆ రోజులలో 6 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. వారు కూడ తమ చిన్నపాటి చున్నీని మల్కానా ప్రాంతంలోని చిన్న పిల్లలకు ఇవ్వమని అప్పగించారు. సాధారణముగా చూసినచో ఇతర అహ్మదీయ్య బాలికల పరిస్థితి కూడ ఇలాగే ఉండేది. చిన్న చిన్న పిల్లలు కూడ తమ తమ మిత్రులతో కలిసి కూర్చొని మల్కాన ప్రాంతంను గూర్చియే చర్చించుకునేవారు. అహ్మదియ్య మహిళల జిహాద్ ఆకాంక్ష కేవలం నగదు మరియు ఆభరణాలను చెల్లించడంతోనే చల్లబడలేదు. ఏదో విధముగా మైదానంలోకి ప్రత్యక్షముగా చేరుకొని ఆ ఇస్లామీయ

జిహాద్‌లో తాము కూడ పాలుపంచుకోవాలని కోరుకునేవారు. ఒక సోదరి ఉమర్ బీబీ గారు ఆగ్రా నుండి హుజూర్ సన్నిధికి ఇలా వ్రాసారు.

"హుజూర్ నాకు కేవలం ఖుర్ఆన్ మజీద్ మాత్రమే వస్తుంది. కొద్ది కొద్దిగా ఉర్దూ వస్తుంది. ముసల్మానులు మతం మారుచున్నారని, ఆయా ప్రాంతాలకు వెళ్ళాలని హుజూర్ అదేశించినట్లుగా నాకుమారుడు చెబితే తెలిసింది. హుజూర్ ఒకవేళ మీరు నాకు అనుమతిని ఇచ్చినచో నేను కూడ అక్కడి వెంటనే వెళ్ళుతాను. ఏ మాత్రం ఆలస్యం చేయను. దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. అన్ని రకాల బాధలను భరించుటకు నేను సిద్ధముగా ఉన్నాను. "

(కార్‌జార్ శుద్ధి, పుట 46)

అమతుర్రహ్మాన్ గారు మిడ్‌వాఫ్ భేరహ్ ఆసుపత్రిలో పని చేయుచున్నారు. వారు తమ మనోభావాలను ఈ విధముగా వ్రాసారు.

" హుజూర్ నా తండ్రి మసీహ్ మౌవూద్ గారి అభిమాని. ఈ ప్రపంచంలో వారు ఇద్దరు కుమారులను, ఒక కుమార్తేను వదిలి వెళ్ళారు. నా ఇద్దరు సోదరులు అబ్దుర్రహ్మాన్ మరియు అబ్దుల్లాహ్‌లు హుజూర్ గారి ఆదేశాల మేరకు సర్‌ఫరోష్‌లో సేవలు అందిస్తున్నారు. ఈ భవదీయురాలు మనస్సు కూడ తల్లడిల్లిపోతుంది. నేను కూడ 3 నెలల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను. "

(కార్‌జార్ శుద్ధి, పుట 46-47)

శుద్ధి కార్యక్రమం కొనసాగుచున్న తరుణంలో అహ్మదియ్య జమాఅత్ దానికి వ్యతిరేకముగా ఎంతో ఉత్సాహంతో త్యాగాలను సమర్పించినది. యూపికి చెందిన ఎన్నో ప్రభావిత జిల్లాలో ఎంతో సమర్థవంతముగా ఆర్య సమాజాన్ని ఎదుర్కొన్నది. అన్ని రంగాలలో వారిని ఓడించింది. అది ఒక చాలా పెద్ద ఘటనల పరంపర. దాని అనుబంధం అహ్మదియ్య చరిత్రతో ముడిపడియున్నది. చాలా వరకు అహ్మదియ్య చరిత్రలో వాటిని గూర్చి పొందుపర్చడం జరిగింది. మా దృష్టి ఇప్పుడు కేవలం ఆ కార్యక్రమంను అడ్డుకోవడంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు గారి వ్యక్తిత్వం మరియు సుగుణాలు మరియు సామర్థ్యములతో ముడిపడి ఉన్న ఆంశంను గూర్చి ప్రస్తావించెదము.

ఈ విషయానికి వచ్చినచో హుజూర్ రజిఒక విజయవంతమైన సైన్యాధికారిగా ఈ కార్యక్రమానికి నాయకత్వంను వహించారు. అన్ని మైదానాలలో విజేతగా, సఫలీకృతుడిగా నిలబడ్డారు. ఇందుకు చెందిన కొన్ని విషయాలు తరువాత ప్రస్తావించెదము. కాని ఇక్కడ మాత్రం కేవలం శుద్ధికి వ్యతిరేకముగా మరియు ఖిలాఫత్ కార్యక్రమములో వారి నడవడికలోని భిన్నస్వరూపాన్ని మీ ముందు ప్రస్తావించెదము. నిజానికి ఆ సమయంలో వారు హెచ్చరికలతో పాటు విలువైన సలహాలు అందించి తమ బాధ్యతను నెరవేర్చారు. కాని కొన్ని పరిస్థితులు మాత్రం ఆచరణాత్మకమైన ప్రయత్నాలలో ఒక విజవంతమైన సైన్యాధిపతిగా ముస్లిం సమాజంలోనే వారు పేరు గడించారు. శుద్ధి వ్యతిరేక కార్యక్రమములో వారికి లభించిన అవకాశం వారికి అల్లాహ్ నుండి లభించిన అనుగ్రహముగా చెప్పుకోవచ్చును. తమ సలహాల సత్యత. విలువలు, గౌరవాలను ఆచరణాత్మక మైదానంలో కూడ సత్యమైనవే అని నిరూపించు భాగ్యాన్ని కల్పించాడు. ప్రపంచం ఒక నూతన ఒరవడిని కల్గిన చింతనను, పౌరుల మనోభావాలు, ఉత్సాహంను విస్తంరింప జేయడాన్ని చూసింది. ఈ సందర్భములో వారి మరొక నాయకత్వపు లక్షణం బయటపడింది. జమాఅత్ శుద్ధికి వ్యతిరేకముగా చెపట్టుతున్న కార్యక్రమములో ఆర్థికపరమైన లోటును ఎదుర్కొంటున్న కూడ వారు రజి మిక్కిలి ఆర్థిక భారాన్ని జమాఅత్ సభ్యులపై మోపడానికి వెనుకాడలేదు. ఒక విధముగా చెప్పదలచినచో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రకటిస్తూనే వచ్చారు. వాటిని పూర్తి చేయడం బయటికి మాత్రం అసాధ్యంగానే కనిపించేది. తన సేవకులకు నెల వారి జీతం కూడ సరైన సమయంలో చెల్లించలేని ఆ జమాఅత్‌కు చెందిన మహిళల నుండి 50వేల రూపాయలను జమా చేయమని ఆదేశించారు. మరల ఎలాంటి సమయం ఇవ్వకుండానే మరో 50వేల రూపాయలను జమా చేయమని మరల ప్రోత్సహించారు. నిశ్చయముగా ఇది చాలా ధైర్యంతో కూడిన పని. బహ్యముగా చూసినచో జమాఅత్ ఆయా ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలం కావాలి, తదుపరి చందాల చెల్లింపులలో కోతలు విధించాలి. కాని ఫలితము అందుకు పూర్తి భిన్నముగా వెలువడింది. తదుపరి కాలపు పరిస్థితులు కూడ జమాఅత్ ఆర్థిక వ్యవస్థ ఈ మధ్య కాలంలోనే పటిష్టమైనట్లుగా, బలపడినట్లుగా నిరూపితమవుతుంది. ఆ ఆర్థిక మాంధ్యములోనే ఆ రెండు ప్రోత్సహకాల వలన మరియు వాటి శుభముల వలనే జమాఅత్ సభ్యులలో ఆర్థిక త్యాగపు స్ఫూర్తి మేల్కొన్నది. నూతన ఆశలు వెలుగు చూశాయి. నమ్మకం పెరిగిపోయింది. జమాఅత్ ఒక సామూహిక సంఘంగా ఆర్థిక త్యాగాల ఒక ఉన్నత ప్రామాణికాన్ని స్థాపించింది. అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌ల శుభప్రదమైన కాలంలో గాకుండా ప్రపంచంలో మరే కాలంలో కూడ ఇలాంటి ఉదాహరణలు మనకు కనిపించవు.

సారంశమేమనగా, 1923 వ సంవత్సరమే నిజానికి మల్కానా ప్రాంతంలో జిహాద్ మరియు మస్జిద్ బెర్లిన్ నిర్మాణం కోసం చేసిన ప్రకటనల శుభముల వలన జమాఅత్ మొదటిసారిగా ఆర్థిక పరంగా బలపడినది. ఈ సంవత్సరం జమాఅతు అదృష్టం ఎంతగా మారిపోయిందనగా ఒక నూతన జమాఅత్ పుట్టుకొచ్చినట్లుగా కనిపించసాగింది.

నిజానికి శుద్ధికి వ్యతిరేకముగా ప్రారంభించిన కార్యక్రమములో ఇతర ముసల్మానులు కూడ కొంత మేరకు కృషి చేసినా కూడ అహ్మదియ్య జమాఅతు కొరకు ఈ పోటి ఒక ప్రత్యేకతను సంతరింపజేసింది. ఆర్య సమాజ్, హిందుమతాల పునరుద్ధరణ కార్యక్రమాలు దేశంలోనే ఒక బలమైన కార్యక్రమాలుగా పేర్కొనబడ సాగాయి. వాటి లక్ష్యం కేవలం ఇస్లాంకు వ్యతిరేకముగా కఠినమైన, భయంకరమైన ప్రణాళికలను సిద్ధం చేయడం. మరోవైపు చూసినచో ఒకవేళ ముసల్మానులలో ఈ కార్యక్రమానికి వ్యతిరేకముగా ఎవరైన నిలబడు వారు ఉన్నచో అది కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే. మరే వర్గం కూడ ఇంత పటిష్టముగా లేదు. మరే వర్గానికి ఇలాంటి వివేకవంతులైన మార్గదర్శకులు లేరు. మరెవరికి కూడ తమ సామాగ్రిని ఒకచోట ఏకం చేసి వాటి ద్వారా ప్రయోజనంను పొందే జ్ఞానం లేదు. ఎలాంటి వ్యవస్థ లేదు, ఏ కేంద్రం లేదు, ఏ పద్దతి లేదు. ఒక పనిని నిరంతరం కొనసాగించే స్థోమత కూడ లేదు. కావున అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ఈ కాలంలో నిజమైన ముస్లిం ప్రపంచానికి ప్రాతినిద్యం వహించినది. అన్ని మైదానాలలో తన శత్రువును ఓడించినది. చివరికి వారు నిరాశ, నిస్పృహలతో ఏమి చేయలేని స్థితిలో మైదానంను వీడి పారిపోవలసిన పరిస్థితికి చేరుకున్నారు.

ఇవన్ని జరిగాయి. కాని చాలా కాలం నుండి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఆర్య సమాజ పండితుడు పండిత్ లేఖ్రాంల మధ్య కొనసాగుతూ వచ్చిన పోటికి మరో రూపం అని ఏ ఒక్కరు గుర్తించలేక పోయారు. లేఖ్రాం ఎంతో హేళనగా ఏ వాగ్దాత కుమారుడిని గూర్చి అసభ్యకరంగా భవిష్యవాణులు చేస్తూ వచ్చాడో చివరికి అతని జాతియే ఆ వాగ్దాత కుమారుడి వైభవాన్ని, ఖ్యాతిని ఒకరోజు పొగుడుతుందని ఆ కాలంలో ఎవరు ఊహించ గలిగారు?. ఆ కాలంలో పండిత్ లేఖ్రాంతో ఆర్యసమాజపు దేవుడు మాట్లాడినట్లుగా, ఒకవేళ ఆ వాగ్దాత కుమారుడు జన్మించినా కూడ కేవలం మూడు సంవత్సరాల వయస్సులోనే నామరూపాలు లేకుండా అంతరించిపోతాడని చెప్పినట్లుగా కూడ ప్రకటనలు చేయసాగాడు. ఖాదియాన్ బయటి ప్రపంచం అతని పేరును ప్రస్తావించడంను ప్రక్కకు పెట్టండి, ఖాదియాన్‌లోనే అతని ఆనవాళ్ళు ఉండవు అని కూడ ప్రకటించాడు. కాని ఆ బాలుడే ఒకరోజు ఆర్య సమాజానికి వ్యతిరేకముగా ఖుర్ఆన్ ఖడ్గాన్ని చేత పట్టుకొని ఎంతో వైభవంగా బయలుదేరునని, ఫలితముగా వారి పేరు నలువైపుల మారుమ్రోగునని వారిలో ఎవరు ఊహించారు?. ఇతర మతస్థులను ప్రక్కన పెట్టినచో ఈ గొప్ప నాయకుని నాయకత్వంలో అహ్మదియ్య జమాఅత్ ఆర్య సమాజానికి ఒక గొడ్డలి పెట్టు వంటిదని స్వయముగా ఆర్యులే ఈ విషయాన్ని అంగీకరించారు. ఏ బాలుడిని గూర్చి అయితే అతని గ్రామంలోనే అతని పేరును గుర్తుంచుకునేవారు ఎవరు ఉండరు అని ప్రకటనలు చేస్తున్న తరుణంలో ఎవరు ఆ బాలుడు ఒక గ్రామంలోనే కాదు, ఒక జిల్లాలో కాదు ఒక రాష్ట్రంలోనే కాదు భారత భూభాగమంతయు ప్రాముఖ్యతను పొందుతారని ఆ కాలంలో ఎవరికి తెలుసు. పైగా ఆ ప్రకటనలు చేయువారి అనుచరులే వారి వైభవాన్ని కొనియాడుదురు అని ఎవరికి తెలుసు. ఇది ఒక చారిత్రక సత్యం. దీనిని ఎవరు కూడ ఖండించలేరు. భారత దేశ ముసల్మానులకు హజ్రత్ మిర్జా మహ్మూద్ గారు శుద్ధికి వ్యతిరేకముగా చేపట్టిన కార్యక్రమం కంటే ముందే పరిచయం ఉన్నా కూడ భారతదేశంలో నివసించుతున్న హిందువులలో అధికులు మాత్రం వారి పేరును ఎన్నడు వినలేదు. ఒక విధముగా చెప్పదలచినచో అహ్మదియ్య జమాఅతును గూర్చిన పరిచయం కూడ వారికి లేదు. శుద్ధికి వ్యతిరేకముగా చేపట్టిన కార్యక్రమము వలనే భారతదేశం మొత్తంమీద వారి పేరు ప్రఖ్యాతలు మారుమ్రోగసాగాయి. శత్రువులు కూడ వారి గొప్ప నాయకత్వ పటిష్టతను కొనియాడకుండా ఉండలేక పోయారు.

శుద్ధి కార్యక్రమము కూడ ఈ కోణంలో ఒక ఆసక్తి కరమైన ఆంశాలను ప్రవేశపెట్టుతుంది. హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ గారి జననం కంటే ముందు ఆర్య సమాజీకులలో మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంల

మధ్య ఒక పోటీపోటి కొనసాగింది. కాని ఆ సందర్భములో దురదృష్టవశాత్తు స్వయముగా ముస్లిం ఉలమాలు, ప్రముఖులు కూడ అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా ఆర్యసమాజానికి బాసటగా నిలిచారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాగ్దాత కుమారుడిని గూర్చి భవిష్యవాణి చేసినప్పుడు ఆర్యుల వైపు నుండి ఆ భవిష్యవాణిపై వ్యంగహస్త్రాలను సందించినప్పుడు ముసల్మాను ఉలమాలు కూడ ఆర్యులతో కలిసి నవ్వుకునేవారు, హేళన చేసేవారు. లేఖ్రాం ఎప్పుడు హేళన చేసిన కూడ ఈ ముసల్మానులు జోరుజోరుగా నవ్వుకునేవారు. లేఖ్రాం ఎప్పుడు హుజూర్ ను వ్యతిరేకిస్తూ పత్రికలలో, సంచికలలో చెడుగా ప్రచురించినా కూడ ముస్లిం పాత్రికేయుల రచనలు కూడ లేఖ్రాంను బలపరుస్తూ రచించబడేవి. భారతదేశంలో ఎల్లప్పుడు ఆర్యుల వైపు నుండి మరియు ముసల్మానుల వైపు నుండి ఒకే అలికిడి వినిపించేది. అదేమనగా, (నవూజ్ బిల్లాహ్ ) మిర్జా గారి భవిష్యవాణి అసత్యముగా నిలిచింది. కాని అల్లాహ్ తాలాకు మరొకటి ఇష్టం కావున ఒకానొక సమయంలో ఆ వాగ్దాత కుమారుడి చేతులలో స్వయముగా ఆర్యులు అపకీర్తిని మూటకట్టుకొని స్వయముగా వారే లేఖ్రాం తన ప్రతి విషయంలో అసత్యుడు అని, అదే విధముగా మిర్జా గులాం అహ్మద్ తమ ప్రతి వాక్యములో సత్యవంతులు అని సాక్ష్యమిచ్చు స్థితికి చేరుకున్నారు. ముసల్మాను ఉలామాలు కూడ ఆ వాగ్దాత కుమారుడి పక్షంలో నిలబడి ప్రకటనలపై ప్రకటనలు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. అనగా ఏ బాలుడి వినాశనం కోసం ఎదురు చూస్తూ లేఖ్రాం ఈ ప్రపంచం నుండి కనుమరుగైనాడో ఆ బాలుడే నేడు ఇస్లాం యొక్క వీరుడై అన్ని మైదానాలలో ఆర్యధర్మాన్ని సమూలంగా నాశనం చేసి లేఖ్రాం ధర్మానికి అవమానం, అపకీర్తి లభించునట్లుగా ఆ వాగ్దాత కుమారుడే చేశాడని ప్రకటించారు. ఈ అంశంను గూర్చి రచనలు చేస్తూ జమీందార్ పత్రిక 24 జూన్ 1923లో ఈ విధముగా ప్రచురించింది:

"పత్రికల ద్వారా మతమార్పిడి విపత్తును గూర్చి తెలిసిన సమాచారం మేరకు ముసల్మాను వర్గీయులైనా అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు ఇస్లాంకు ఎనలేని సేవలు చేస్తున్నట్లుగా ఎంతో స్పష్టముగా బహిర్గతమవుతున్నది. త్యాగాలతో, పట్టుదలతో, సద్భావనతో, దైవం పట్లగల నమ్మకంతో వారు ఈ సేవలను చేస్తున్నారు. ఒకవేళ ఆ సేవలు భారతదేశంలో ప్రస్తుత కాలంలో అసాధారణమైన ఉదాహరణలుగా నిలువనిచో ఆయా సేవలను కించపర్చినట్లు అవమానించినట్లు అవుతుంది. మరోవైపు మన ప్రముఖ పీర్‌లు, ఆస్థాన పండితులు, ఎలాంటి చలనం లేకుండా కూర్చొగా ఈ దృడ సంకల్ప జమాఅత్ మాత్రం ఎన్నో గొప్ప గొప్ప సేవలను కొనసాగిస్తూ వస్తుంది. "

(జమీందార్ లాహోర్ 24 జూన్ 1923, వాక్యనము షేక్ నియాజ్ అలీ అడ్వకేట్ హైకోర్టు లాహోర్)

మరల 29 జూన్ 1923నాటి ప్రచురణలో ఈ విధముగా కొనియాడారు:

" ఖాదియానీ అహ్మదీయులు ఎంతో గొప్ప త్యాగాన్ని ప్రదర్శిస్తున్నారు. సుమారు వారి 100 మంది ముబల్లిఘ్‌లు బృందాలకు అమీరులుగా వ్యవహరిస్తూ అనేక గ్రామాలను అధీనపర్చుకున్నారు. వారందరు చాలా గొప్పగా సేలందిస్తున్నారు. ఈ ముబల్లిఘ్‌లు ఎలాంటి జీతం లేకుండానే, ఎలాంటి ప్రయాణ ఖర్చులు తీసుకోకుండానే సేవలు అందిస్తున్నారు. నిజానికి మేము అహ్మదీయులం కాకపోయినా అహ్మదీయుల ఈ త్యాగస్ఫూర్తిని ప్రశంసించకుండా ఉండలేక పోతున్నాము. ఏ ఉన్నత త్యాగ స్ఫూర్తిని అహ్మదియ్యా జమాఅత్ వారు ప్రదర్శిస్తున్నారో అందుకు ఉదాహరణ గతంలో లభించడం కూడ కష్టతరమే. వారి ప్రతి ఒక్క ముబల్లిఘ్ పేదవాడైనను, ధనికుడైనను ఎలాంటి ప్రయాణ మరియు భోజన ఖర్చులు లేకుండానే మైదానంలో పోరాడుతున్నారు. తీవ్ర ఎండలను, వేడి గాలులను కూడ లెక్కచేయకుండా వారి అమీర్ ఆదేశాల మేరకు సేవలందిస్తున్నారు. "

(జమీందార్ లాహోర్, 29 జూన్ 1923)

గోరఖ్‌పూర్‌కు చెందిన మషిరిఖి పత్రిక ఇలా ప్రచురించింది.

" అహ్మదియ్యా జమాఅత్ ప్రత్యేకించి ఆర్య సమాజీకుల ఆలోచనలపై గొడ్డలి పెట్టు వేసింది. అహ్మదియ్యా జమాఅత్ ఎంతో త్యాగంతో, మనస్ఫూర్తితో ఇస్లాం యొక్క ప్రచారం చేస్తూ, దాని వ్యాప్తికి ఎంతగానో కృషి చేస్తుంది. అలాంటి సేవా దృక్పథం నేటి కాలంలో మరే ఇతర ముస్లిం వర్గీయులలో కనిపించడం లేదు. " (మషిరిఖి పత్రికా, గోరఖ్‌పూర్, 15 మార్చి 1923)

కొన్ని రోజుల తరువాత మరల ఈ పత్రికా ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ ఇలా ప్రచురించింది:

" అహ్మదియ్యా జమాఅత్ యొక్క ఇమాం మరియు మార్గదర్శకుల నిరంతర ఉపన్యాసాల, రచనల ప్రభావం వారి అనుచరులపై చాలా గాఢముగా పడింది. ఈ జిహాద్‌లో నేడు అందరికంటే ఎక్కువ ఈ వర్గం వారే ముందు ఉండడం కనిపిస్తుంది. అహ్మదియ్యా వర్గీయుల దృష్టిలో ఆ నూతన ముస్లిం వర్గీయులకు ఎలాంటి ప్రాధాన్యత లేకున్నను ఎందుకనగా ఆ నూతన ముస్లింలతో ఈ అహ్మదియ్యా వర్గీయులకు ఎలాంటి సంబంధం లేకుండెను. కాని ఇస్లాం అనే పేరు వారికి ఉన్నందున, ఆ సిగ్గుతోనే అహ్మదియ్యా జమాఅత్ ఇమాంకు ఉత్సాహం పెరిగింది. మరియు వారి కొన్ని ఉపన్యాసాలను చూసి నేడు కూడ అల్లాహ్ పేరు మీద ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉన్నారా? అని మనస్సు చలించిపోతుంది. ఒకవేళ మన ఉలమాలకు అహ్మదియ్యా జమాఅత్ తమ సిద్ధాంతపరమైన బోధనలను బోధిస్తుంది అనే విషయం తెలిసినచో వారు తమ ఏకీకృత జమాఅత్‌లో.......... ఇలాంటి స్వచ్ఛతను అనగా మక్కజొన్న పిండి తినండి, శనిగలు తినండి. ఇస్లాంను కాపాడండి అనే స్ఫూర్తిని నింపండి. అహ్మదియ్యా జమాఅత్ సభ్యులలో మనం ఈ స్ఫూర్తిని ఇతరుల కంటే ఎక్కువగానే చూస్తుంటాము. నమ్మకం, వాగ్దానం, ఇచ్చినమాట నిలబెట్టుకోవడం, తమ ఇమాంను అనుసరించడంలో ఈ జమాఅత్ ఒక ప్రత్యేకమైనది. గౌరవనీయులైన మిర్జా గారు మరియు వారి జమాఅత్ సభ్యులు గట్టి నమ్మకం, త్యాగస్ఫూర్తితో ముసల్మానులమైన మనకు త్యాగాల పౌరుషాన్ని రేకెత్తిస్తున్నారు. ముసల్మానుల విశిష్ట లక్షణాలైన న్యాయబద్ధత, న్యాసబద్ధతలు నేడు మనకు వారిలో కనిపిస్తున్నాయి. అహ్మదియ్యా జమాఅత్ యొక్క అనుగ్రహాలు మరియు త్యాగాలు వారి న్యాయబద్ధత మరియు రాబడి ఖర్చుల భాగాలు సరిచేయడం మరియు క్రమబద్ధత అందరి కంటే ఎక్కువ ప్రశంసనీయమైనవి. ఈ కారణం చేతనే రాబడి తక్కువ ఉన్నప్పటికి వీరు చాలా గొప్ప గొప్ప ఘనకార్యాలను నిర్వహిస్తున్నారు. "(మషిరిఖి పత్రికా గోరఖ్‌పూర్, 29 మార్చి 1923)

అదే విధముగా అమృతసర్‌కు చెందిన వకీల్ పత్రికా కూడ ఇలా వ్రాసారు:

" అహ్మదియ్యా జమాఅత్ విధానాలు ఎంతో ప్రశంసనీయమైనవి. వారిని ఇబ్బందులకు గురి చేసినా కూడ ఇస్లాంను ఈ గాయం నుండి రక్షించాలనే ఉద్దేశంతో ఈ పరస్పర పోరాటాలను వీడి ఇస్లాంను కాపాడడం కోసం స్వయముగా ముస్లిం పెద్దలలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. అన్ని విధాలుగా సేవలు చేయడానికి సిద్ధముగా ఉన్నారు. ...... ఖాదియాన్‌కు చెందిన అహ్మదియ్యా జమాఅత్ వారు చాలా గొప్పగా సేవచేయుచున్నారని మేము నిరభ్యంతరముగా ప్రకటిస్తున్నాము. "

(వకీల్ పత్రికా, అమృతసర్ 3 మే 1923)

మౌల్వీ ముంతాజ్ అలీ గారు తహ్‌జీబున్నిసా పత్రికా సంపాదకులు లాహోర్ గారు ఇలా వ్రాస్తున్నారు:

" మతం మారుతున్న ముస్లింలకు ప్రచారం చేయుటకు అన్ని ముస్లిం వర్గాలకు చెందిన వారు తమ తమ ప్రతినిధులను పంపినట్లు నేను విన్నాను. కావున ఏ వర్గానికి చెందిన ముబల్లిఘ్‌లు ఎక్కువగా విజయాన్ని సాధిస్తున్నారో తెలుసు కోవడానికి నేను ప్రయత్నించగా, పరిశోధించి చూడగా, ప్రచార కార్యక్రమాలలో అందరి కంటే ఎక్కువగా అహ్మదియ్యా ముబల్లిఘ్‌లు విజయాన్ని సాధిస్తున్నారని తెలిసింది. అందుకే ఈ తహ్‌జీబ్ సోదరీమణులకు అభ్యంతరం లేనిచో వారు ఈ ముబల్లిఘ్‌లలో ఒకరి ఖర్చునైన చెల్లించుటకు వారిని ముందుకు తీసుకరావాలని నేను కోరుకున్నాను. కాని ఇంతలోనే మన ఉలమాలు అహ్మదియ్యా వర్గీయులందరు అవిశ్వాసులే అని, వారి అవిశ్వాసం మల్కానా రాజ్‌పుత్‌ల అవిశ్వాసం కంటే చాలా భయంకరమైనది అని ప్రకటన చేశారు. "

(రిసాలా తహ్‌జీబున్నిసా లాహోర్ 2 మే 1925)

ఇవి ముస్లిం పత్రికల సాక్ష్యాలు. హిందువుల పత్రికలలో కొన్నింటి రచనలు కూడ ఆమోదయోగ్యముగానే ఉన్నాయి. ఇస్లాంను కాపాడుకునే ప్రయత్నంలో వారికి ఎవరు ఎక్కువ నష్టాన్ని కల్గించారో, ఎవరి ప్రతి దాడుల వలన వారి యదలు చిల్లులు పడ్డాయో వంటి అంశాలను వారే స్పష్టముగా వ్రాయగలరు. కావున వారి పదాలలోనే వినండి!.

దేవి సమాజానికి చెందిన జీవన్ నత్ అనే పత్రికా లాహోర్ నుండి ఇలా ప్రచురించింది.

" మల్కానా రాజ్‌పుత్‌లను శుద్ధి చేస్తుండగా దానిని అడ్డుకొని, మల్కానా వంశీయులలో మరల ఇస్లాంను గూర్చి ప్రచారం చేయుటకు అహ్మదియ్యా సభ్యులు ప్రత్యేక ఉత్సాహాన్ని చూపారు. కొన్ని వారములే క్రిందనే ఖాదియాన్ వర్గపు నాయకుడు మిర్జా మహ్‌మూద్ అహ్మద్ గారు 150 మంది సభ్యులను 3 నెలల కోసం మల్కానా ప్రాంతీయులలో స్వచ్ఛందముగా సేవ చేయుటకు ముందుకు రావలెనని, వారు స్వయముగా తమ మరియు తమ కుటుంబీకుల ఖర్చులను వారి రాకపోకల

ఖర్చులను కూడ భరించాలని, ఏ నాయకుని ఆధ్వర్యంలో పని చేయమని సూచించిన ఆ నాయకుని ఆద్వర్యంలో పని చేయుటకు సిద్ధముగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో తెలిసినదేమనగా పిలుపునిచ్చిన కొన్ని రోజులలోనే 400లకు పైగా సభ్యులు ఈ నిబంధనలతో సేవ చేయుటకు సిద్ధముగా ఉన్నామని దరఖాస్తులను పంపారు. వారిలోని మూడు బృందాలలో 90 మందితో కూడిన ఒక బృందం ఆగ్రా ప్రాంతానికి చేరుకొని, ఎంతో వేగవంతముగా మల్కానా వంశీయులలో తమ ప్రచార కార్యక్రమాలను ప్రారంభించింది. ఆ నూతన ప్రాంతాల పరిసరాలను తెలుసుకోవడానికి ఆ బృందంలో ఉన్నటు వంటి గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించిన నవయువకులు తమ సామాగ్రిని తమ నెత్తిన పెట్టుకొని తీవ్ర ఎండలో కూడ కాలి నడకన నడుస్తూ ఆ ప్రాంతం మొత్తాన్ని పర్యటించారు. తమ మత ప్రచారం కోసం వారి ఉత్సాహం వారి త్యాగం ఎంతగానో ప్రశంసనీయమైనది.”

(జీవన్ నత్ పత్రికా, లాహోర్ 24 ఏప్రిల్ 1923)

బరేలీకి చెందిన ఆర్యపత్రికా 1 ఏప్రిల్ 1923న ఇలా ప్రచురించింది.

“ నేడు మల్కానా రాజపుత్రులను …….. తమ పూర్వపు రాజపుత్రుల వంశీయులలో కలువకుండా అడ్డుకోవడానికి (అనగా ఇస్లాం మతంను వీడకుండా కాపాడుకోవడం కోసం) ఎన్ని ఇస్లామీయ సంస్థలు, జమాఅత్‌లు పని చేస్తున్నాయో వాటిలోఖాదియాన్‌కు చెందిన అహ్మదియ్యా జమాఅత్ యొక్క ప్రయత్నాలను, కృషి చూసినచో నిజంగా ప్రశంసించకుండా ఉండలేము.”

“ హిందుధర్మము మరియు సంస్కరణ ఉద్యమం” యొక్క సంపాదకులు అంగీకరిస్తూ ఇలా ప్రచురించారు.

“ఆర్య సమాజం వారు శుద్ధి కార్యక్రమమును అనగా పరిశుద్ధులను చేయు పనిని ప్రారంభించారు. ఈ క్రమంలో ఆర్య సమాజీకులు మరియు ముస్లిం వర్గీయులలోని ఒక ప్రచార బృంధం అనగా ఖాదియానీ వర్గీయులు పోటి పడ్డారు. వేదాలు దైవగ్రంథాలని, అన్నిటికంటే ముందుగా ఆకాశం నుండి అవతరించిన వుటలని, సంపూర్ణ జ్ఞానాన్ని కల్గియున్నాని అర్యులు వాదించగా, ……..ఖాదియానీయులు మాత్రం ఖుర్‌ఆన్ షరీఫే దైవ గ్రంథమని, ముహమ్మద్ (స) ఖాతమున్నబియ్యీన్ అని వాదించారు. ఈ వాదోపవాదాల వలన ఏ క్రైస్తవుడు గాని, ఏ ముసల్మానుడు గాని ఇకపై ఆర్య సమాజంలో చేరలేని పరిస్థితి ఏర్పడింది.”

(హిందుధర్మము మరియు ఇస్లాహీ తహ్‌రీక్ పుట 23-24)

శుద్ధికి వ్యతిరేకముగా చేపట్టిన కార్యక్రమ ప్రభావం ఎంతటి తీవ్రమైన దూరమైన ప్రభావాన్ని చూపిందనగా, మిర్జా బషీరొద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ గారి గొప్ప నాయకత్వపు ఆధరణ వలన ఆర్య సమాజపు పండితుల మనస్సులు కుప్పకూలి పోయాయి. శుద్ధి కార్యక్రమము మొదలైంది, ముగిసిపోయింది. కాని శుద్ధికి వ్యతిరేకముగా అహ్మదియ్యా జమాఅత్ తో పోటీ పడడం వలన చేపట్టిన కార్యక్రమాల భయంకరమైన ఫలితాలు, గుర్తులు, చెడు అనుభవాలు సంవత్సరాల తరబడి ఆర్య పండితుల గుండెల్లో మిగిలిపోయాయి. ఈ క్రమంలోనే 4 సంవత్సరాల తరువాత దిల్లికి చెందిన తేజ్ అనే పత్రికా ఈ సత్యాన్ని అంగీకరిస్తూ ఇలా ప్రచురించింది:

“నా దృష్టిలో ప్రపంచం మొత్తం మీద ముసల్మానులలో అందరి కంటే ఎక్కువగా, ప్రభావవంతముగా, నిరంతరంగా పనిచేయు నట్టి జమాఅత్ ఒక్క అహ్మదియ్యా జమాఅత్‌యే. నేను మీకు సత్యాన్నే తెలుపుచున్నాను. మనం అందరం ఆ జమాఅత్ విషయంలో అజాగ్రతగా ఉన్నాము. నేటి వరకు మనం ఆ భయంకరమైన జమాఅత్‌ను అర్థం చేసుకోవడానికి కూడ ప్రయత్నించలేదు.”

(తేజ్ పత్రికా, దిల్లి 25 జులై 1927)

ఆ పత్రికయే మరల ఈ విధముగా ప్రచురించింది:

“ నేటి నుండి 30, 40ల సంవత్సరాల క్రిందికి వెళ్ళినచో ఈ జమాఅత్ పూర్తిగా ప్రారంభదశలోనే ఉన్నది. ఆ కాలంలో హిందువులు మరియు ముస్లింలు ఆ జమాఅత్‌ను ఎంత చులకనగా చూసేవారో, ఎంతగా హేళన చేసేవారో చూడండి. హిందువులను ప్రక్కన పెట్టినచో ముసల్మానులే వారిని ఎల్లప్పుడు అవహేళన చేసేవారు. వారికి శాపనార్థాలు పెట్టేవారు, అవమాన పరిచేవారు. ఈ జమాఅత్ తన ప్రారంభ కాలంలో ఏయే కార్యక్రమాలను చేపట్టాలని బాధ్యతలు తీసుకున్నదో నేటికి వాటిలో అధికశాతం కార్యక్రమాలను పూర్తి చేసిచూపింది. ఆ కాలంలో అహ్మదీయులు ఆయా పనులకు శ్రీకారం చుట్టినప్పుడు అందరు వారిని పిచ్చివారిగా భావించారు. వారిది మూర్ఖత్వం అని నవ్వుకున్నారు. కాని ఘటనలు తెల్పు వాస్తవమేమనగా, వారిని హేళన చేసినవారే మూర్ఖులు, అజ్ఞానులు అని తేలిపోయింది. ఈ విషయంలో క్రైస్తవ మిష్నరీలు ఎంతో వివేకంతో వ్యవహరించారు. ……. అహ్మదీయులు యూరప్ మరియు అమెరికాలో అడుగు పెట్టారో లేదో ఫాద్రీలందరు కలిసి కట్టుగా వారిని ఎదురించుటకు సిద్ధమైనారు. ”

(తేజ్ పత్రికా, దిల్లి 25 జులై 1927)

ఇక్కడ ప్రస్తావించవలసిన మరొక విషయమేమనగా, ఇలాంటి జమాఅత్ ఒంటరిగా క్రైస్తవ ప్రపంచంపై ఎంతో ధైర్యముగా, విరోచితముగా, విశ్వాస భరితముగా దాడులు చేసింది. ఫాద్రీలు వాటిని ఎదుర్కొనుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి జమాఅత్‌ను గూర్చి ఈ జమాఅత్ క్రైస్తవ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జమాఅత్ అని ఆరోపణలు చేస్తున్నారు. సత్యాన్ని వ్యక్తపర్చడంలో మొహమాటం పడకూడదు. కొందరి దృష్టిలో ఇందుకు ఎలాంటి హద్దులే లేవు.

శుద్ధి కార్యక్రమం చేపట్టిన 6 సంవత్సరాల తరువాత కూడ అహ్మదియ్యా జమాఅత్ ప్రచార విధానాలు హిందు ధర్మం కోసం చాలా ప్రమాదకరం అనే భావ జాలాన్ని వ్యక్తపరుస్తూ మహాషా క్రిషన్ ఇలా ప్రమాద ఘంటికలను మ్రోగించారు.

“ ఇక్కడ ఉన్న సమస్య ఏమిటనగా, హిందువులకు తమ దేశంలో ఉన్న టు వంటి ఒక జమాఅతుతోనే చాలా ప్రమాదం ఉన్నది. ఆ ప్రమాదం ఎంత భయంకరమైనదనగా దాని ఫలితాలు వెలువడినచో ఆర్యజాతి మొత్తం నామరూపాలు లేకుండా కనుమరుగు కవచ్చును. ఆ ప్రమాదం. వారి వ్యవస్థ, ప్రచారం వలన గలదు. ముసల్మానుల వైపు నుండి ఈ పని ఎంత వేగంగా కొనసాగుతున్నది అనగా హిందువులు అడుగులు చలించిపోయాయి. హిందువుల సంఖ్య సంవత్సరం సంవత్సరానికి తగ్గుతున్నది. ఒకవేళ దీనిని అడ్డుకోలేక పోయినచో ఒకానొక కాలంలో ఆర్య ధర్మము పేరును తలచుకునేవారుకూడ ఎవరు మిగలరు. ”

(ప్రతాప్ లాహోర్, 21 అక్టోబర్ 1929)

ఆలోచించి చూడండి! కొన్ని సంవత్సరాల క్రితమే ఆర్య సమాజం వారు ఎలాంటి వాగ్దానాలు చేశారు?. ఏ విధముగా పొగరు చూపారు?. ముసల్మానులను నిస్సహాయులుగా, ఏకాకులుగా భావించి తమ పూర్తి బలంతో బలగంతో దాడులు ప్రారంభించారు. తమ బలంను చూసుకొని గర్వముతో ఇలా ప్రకటనలు చేశారు.

کام شدھی کا کبھی بند نہ ہونے پائے
ہندو! تم میں ہے اگر جذبۂ ایماں باقی
بھاگ سے قوموں کو یہ وقت ملا کرتے ہیں
رہ نہ جائے کوئی دنیا میں مسلماں باقی

కాని అహ్మదియ్యా జమాఅత్ జిహాద్ మైదానంలోకి అడుగు పెట్టగానే ఆర్య సమాజం వారు దానిని తమ అస్థిత్వానికి ప్రమాదకరంగా భావించారు. అది కూడ సాధారణ ప్రమాదకరం కాదు, ఎంత భయంకరమైన ప్రమాదం అనగా ఆర్య సమాజ మేధావులు కూడ “ దానితో ఢీకొన్నచో ఆర్య జాతియే నామరూపాలు లేకుండా పోతుందని ” పదే పదే ప్రకటనలు చేశారు.

ఎంతటి ఆశ్చర్యకర ఘటన ఇది. ఏ బాలుదు నామరూపాలు లేకుండా పోతాడో అని లేఖ్రాం ప్రకటించాడో నేడు ఆ బాలుడి వలనే వారి ధర్మం భయంకరమైన ప్రమాదానికి గురైనది. ఒక విధముగా చెప్పదలచినచో వారి జాతి మొత్తం నామరూపాలు లేకుండా పోతుందనే అంతటి భయం నెలకొన్నది. ఈ సత్య ప్రకటనలో మేధావులకు ఎలాంటి గుణపాఠం కనిపించడం లేదా?. ఆర్యసమాజం అంగీకరించిన తమ ఓటమిలో ఆ జాతి పండిత పామరులకు కూడ ఎలాంటి సంకేతం కనిపించడం లేదా?.(ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 2, పుట 311-334, ప్రచురణ 2006, ఖాదియాన్)

సమాప్తం:-

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకో దలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించినాడు. ఆ మార్గం ఏమిటనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శ మును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూపుటకు, దానిని మనం అర్థం చేసుకొనుటకు, దానిక నుగుణముగా ఆచరించుటకు అతడు అనుచర వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసాడు.

## అహ్మదియ్య ముబల్లిఘీల ప్రయాణపు విశ్వాసభరిత దృశ్యాలు  మరియు 22 మంది ముబల్లిఘీల ప్రయాణం.

**(అల్ ఫజల్ ఖాదియాన్ నుండి సేకరణ)**

24 మార్చి రోజున 10 గంటలకు  సయ్యదినా హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి యల్లాహ్ తాలా అన్హ్ గారికి బృందాల అమీర్ మరియు అహ్మదియ్య దావత్ వ తబ్లిఘ్ ఖాదియాన్ ప్రస్తుత నివాసం ఆగ్రా గారి నుండి టెలిగ్రాం వచ్చింది.  సారంశమే మనగా మాకు మరో 20 మంది ముబల్లిఘీల అవసరం ఉన్నది. హుజూర్  వెంటనే ఖాదియాన్‌లోని అహ్మదీయులందరికి ఆ సమాచారాన్ని అందించి, అహ్మదియ్య సభ్యులు వెంటనే  మస్జిద్ ముబారక్‌లో ఏకం కావాలని ఆదేశించారు. ఈ వార్త విద్యుత్ కంటే వేగంగా ఖాదియాన్ మొత్తం వ్యాపించింది. చూస్తుండగానే అహ్మదియ్య సభ్యులు  మస్జిద్ ముబారక్‌కు చేరుకున్నారు. యువకులు చేరుకున్నారు అని హుజూర్‌కు సమాచారంను అందించడం జరిగింది.

హుజూర్  మజ్లిస్ ముషావరత్ నుండి బయలు దేరి మస్జిద్ ముబారక్‌కు చేరుకున్నారు. మజ్లిస్ సభ్యులందరు కూడ హుజూర్‌తో వచ్చారు.  హ(జ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్  ఎం.ఏ గారి వద్ద కొన్ని ముఖ్యమైన కాగితాలు ఉన్నాయి.  ఇస్లాం సైనికుడు వచ్చాడు. మస్జిద్ మొత్తం ఎలా మారిందనగా చూడడానికి ఖాళిగా ఉన్నట్లు ఉన్నది. అక్కడ కూర్చున్న వారందరు మనషులుగా కాకుండా శిలలుగా  ఉన్నారు.

హుజూర్ మస్జిద్‌లోని మెహ్‌రాబ్‌లో కూర్చున్నారు. తోహిద్ కలిమా మరియు రిసాలతే ఖతమియ్యత్ మరియు ఫాతిహా అధ్యాయం పఠనాంతరం ధర్మము కొరకు ధనమును, సమయాన్ని త్యాగం చేయాలని హితోపదేశం చేశారు. అవి విధి, విధికి ప్రతిరూపం, నవాఫిల్‌లను గూర్చి వాస్తవాలను వివరించారు.  మరల ఇలా తెలిపారు. విశ్వాస భవనాన్ని సంపూర్ణం చేయడం కోసం మానవుని శక్తికి అప్పగించిన నవాఫిల్‌ను తప్పకుండా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉపన్యాసం మొత్తం ప్రచురించబడింది.  జమాఅత్ సభ్యులు కూడ ఆ ఉపన్యాసాన్ని విన్నారు, చదివారు. చివరిలో హుజూర్  20 మంది యువకుల అవసరం ఇస్లాంకు ఉన్నది, వారిపై సూర్యుడు ఖాదియాన్ బయట అస్తమించాలి అని తెలిపారు.

హుజూర్ నోటి నుండి ఈ ఆంశానికి చెందిన పదాలు వెలువడడంతోనే అక్కడ ఉన్నవారందరిపై ఒక ప్రత్యేక స్థితి ఆవహించింది. మరియు ధార్మిక సేవా దృక్పథపు ఉత్సాహంతో వారి ముఖాలు కళకళలాడసాగాయి. ప్రతి బాలుడు మరియు పెద్ద వారు ఈ సేవకొరకు అందరికంటే ముందుగా తాను అడుగు వేయాలని ఆలోచించసాగారు. ఆ సేవకు వెళ్ళేవారిలో తన పేరు కూడ స్వీకరించబడాలని కోరుకోసాగారు. నలువైపుల నుండి గట్టిగట్టిగా మాటలు వినబడసాగాయి. " హుజూర్ నేను సిద్ధముగా ఉన్నాను." " నన్ను పంపండి." లేదా " హ(జ్రత్ నన్ను ఆదేశించి చూడండి!. " " హ(జ్రత్ నా అభ్యర్థనను స్వీకరించండి" " మీ సేవకుడు సిద్ధముగా ఉన్నాడు. " హుజూర్ ఇలా అన్నారు. ఏ సభ్యులైతే అభ్యర్థనలు చేస్తున్నారో వారు తమ పేర్లను వ్రాసి ఇవ్వండి. అప్పుడు కాగితాలు మరియు పెన్సిల్‌ను వెదకడం మొదలు పెట్టారు. కొందరు కాపిలను చింపుతున్నారు. కొందరు పుస్తకాల అంచులను చింపుతున్నారు. కొందరు లిఫాఫా యొక్క కాగితపు ముక్కపై తమ పేరును వ్రాస్తున్నారు. కాగితాలు సరిపోకపోవడంతో  ఒకే కాగితం ముక్కపై రెండు రెండు పేర్లు వ్రాసి పంపుతున్నారు. ఇలా కూడ వారి ఉత్సాహం చల్లారిపోలేదు. కాగితాలు, పెన్నులు అయిపోయాయి. పత్రికల అంచున కూడ పేర్ల పట్టికను వ్రాసి ఇచ్చారు. నా కుమారుడు సిద్ధముగా ఉన్నాడని తండ్రి పలుకుతున్నాడు. పెద్ద సోదరుడు తనకు తాను నేను సిద్ధముగా ఉన్నాను అని పలుకుతున్నాడు. దానికి తోడుగా హుజూర్ నా తమ్ముడు కూడ ఉన్నాడు అతనికి కూడ అవకాశాన్ని కల్పించండి అని వేడుకుంటున్నాడు. అంతలోనే ఎవరికి వారే విన్నవించుకోవాలని మరల ఆదేశించారు. అందుకు నేను ఇక్కడి వస్తున్నందున అతనికి ఫలాన పని మీద పంపాను, అతడు వెళ్ళడానికి సిద్ధము ఉన్నాడని నాకు తెలుసు అని అందరు విన్నవించుకోసాగారు. అందుకు మరల ప్రతి ఒక్కరు ఎవరికి వారే అభ్యర్థించుకోవాలని ఆదేశించారు. పేర్లు వ్రాసుకున్నారు. ఆ కాగితపు ముక్కలు హ(జ్రత్  ఇమాం గారి చేతికి అందుచున్నాయి. హ(జ్రత్ సాహెబ్జాదహ్  మిర్జా బషీర్ అహ్మద్ గారికి ఎవరి పేర్లను ప్రస్తావించడం జరుగుతుందో వారి పేర్లను వ్రాసి పెట్టండి అని ఆదేశించారు. హుజూర్ పేర్లను చదివి వినిపిస్తున్నారు. హ(జ్రత్ సాహెబ్జాదహ్ గారు వారి పేర్లను వ్రాస్తున్నారు.

మేము 25 మార్చి నాటి అల్ ఫజల్‌లో మదీనతుల్ మసీహ్‌లో వ్రాసాము. 60 నుండి 70 వరకు విన్నపాలు వచ్చాయి. కాని ఇప్పుడు లెక్కించి చూడగా 119 మంది సభ్యులు ఆ రోజే అసర్ కంటే ముందు వెళ్ళడానికి తమను తాము సిద్ధము చేసుకున్నారు. ఎన్నుకోబడిన వారి పేర్ల పట్టిక సిద్ధమైనది. హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. ఇప్పుడు నేను ఎవరి అభ్యర్థనలు నా వరకు చేరినాయో ఆ సభ్యుల పేర్లను ముందుగా చదివి వినిపిస్తాను. కావున ముందుగా అభ్యర్థించుకున్న వారి పేర్లు చదివి వినిపించడం జరిగింది. ఆ తరువాత వారిలో నుండి ఎన్నుకోబడిన వారి పేర్లును కూడ చదివి వినిపించడం జరిగింది. ఈ 20 మంది సభ్యులు వేరుగా ఉన్నారు. ఆ టెలిగ్రాం రాక ముందే ఇద్దరు వ్యక్తులను పంపాలని ముందుగానే నిశ్చయించుకున్న తీర్మాణం ఆమోదం పొందినది. అనగా ఒకరు మౌల్వీ చౌద్రి ముహమ్మద్ అబ్దుస్సలాం ఖాన్  కాట్ ఘుడి ఫాజిల్ హిందు లిటరేచర్ గారు. మరొకరు  మౌల్వీ అబ్దుస్సమద్  పట్యాల్వి " నేహ్ కలంక్ అవతార్ " రచయిత గారు. వీరు ఆ సమయంలో కూడ తమ పేరును అభ్యర్థించుకోవడం జరిగింది. బృందంతో పాటు వారిని కూడ బయలు దేరుటకు సిద్ధముగా ఉండమని ఆదేశించడం జరిగింది.

ఆ తరువాత హుజూర్  బయలు దేరు వారి కోరకు దుఆ చేయించారు. సేవకుల కొరకు  మరియు అక్కడ ఉండేవారి కొరకు . ఎవరైతే ఏదో ఒక పని కారణంగా తమ పేర్లను వ్రాయించలేని వారి కొరకు కూడ. అల్లాహ్ తాలా వారందరికి కూడ ధార్మిక సేవ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. వారి మార్గంలో ఎదురయ్యే ఏ రకమైన ఆటంకమైనా కూడ దానిని దూరం చేయును గాకా!. చాలా సమయం వరకు దుఆ చేశారు. సమావేశం ముగిసింది. బయలు దేరు వారు ధార్మిక సేవ కోసం బయలు దేరుతున్నందుకు సంతోషంగా ఉన్నారు. కాని తమ పేర్లను అభ్యర్థించుకున్న కూడ అవసరం తీరిపోయినందున వారు ఈ సారికి ఎన్నుకోబడనందున వారందరు సంతోషరహితముగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఒకరి నోటి నుండి ఈ వాక్యములు వెలువడినాయి.

یارانِ تیز گام نے محمل کو جا لیا

ہم محو نالہ جرس کارواں رہے

మొత్తానికి తమ అదృష్టపు తీర్మాణంను విన్న తరువాత వారు కొంత నిరుత్సాహ పడ్డారు. వారికి మొదటి ప్రాధాన్యత దక్కలేదని చింతకల్గింది. కాని వారి సోదరుల అదృష్టాన్ని చూసి సంతోషించసాగారు.  బయలు దేరు వారు కూడ మన సోదరులే కదా! వీరు పోరాడుటలో మొదటి వరుసలో ఉన్నారు అని ఆలోచించారు. ఈ క్రమంలో నలువైపుల నుండి బయలు దేరువారికి శుభములు, అభినందనలు అని తెలుపసాగారు. ఆ లింగనం చేసుకున్నారు. దుఆలలో గుర్తుంచుకొమ్మని అభ్యర్థించు కున్నారు. బయలు దేరు వారి కోసం దుఆలు చేయమని కోరసాగారు. ఇప్పటి వరకు బయలు దేరని వారు కూడ ఇక ముందు సేవ చేయడం కోసం బయలు దేరు అవకాశం రావాలని. బయలు దేరువారు ఇస్లాం సేవచేయాలనే మత్తులో ఉన్నారు. సభ్యులను కలిసేవారు. సంతోషంగా ఉండేవారు. వారి అదృష్టంపై అవదులు లేని సంతోషంతో వెలిగి పోతున్నారు. మొత్తానికి ఒక అద్భుత స్థితి నెలకొన్నది. దానిని వర్ణించుటకు పదాలు లేకుండెను. ఆః కన్నులు ఆ దృశ్యాలను చూశాయి, మనస్సులో రూపాన్ని చిత్రించుకున్నాయి.

ముబారక్ సలామతి అనే ఉచ్చరణలు ముగిసాయి. బయలు దేరు వారు ఏర్పాట్లు చేసుకోవడం కోసం ఇళ్ళకు వెళ్ళారు. 2 గంటల కంటే ముందు నుండి మస్జిద్ ముబారక్ క్రింద ఏకం కావడం ప్రారంభించారు. వారిలో కొందరి ప్రయాణం చాలాదూరంగా ముగిసినట్లుగానే ఉన్నది. కాని వారి సామాగ్రి చాలా తక్కువగా ఉన్నది. ఒకటి క్రింద పర్చుకునే దుప్పటి, కొన్ని జతల బట్టలు. ఆ దుస్తువులను కూడ ఆ దుప్పటిలోనే చుట్టుకున్నారు. వాటితో పాటు కొన్ని అవసరం ఉన్నటు వంటి పుస్తకాలు. చాలా మంది ఖుర్ఆన్ కరీంను తమ మెడలో వేసుకున్నట్లుగా

పట్టుకున్నారు. అంతలోనే అసర్ నమాజ్ సమయమైనది. మస్జిద్ ముబారక్ నమాజ్ చేయువారితో నిండిపోయింది. పై కప్పుపై కూడ నమాజ్ చేశారు. నమాజ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్హు గారు చదివించారు. మస్జిద్ క్రింది వీధి అహ్మది సభ్యులతో నిండిపోయింది. బయలు దేరునట్టి బృందాన్ని వీక్షించాలని అందరి కోరిక. కావున ఇస్లాం సైన్యాధికారి తమ ప్రియమైన యువకులకు వీడుకోలు పలకడం కోసం ఇంట్లో నుండి బయటికి వచ్చారు. మానవ నదిలో అలలు ఎగిసి పడుతున్నాయి. వారు అందరి కంటే ముందుగా ఉన్నారు. ఇప్పుడు ఉత్సాహం, అభిమానం, సిద్ధాంతం, స్వచ్ఛతను చూసినచో ఒక వ్యక్తి మరొక వ్యక్తిపై పడుతున్నాడు. ప్రతి ఒక్కరు తానే తమ ప్రియతమ ఇమాంకు సమీపంలో ఉండాలని ప్రయత్నించ సాగారు. హుజూర్ వేగంగా నడిచే వారు కావున సభ్యులు కూడ వేగంగా నడవడానికి పోటిపడసాగారు. ఈ క్రమంలో కూడ ప్రతి ఒక్కరు ఇతరుల కంటే ముందుగా ఉండాలని హుజూర్ గారి మాటలను వినాలని ప్రయత్నించసాగారు. అందువలన దుమ్ములేవసాగింది. ఆ దుమ్ము ఆకాశంలో మేఘంలా మారిపోయింది. ఇలా చేయడం వలన హుజూర్‌కు బాధ కల్గి ఉండవచ్చును అనుటలో ఎలాంటి సందేహం లేదు. కాని వారి ఔనత్యాన్ని చూడండి. ఆ అభిమానపు ప్రియుల మనస్సులు ఎక్కడ చిన్నబడిపోతాయే అని హుజూర్ వారి వైపు కోపంగా చూడనేలేదు.

ఒకటిన్నర పావు తక్కువ రెండు మైళ్ళ దూరం ఈ విధముగానే ప్రయాణం సాగింది. మార్గమధ్యలో హుజూర్ కొన్ని సలహాలు సూచనలు చేశారు. అల్లాహ్ తాలా వాటిపై ఆచరించు భాగ్యమును మనందరికి కల్పించు గాకా!.

మూల మీద ఉన్న బావి వరకు చేరుకున్నారు. అందరు గుమికూడారు. ఇస్లాం సైన్యాధ్యాక్షుడు ఆ గుంపు మధ్యలో నిలబడి ఉన్నారు. సభ్యులను కూర్చోబెట్టడం జరిగింది. బయలు దేరు వారిని ఒక వలయంలో కూర్చోబెట్టడం జరిగింది. ఖాదియాన్ వైపు తిరిగి చూడగా దూరం వరకు కూడ తెల్లటి తలపాగలే కనిపించ సాగాయి. సభ్యులందరు ఏకం కావడం కోసం ఎదురు చూడడం జరిగింది. బయలు దేరు వారి అమీర్ బృంద సభ్యుల హాజరు తీసుకోగా ఇద్దరు ముగ్గురు ఇంకా వెనకాలే నడుస్తూ వస్తున్నట్లుగా తెలిసింది. వారిని గట్టిగా పిలిచారు. వారు కూడ వచ్చారు. వలయంలో కూర్చున్నారు. సమయం గడిచిపోతున్నది. వీడ్కోలు పలుకుటకు వచ్చేవారి పరంపర ఇంకా కొనసాగుతూనే ఉన్నది. అందువలన హుజూర్ అల్లాహ్ తాలాను స్మరించుకుంటూ కొన్ని ఉపదేశాలను వినిపించసాగారు. అందులో అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలపాలని సూచించడం జరిగింది. మరల ఇలా తెలిపారు. అల్ హందులిల్లాహ్ పలకడానికి మనమే అర్హులము. ఎందుకనగా మనకు అతని ధర్మం యొక్క సేవ చేసుకొను భాగ్యము లభిస్తున్నది. ఆ తరువాత అధికముగా దుఆలు చేయాలని సూచించడం జరిగింది. దేవుని సహాయసహకారాలు లేనిదే ఏ పని కూడ శుభప్రదము కాదని, ప్రయోజనం లభించదని, అందులో సత్ఫలితాలు రావని తెల్పడం జరిగింది. మరల ఇలా అన్నారు. మీరు బలహీనులు. కాని బలవంతుడితో అనుబంధాన్నిపెంచుకో. ఫలితముగా ఆకాశం నుండి మీకు శక్తి లభిస్తుంది. ఎందుకనగా ఆర్య పత్రికలు ఒక ప్రణాళిక ప్రకారం ఒక నూతన అల్లరులకు శ్రీకారం చుట్టాయి. అనగా అహ్మదీయులు అన్ని చోట్ల అల్లరులు సృష్టిస్తున్నారు అని వ్రాస్తున్నారు. నిజానికి ప్రపంచానికి తెలుసు ప్రతి చోట అహ్మదీయుల సంఖ్య చాల సల్పముగా ఉన్నది. ఎక్కువ ఎక్కువగా వందకు మించిన సంఖ్య ఏ నగరంలో లేదు. అది కూడ రెండు మూడు నగరాలు మాత్రమే. నిజానికి అహ్మదీయుల కేంద్రమైన పంజాబ్‌లోని అనేక నగరాలలో కూడ చాలా తక్కువ సంఖ్యలో అహ్మదీయులు ఉన్నారు. ఇక గ్రామీణా ప్రాంతాల విషయంలో చూసిన కూడ అదే పరిస్థితి. ఒకవేళ లెక్కించబడినచో చాలా కష్టముగా ఒక పది గ్రామాలలో ఆయా గ్రామాలు మొత్తం అహ్మదీయులతో నిండి ఉండవచ్చును. మరో 20 నుండి 30 గ్రామాలలో సగంగాని సగానికి కొంచం ఎక్కువగాని గ్రామ సభ్యులు అహ్మదీయులుగా ఉండవచ్చును. నిజానికి గ్రామాలలో కూడ అహ్మదీయుల సంఖ్య ఇతర జాతుల దృష్ట్యా చూసినచో చాలా తక్కువగానే ఉన్నది. అందు భిన్నముగా చూసినచో హిందువులే అన్ని చోట్ల ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఆర్థిక పరంగా, సంపద పరంగా కూడ అహ్మదీయులే గాకుండా ముసల్మానులందరిపై వారికి ఆధిక్యత గలదు.

ఇక రెండవ విషయానికి వచ్చినచో అహ్మదీయులు గుణగణాల రీత్య ఎలాంటి వారు? అనే విషయాన్ని వారి మిత్రులు, శత్రువులు అందరికి తెలుసు. వారికి అల్లరుల నుండి దూరంగా ఉండాలని, దుష్టుల చర్యలకు దుష్టత్వములు చేయకూడదని వారికి పదే పదే నేర్పించడం జరుగుతుంది. అల్లాహ్ తాలా ఉపకారం వలన అహ్మదియ్య సభ్యులు ఆయా బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నారు. వ్యతిరేకుల కఠినత్వాన్ని ప్రేమతో ఎదుర్కొంటున్నారు. వారి రాళ్ళ దాడులకు చిరునవ్వుతో, మృదు స్వభావంతో సమాధానం ఇస్తున్నారు. వారి దూషణలకు దుఆలతో సమాధానంను ఇస్తున్నారు. ఈ కారణంతోనే అహ్మదియ్య జమాఅతు రాత్రింభవళ్ళు అభివృద్ధి చెందుతూ పోతుంది. ఇన్షా అల్లాహ్ ఒక ముందు కూడ అభివృద్ధి చెందును. అందుకే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ ప్రముఖ వాక్యమునకు అనుగుణముగా

ప్యారో ఆమవఖ్త దరస్ వ ఫా ఖామ్ న హెూ

బయలు దేరువారికి కఠినత్వంపై సహనంను పాటించమని, దౌర్జన్య పూరిత దాడులకు ప్రతి దాడులు చేయకూడదని హితోపదేశం చేశారు. మరల ఇలా తెలిపారు. దెబ్బలు తిన్న పర్వాలేదు కాని చేతులు ఎత్తకూడదు. తిట్లు విని దుఆలు చేయండి. ఈ విధముగానే మీకు విజయం లభిస్తుంది. ఉపన్యాసంకు చెందిన ఈ భాగం చాలా ఉత్సాహ వంతంగా, మనస్సును కరిగించునట్లుగా ఉన్నది. చివరిలో ఇలా తెలిపారు. బయలు దేరువారికి బహుమానంలు ఇవ్వడం సాంప్రదాయం. కావున నేను కూడ బహుమతులను ఇవ్వాలని మా కుటుంబసభ్యులు (అనగా అందులో హజ్రత్ అమీరుల్ మోమినీన్, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇరువురు రాజకుమార్తేలు. అదే విధముగా హజ్రత్ ఇమాం గారి కుటుంబ సభ్యులు) మీకు బహుమతులను పంపారు. ఆయా అభిమానుల తరుపున నేను వీటిని భాయి అబ్దుర్రహ్మాన్ గారికి అప్పగిస్తున్నాను. వీరు మార్గ మధ్యలో మీకు పంచి పెట్టేదరు. అక్కడికి వెళ్ళిన తరువాత కూడ మీరు అక్కడి అవసరాల కోసం ఖర్చు చేసుకోండి. అందుకు అక్కడ ఉన్నటువంటి సభ్యులు కూడ తమ వంతుగా ఎంతో కొంత మేరకు భాగస్వాములైనారు. ప్రతి వ్యక్తి తన స్థోమతకు తగినంత హుజూర్ గారి చేతికి ఇచ్చేవారు. హుజూర్ జజాకుముల్లాహ్ అని దానిని స్వీకరించే వారు. ఆపై తమ చేతితో ఆ బృంద అమీర్ జేబులో ఆ నగదును వేస్తూ వచ్చారు. కొందరు డబ్బులను ఇచ్చారు. కొందరు చేతిరుమాలును ఇచ్చారు, కొందరు పర్సులను ఇచ్చారు, కొందరు ఖర్మాను ఇచ్చారు, ఒక అహ్మదీ మిత్రుడు ముబల్లిఘ్‌ల కోసం మూడు నాలుగు కిలోల మిఠాయిలను ఉదయం భోజనంగా ఇచ్చారు. ముబల్లిఘ్‌ల కోసం ప్రోగైన నగదు మొత్తం 200ల రూపాయలు. ఆ తరువాత హుజూర్ చాలా సమయం వరకు బృందసభ్యుల కోసం దుఆలు చేశారు. కన్నీరు కారుతున్నాయి. మనస్సులు దేవుని ఆస్థానంలో సాష్టాంగం చేస్తున్నాయి. ఇతర కారణాల వలన వెళ్ళలేని వారు గట్టి గట్టిగా ఏడ్వసాగారు. దుఆల తరువాత అందరు తృప్తిగా ఉన్నారు. ఇమాం గారు బృంధ సభ్యులతో చేతులు కలిపారు. వారికి వీడ్కోలు పలుకుటకు రోడ్డు పైకి వచ్చారు. సభ్యులు కూడ దారిపై దూరంగా నిలబడ్డారు. బృంద సభ్యుల వరుసలకు దూరంగా ఉన్నారు. కాని తమ ఇమాం చూపుల ముందు నిలబడ్డారు. బృందం బయలు దేరాలని ఆదేశించడం జరిగింది. అందరు గట్టిగా అస్సలాము అలైకుం అని పలికి తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. దేవుని సైన్యాధ్యాక్షుడు తమ ఆధ్యాత్మిక కుమారులను చూస్తూనే, దుఆలను చేస్తూనే ఉండిపోయారు. అలా ఆ బృందం కన్నుల ముందు నుండి కనిపించనంత దూరంగా వెళ్ళువరకు చేస్తూనే ఉన్నారు. తిరుగు ప్రయాణం కూడ అదే విధముగా జరిగింది. ఏ విధముగా బృందాన్ని పంపుతున్నప్పుడు జరిగిందో అదే విధముగా. అనగా నాలుగు నాలుగు వరుసలను ఏర్పాటు చేశారు. గ్రామంలోకి ప్రవేశించునప్పుడు రెండు రెండు వరుసలలో. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ అంటే ఇది. దీనిని ప్రపంచం కాఫిర్ అంటుంది. నవూజ్ బిల్లాహ్ దజ్జాల్ అంటుంది. ఇందుకు ఉదాహరణ కూడ ఎక్కడైనా ఉన్నదా?. ఏ జమాఅత్ అయినా ఇంతటి ఉత్సాహంతో ధార్మిక సేవ చేయుటకు ఇలా ముందుకు వస్తుందా?. వారి ఇమాం కూడ వారిని అంతటి అభిమానంతో సేవ చేయుటకు అంతగా ప్రేరేపించినట్లుగా ఒకవేళ ఎక్కడైనా ఉన్నచో చూపించండి. పైసలు తీసుకొని పనులు చేసేవారు చాలా మంది దొరుకుతారు. కాని ఇలాంటి వారు ఎక్కడి నుండి దొరుకుతారు. వారిలో ప్రతి ఒక్కరు తనకోసం గాని, తన కుటుంబ సభ్యుల కోసం గాని ఒక్క పైసా కూడ తీసుకోకూడదు. తన అవసరాలను తానే తీర్చుకోవాలి. తమ కుటుంబ సభ్యుల అవసరాలను కూడ తానే తీర్చుకోవాలి అనే నిబంధనతో. మరల పని ఎలా చేయాలనగా కొనుగోలు చేసిన బానిసల కంటే ఎక్కువగా. దీని ద్వారా ఈ జమాఅత్ సత్యమైన జమాఅత్, సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణలో కొనసాగు జమాఅత్ అనే ఫలితము వెలువడడం లేదా?.

(అల్ ఫజల్ పత్రికా, ఖాదియాన్ దారుల్ అమాన్, దివి 2 ఏప్రిల్ 1923, పుట 3)

సమాప్తం

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 02- 09 2023 Issue No. 5 - 6.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యద్నా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారికి అల్లాహ్ అనుగ్రహించిన ఖుర్‌ఆన్ విజ్ఞానం మరియు ఖుర్‌ఆన్ సేవా దృక్పథం.

**(మామూన్ రషీద్ తబ్రేజ్ నాయిబ్ ఇంచార్జ్ తారీఖే అహ్మదియ్యత్ శాఖ ఖాదియాన్)**

అల్లాహ్ తాలా మానవుని స్వభావంలో అంతర్లీనం చేసిన విషయమేమనగా అతడు దేనినైతే ప్రేమిస్తాడో దానిని గూర్చి పూర్తిగా పరిశోధిస్తాడు, అన్వేషిస్తాడు. దాని వాస్తవికతను తెలుసుకుంటాడు. ఒకవేళ మనం ఖుర్‌ఆన్ కరీంను గూర్చి సంభాషించుకున్నచో ఆ గ్రంథాన్ని ప్రేమిస్తున్నాను అని వాగ్దానం చేయువారు కూడ నిశ్చయముగా అలాగే ఉంటారు. ఖుర్‌ఆన్ కరీంయొక్క ఒక్కొక్క పదాన్ని క్షుణ్ణముగా అధ్యాయనం చేస్తూ దానిలో దాగిఉన్న దైవజ్ఞాన సంపద విశిష్టతలను సేకరించుతు ఉంటాడు. అలాంటి వ్యక్తిత్వమే అనగా ఎవరికైతే ఖుర్‌ఆన్ పట్ల అమితమైన అభిమానం మరియు పవిత్రమైన మనస్థత్వాన్ని కల్గిఉందురో వారే ఖుర్‌ఆన్‌కు సేవ చేయగలరు. అలా గాకుండా ఖుర్‌ఆన్ కరీంలో ఉన్నటు వంటి ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సేకరించడం అసాధ్యమే అవుతుంది. ఈ ప్రామాణికం ఒక ఖుర్‌ఆన్ ప్రేమికుడికి వర్తిస్తుంది. కాలం కూడ సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు ఈ ప్రామాణికం మేరకు ఒక స్వచ్ఛమైన ఖుర్‌ఆన్ ప్రేమికులు అని సాక్ష్యం ఇస్తుంది.

పాఠకులారా! ప్రేమ తలకు ఎక్కి మాట్లాడిస్తుంటుంది. హుజూర్ రజి గారికి ఖుర్‌ఆన్ పట్ల ఉన్న ప్రేమ వలన ఇతర ముసల్మానులు ఎవ్వరు పొందలేని ఖుర్‌ఆన్ కరీం విజ్ఞానంను మనం హుజూర్ రజి గారి ద్వారా పొందాము. ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో ముస్లేహ్ మౌవూద్ ద్వారా దేవుని గ్రంథపు స్థాయి ప్రజలపై బహిర్గతమవుతుంది అని పేర్కొనబడింది. మనం సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి జీవితంను పరిశీలించి చూసినచో 20 లేదా 21 సంవత్సరాల పిన్న వయస్సులోనే హుజూర్ రజి ఖుర్‌ఆన్ కరీం పాఠాలను బోధించడం ప్రారంభించారు. హుజూర్ రజి గారి పాఠాలను వినువారిలో ప్రముఖ అనుచరులు, ఖుర్‌ఆన్ కరీం విజ్ఞానంలో ఆరితేరిన వారు, భారతదేశంలోనే ప్రముఖ విద్యా సంస్థల నుండి విద్యను అభ్యసించిన మహాత్ములు కూడ ఉన్నారు. అలాంటి అనుచరుల ముందు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు 1910వ సంవత్సరంలో నే ఖుర్‌ఆన్ పాఠములను బోధించడం ప్రారంభించారు. 1913 వ సంవత్సరం మధ్య కాలం నుండి హుజూర్ రజి ఖుర్‌ఆన్ పాఠముల పరంపరను రోజుకు రెండు సార్లు బోధించడం ప్రారంభించారు.ఆ సమయంలో హుజూర్ రజి గారి వయస్సు కేవలం 23 సంవత్సరాలే. హుజూర్ రజి ఫజర్ నమాజ్ మరియు జొహర్ నమాజ్‌ల తరువాత పాఠములను బోధించేవారు.

(ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 1, పుట 301, ప్రచురణ ఖాదియాన్ 2005)

హుజూర్ రజి గారు మొదటి జుమా ప్రసంగాన్ని 29 జులై 1910లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు గారి జీవితంలో ఇచ్చారు. ఆ ప్రసంగంలో వారు రజి ఇన్నల్లాహా యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని సూక్తి యొక్క అమోఘమైన, విశ్వాసభరితమైన విశ్లేషణలను విడమిర్చ చేప్పారు.

భారదేశపు ప్రముఖ ధార్మిక పండితుడు, వాఖ్యానములను వర్ణించువారు మౌలాన అబ్దుల్ మాజిద్ దరియాబాది గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారిని గూర్చి ఈ విధముగా వ్రాసారు:

"ఖుర్‌ఆన్ మరియు ఖుర్‌ఆన్ విజ్ఞానమును అంతర్జాతీయ్య స్థాయిలో ప్రచురించడం మరియు ఇస్లాంను విశ్వవ్యాప్తముగా ప్రచారం చేయడం కోసం వారు చేసిన ప్రయత్నాలకు , వారి పట్టుదలతో తమ జీవితం మొత్తం చేసిన ప్రయత్నాలకు అల్లాహ్ తాలా వారికి ప్రతిఫలమును అందించుగాకా!. విజ్ఞాన పరంగా చూసినచో ఖుర్‌ఆన్ బోధనల వాస్తవాలు మరియు అద్భుత విజ్ఞానాలను వారు వివరించి, విడమర్చి చెప్పిన, అనువాదం చేసిన విధానం కూడ చాలా ప్రత్యేకమైనదిగా మరియు అసాధారణముగా ఉన్నది. "

(ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 3, పుట 168)

ఖుర్‌ఆన్ సేవలో హుజూర్ గారి అమోఘమైన విశ్లేషణలను " తఫ్సీరే కబీర్ " మరియు " తఫ్సీరే సఘీర్" ల పేర్లతో అహ్మదియ్య ప్రపంచానికి తెలుసు. ఆ విశ్లేషణలను అన్యుల ద్వారా కూడ హుజూర్ రజిను ప్రశంసించు పదాలను జాలువారునట్లుగా చేశాయి. ఈ క్రమంలోనే భారతదేశపు ప్రముఖ విద్యావేత్త అల్లామా నియాజ్ ఫతహ్‌పూరి గారు తఫ్సీరే కబీర్‌ను పఠించిన తరువాత తమ అభిప్రాయాలను, మనోభావాలను ఈ విధముగా వెల్లడించారు.

కీ॥ శే॥ అల్లామా నియాజ్ ఫతేహ్‌పూరి తఫ్సీర్ చదువుతున్న క్రమంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి తఫ్సీరే కబీర్ హూద్ అధ్యాయము వచ్చినప్పుడు వారు అగ్గిమీద గుగ్గీలంగా మారిపోయారు. కుంచించుక పోయిన విధానంలో ఇలా అన్నారు.

" తఫ్సీరే కబీర్ మూడవ భాగంను నేను ప్రస్తుతం అధ్యాయనం చేస్తున్నాను. నేను దానిని చాలా క్షుణ్ణముగా పరిశీలన ధోరణిలో చదువుతున్నాను. ఖుర్‌ఆన్ ఆధ్యాయనం చేయుటలో ఒక నూతన ఒరవడిని, ఆలోచనను వారు వ్యక్తపరిచారు. ఈ తఫ్సీర్ తన విశ్లేషణల పరంగా ఒక క్రొత్త విశ్లేషణగా చెప్పుకోవచ్చును. ఇందులో విజ్ఞానం మరియు వివేకములతో కూడ ఎంతో గొప్ప వర్ణన మనకు లభిస్తుంది. వారికి ఉన్నటు వంటి అనుభవం, వారికి ఉన్నటు వంటి దూరదృష్టి, వారిలో ఉన్నటు వంటి అసాధారణ చింతన, దివ్యదృష్టి, వారి విశ్లేషణల విధానం, వారి ఒక్కొక్క పదం నుండి ప్రత్యేకముగా మనకు కనిపిస్తున్నాయి. ఇంతకాలం నేను ఎందుకు ఈ విశ్లేషణల నుండి దూరంగా ఉన్నాను అని నాకు బాధ కల్గుతుంది. నేను వారి విశ్లేషణల భాగాలన్నింటిని చదివినిచో ఎంత బాగుండునో. నిన్ని హూద్ అధ్యాయనపు విశ్లేషణలో హజ్రత్ లూథ్ (అ) పై వారి ఆలోచనలను అర్థం చేసుకోగా మనస్సు కలవర పడింది. అందుకే నిర్భయముగా ఈ లేఖ వ్రాయడానికి సాహసించాను. వారు హోవులాఇ బనాతి అనే సూక్తిని విశ్లేషించుతూ మిగిలిన విశ్లేషకులుగా కాకుండా నూతన ఒరవడిని అనుసరించారు. అందుకు ఎంత ప్రశంసించిన తక్కువే అవుతుంది. అల్లాహ్ తాలా వారికి ఎక్కువ వయస్సును అనుగ్రహించుగాకా!.

(పుట 163)

అల్లాహ్ తెల్పినట్లుగా భవిష్యవాణిలో ఉన్నట్లుగా సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఖుర్‌ఆన్ విజ్ఞానాన్ని అల్లాహ్ తాలాయే నేర్పించాడు. బాల్యం నుండే వారికి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ విద్యను నేర్పించడం ప్రారంభించాడు. స్వయముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారే ఆ విషయాన్ని ఈ విధముగా తెల్పినారు:

" నేను బాల్యంలోనే ఉన్నాను. ఒకరోజు ఒక కలను చూశాను. నేను తూర్పు దిక్కుకు ముఖము పెట్టి నిలబడ్డాను. నా ముందు విశాల మైదానం ఉన్నది. ఆ మైదానంలో నుండి పాత్రలను కొట్టడం వలన వచ్చునట్టి ఒక శబ్ధం రావడం మొదలైంది. ఆ శబ్ధం ఆకాశంలో విస్తరిస్తూపోతుంది. ఎంతగా అనగా ఆ శబ్ధం ఆకాశమంతట వ్యాపించినట్లుగా తెలుస్తుంది. ఆ తరువాత ఆ శబ్ధపు మధ్య భాగం ఖాళి కావడం ప్రారంభమైనది. అందులో నుండి ఒక ఫ్రేమ్ వస్తున్నట్లుగా కనిపించింది. అనగా ఫోటో ఫ్రేమ్ వంటింది. ఆ ఫ్రేమ్‌లో తెలికపాటి ఒక రంగు కనిపించసాగింది. ఆ రంగు చివరికి పెద్దగా మారి ఒక చిత్రంలా మారిపోయింది. ఆ చిత్రంలో కదలికలు కూడ రాసాగాయి. (14వ పేజిలో చదవండి).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz